సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 సంచిక: 294

SUNDAY Special | ఆదివారం | 14-1-2024

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



'ప్రాజెక్టులన్నీ పూర్తిచేసి శాశ్వత వనరులతో రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్ నిర్మించాలన్నదే నా స్వప్నం'



భారత జట్టు ఓటమి..

ఆసియాన్ కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో 2–0తో ఆస్ట్రేలియా విజయం.

- వివరాలు 12లో



పందెం కోడి.. రూ. రెండున్నర లక్షలు

ఏపీలోని తూ.గో.. ప.గో. జిల్లాల్లో సంక్రాంతి పందెం కోళ్ల ధరలపై కథనం.

- వివరాలు 11లో



తైవాన్ పీఠంపై జాతీయవాది

చైనాను వ్యతిరేకించే తైవాన్ అధికార డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ ఆ దేశ అధ్యక్ష ఎన్నికల్లో మరోసారి విజయం సాధించింది.

- వివరాలు 6లో



'ఇండియా'కు ఖర్గే సారథ్యం!

'ఇండియా' కూటమి చైర్‌పర్సన్‌గా కాంగ్రెస్ చీఫ్ ఖర్గే ఎంపికపై భాగస్వామ్యపక్షాల మధ్య ఏకాభిప్రాయం వ్యక్తమైనట్లు సమాచారం.

- వివరాలు 6లో



నేటి నుంచి రాహుల్ యాత్ర

ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర ఆదివారం ప్రారంభం కానుంది.

- వివరాలు 6లో



ప్రభా ఆత్రే అస్తమయం

భారతీయ సంగీత కీర్తిని సమున్నత శిఖరాలకు చేర్చిన ప్రఖ్యాత గాయనీమణి డాక్టర్ ప్రభా ఆత్రే కన్నుమూశారు.

- వివరాలు 6లో

పండుగ ప్రయాణంపై 'డైనమిక్' పిడుగు

ప్రత్యేక బస్సుల్లో చార్జీలను పెంచిన టీఎస్‌ఆర్టీసీ.. డైనమిక్ ఫేర్ విధానం పేరిట డిమాండ్ మేరకు చార్జీల పెంపు



- దాదాపు డబుల్ బాదుడుతో ప్రయాణికులపై పెను భారం
- ఏపీ వైపు నామమాత్రంగానే అదనపు బస్సులు
- మహిళలకు ఉచిత ప్రయాణంతో స్థానికంగానే బస్సులు చాలని పరిస్థితి
- టీఎస్‌ఆర్టీసీ విజ్ఞప్తితో ప్రత్యేక బస్సుల సంఖ్య పెంచిన ఏపీఎస్ ఆర్టీసీ

సాక్షి, హైదరాబాద్: సంక్రాంతి వేళ దూర ప్రాంతాల్లోని సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులపై తెలంగాణ ఆర్టీసీ 'డైనమిక్ చార్జీ' రూపంలో పెను భారం మోపింది. దాదాపు రెట్టింపు చార్జీలతో జేబులు గుల్ల చేస్తోంది. గతంలో పండుగ సమయంలో నడిపే ప్రత్యేక బస్సుల్లో 50 శాతం అదనపు రుసుము వసూలు చేసే విధానం ఉండేది. కానీ ఇటీవల దాన్ని రద్దు చేసి సాధారణ చార్జీలకే ప్రత్యేక బస్సుల్లో ప్రయాణించే వెసులుబాటు ఆర్టీసీ కల్పించింది. కానీ సంక్రాంతి వేళ.. డైనమిక్ ఫేర్ విధానం పేరిట.. ఎలాంటి ముందస్తు ప్రకటన లేకుండా అదనపు రుసుము వసూలు చేస్తోంది.

విశాఖ స్పెషల్ రూ.3 వేలు

వాస్తవానికి కొన్ని నెలలుగా దశల వారీగా డైనమిక్ ఫేర్ విధానాన్ని విస్తరిస్తూ వచ్చిన టీఎస్‌ఆర్టీసీ.. సంక్రాంతి రద్దీ సమయానికి దూరప్రాంత రూట్లను కూడా ఈ విధానంలోకి తెచ్చేసింది. ఫలితంగా పండుగ ప్రత్యేక బస్సుల్లో చార్జీలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. సాధారణ రోజుల్లో విశాఖపట్నానికి స్లీపర్ బస్సులో టికెట్ ధర రూ.1,500 లోపు ఉండగా, ఇప్పుడు ప్రత్యేక బస్సుల్లో అది రూ.3 వేలను దాటింది. విజయవాడ మార్గంలో సూపర్ లగ్జరీ బస్సుల్లో రూ.300, రాజధానిలో రూ.550, గరుడలో రూ.800 వరకు చార్జీలు పెరిగాయి. మిగతా దూరప్రాంతాల మార్గాల్లోని బస్సుల్లోనూ ఇదే బాదుడు కనిపిస్తోంది.

డిమాండ్, ముందు.. వెనుక సీట్లను బట్టి చార్జీలు

డిమాండ్ పెరిగే కొద్దీ చార్జీలను సవరించి పెంచుకోవటాన్నే డైనమిక్ ఫేర్ విధానం అంటున్నారు. సాధారణంగా విమానయాన సంస్థలు దీన్ని అనుసరిస్తుంటాయి. నెల రోజుల ముందు బుక్ చేసుకునే విమాన టికెట్ ధరకు, అదేరోజు బుక్ చేస్తే ఉండే చార్జీకి పొంతనే ఉండదు. మూడు నాలుగు రెట్లు కూడా చార్జీ పెరుగుతుంది. ఇదే విధానాన్ని తెలంగాణ ఆర్టీసీ అనుసరిస్తోంది. తొలిసారిగా గతేడాది బెంగళూరు మార్గంలో దీనిని ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. ఆ తర్వాత విస్తరిస్తూ తాజాగా ఇతర రాష్ట్రాల రూట్లలో అమలు ప్రారంభించింది. సాధారణ రోజుల్లో డిమాండ్ ఉండక బస్సుల్లో సీట్లు మిగిలిపోతుంటాయి. అలాంటి సమయంలో సాధారణ టికెట్ ధరలో 80% మొత్తాన్నే వసూలు చేస్తోంది. అంటే రూ.100గా ఉండే టికెట్ ధరను రూ.80గా మారుస్తోంది. కానీ డిమాండ్ పెరిగే కొద్దీ మిగతా 13వ పేజీలో ▶

రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

- రాష్ట్ర ప్రాజెక్టులకు అనుమతులివ్వండి
- కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ వినతి
- హైదరాబాద్ –విజయవాడ నూతన పారిశ్రామిక కారిడార్ ఏర్పాటును ఆమోదించండి
- హైదరాబాద్–నాగ్‌పూర్ కారిడార్‌కు తుది అనుమతులు ఇవ్వండి
- ఎన్‌ఐడీ, మెగా లెదర్ పార్కు, ఐఐహెచ్‌టీ మంజూరు చేయండి
- డిప్యూటీ సీఎం భట్టితో కలిసి ఢిల్లీలో భేటీ



శనివారం ఢిల్లీలో కేంద్ర మంత్రి గోయల్‌కు వినతి పత్రం ఇస్తున్న సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి

సాక్షి, న్యూఢిల్లీ: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శనివారం ఢిల్లీలో కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రాజెక్టులకు ఆమోదం తెలపాలని కోరారు. పలు పెండింగ్ అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లి మిగతా 3వ పేజీలో ▶

కేసీఆర్ గ్రాండ్ బర్త్ డే ఎంట్రీ

- ఫిబ్రవరి 17న తెలంగాణ భవన్‌కు బీఆర్‌ఎస్ అధినేత
- పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం, ఆత్మస్థైర్యం నింపేలా జనంలోకి రావాలనే యోచన
- భారీ ఎత్తున స్వాగతం పలికేందుకు సన్నాహాలు
- ముఖ్య నేతలు, కేడర్‌ను కలిసేందుకు ఏర్పాట్లు
- ఇకపై తెలంగాణ భవన్ వేదికగానే కార్యకలాపాలు



సాక్షి, హైదరాబాద్: భారత్ రాష్ట్ర సమితి అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు వచ్చే నెల నుంచి పార్టీ కార్యకలాపాల్లో క్రియాశీలకం కానున్నారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం, ఆత్మస్థైర్యం నింపేలా జనంలోకి రావాలని ఆయన భావిస్తున్నారు. ఈ మేర కు భారీ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. తుంటి ఎముక శస్త్ర చికిత్స నుంచి కోలుకుంటున్న కేసీఆర్ వచ్చేనెల 17న తన పుట్టిన రోజు సందర్భంగా గ్రాండ్ రీ ఎంట్రీ ఇవ్వాలని భావిస్తున్నారు. పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఆయనకు మిగతా 3వ పేజీలో ▶



హెల్త్‌కేర్ అక్రమాలపై 'ఏఐ' మంత్రం!

- ఆరోగ్య సంరక్షణలో కృత్రిమమేధ వినియోగం పెరగాలి
- దేశంలో ఏటా రూ.800 కోట్ల మేర అక్రమాలు
- ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక

- వివరాలు 14లో

బీసీల రిజర్వేషన్లను పెంచండి..

- రాష్ట్రంలో బీసీల జనగణన ప్రారంభించండి
- పెండింగ్ స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయండి
- మంత్రి పొన్నంకు ఎంపీ ఆర్.కృష్ణయ్య వినతి

13లో

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

12 Eggs Retail Rate ₹ 73	Ex Farm Live Bird	102 kg	Dressed with Skin	180 kg
	Retail Live Bird	124 kg	Skin Less	205 kg

Issued in the interest of consumers

ఎంబీటీతో ఎంఐఎంకు చెక్

- ఎంబీటీని ప్రోత్సహించే దిశగా కాంగ్రెస్ అడుగులు
- ఇండియా కూటమిలోకి పాతబస్తీ పార్టీ.. హైదరాబాద్ ఎంపీ స్థానం ఎంబీటీకే!.. రానున్న జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లోనూ కలిసి పోటీ?
- అధికారమున్నప్పుడే ఎంఐఎంకు కళ్లెం వేసే యోచన - 3లో

నిరుద్యోగులకు ఏపీ ముఖ్యమంత్రి సంక్రాంతి కానుక..

- పండుగ తరువాత మెగా డీఎస్సీ నోటిఫికేషన్
- విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడి - 10లో






56 ఏళ్ళ నమ్మకం
132+ షోరూమ్స్
20 నగరాలలో
బెస్ట్ ప్రైస్ | బెస్ట్ సర్వీస్
vijay sales
Shop On www.vijaysales.com
మా నూతన షోరూమ్
సంక్రాంతి వేడుకలు!
70% వరకు తగ్గింపు
ఆఫర్ 3 రోజులు మాత్రమే... త్వరపడండి!
కస్టమర్లకు, తయారీదారులకు మరియు శ్రేయోభిలాషులకు
సంక్రాంతి శుభాకాంక్షలు
FREE Delivery
₹1 Down Payment on
Up To ₹20,000/-* Cashback on select Brand Models
Instant Discount and Cashback on Banks & Paper Finance
HSBC
YES BANK
DBS
FEDERAL BANK
one card
MY VS Rewards
SHOP.EARN.REDEEM
32
69% Savings
SMART LED TV
AMSTRAD
PRICE ₹32,000/-
OFFER PRICE ₹9,890/-
Down Payment ₹3,297 | EMI ₹825 x 8 mths
55
4K QLED
webOS
VISE
DOWN PAYMENT ₹1,999/-
EMI ₹1,999/-
55
4K OLED
Google TV
SONY
EMI STARTS FROM ₹5,500/-
CASHBACK UP TO ₹10,000/-
65
4K UHD
webOS
LG
EMI STARTS FROM ₹1,999/-
CASHBACK UP TO ₹6,000/-
iPhone 13 (128 GB)
STARTING FROM ₹54,900*
Cashback ₹1,000
Trade in Value ₹15,000*
Trade in Bonus ₹6,000*
Effective Price ₹32,900*
Per Day EMI ₹47*
iPhone 15 (128 GB)
STARTING FROM ₹74,900*
Cashback ₹4,000
Trade in Value ₹15,000*
Trade in Bonus ₹6,000*
Effective Price ₹49,900*
Per Day EMI ₹75*
vivo X100 Series
Xtreme Imagination
Telephoto Sunshot
Redmi Note 13 5G Series
SuperPower. SuperNote.
Effective Price* (after cashback) ₹16,999
MacBook Air M1
8GB | 256GB
STARTING FROM ₹83,490*/-
Cashback ₹5,000
Trade in Value ₹15,000*
Trade in Bonus ₹10,000*
Effective Price ₹53,490/-*
Per Day EMI ₹81*
HP
PAVILION, VICTUS, SPECTRE, OMEN, ENVY
Per Day EMI ₹75*
LENOVO
LEGION GAMING, YOGA SERIES, SLIM 5 & FLEX 5
• YOGA, LEGION: 10% upto ₹10000 Cashback
• Slim 5, Flex 5: 5% upto ₹5000 Cashback
Per Day EMI ₹81*
ASUS
ROG, STRIX, TUFF GAMING, ZEPHYRUS DUO
Per Day EMI ₹150*
ACER
ASPIRE, SWIFT, SPIN, NITRO, PREDATOR
Per Day EMI ₹103*
Fully Automatic Top Load Machine (7.5 kg) 50% OFF PRICE ₹31,890/- OFFER PRICE* ₹15,990/-
Fully Automatic Front Load Machine (8 kg) 49% OFF PRICE ₹55,000/- OFFER PRICE* ₹27,990/-
Fully Automatic Front Load Machine (9 kg) 50% OFF PRICE ₹60,000/- OFFER PRICE* ₹29,990/-
Fully Automatic Washer Dryer Machine (9 kg/5 kg) 36% OFF PRICE ₹80,290/- OFFER PRICE* ₹50,990/-
Direct Cool Refrigerator (185 Ltrs) 26% OFF PRICE ₹16,800/- OFFER PRICE* ₹12,490/-
Frost-Free Refrigerator (230 Ltrs) 30% OFF PRICE ₹30,500/- OFFER PRICE* ₹21,490/-
Frost-Free Refrigerator (305 Ltrs) 38% OFF PRICE ₹47,990/- OFFER PRICE* ₹29,990/-
Frost-Free Refrigerator (328 Ltrs) 40% OFF PRICE ₹52,990/- OFFER PRICE* ₹31,990/-
Side by Side Refrigerator (560 Ltrs) 36% OFF PRICE ₹94,000/- OFFER PRICE* ₹59,990/-
UPGRADE YOUR KITCHEN UP TO 60% OFF
WIDE RANGE OF IT & MOBILE ACCESSORIES UP TO 70% OFF
LED TVs | Large Appliances | Air Conditioners
Mobiles | Laptops | Accessories
Kitchen Appliances
విజయ్ సేల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాద్ | వరంగల్ | విజయవాడ | విశాఖపట్నం | రాజమండ్రి | తిరుపతి | కాకినాడ | ముంబై | ఢిల్లీ | థానే | నవీ ముంబై | పూనే | సూరత్ | వడోదర
అహ్మదాబాద్ | గురుగ్రామ్ | ఫరీదాబాద్ | నోయిడా | ఇందిరాపురం
SCAN FOR STORES
Scan to Shop Online www.vijaysales.com

ఎంబీటీతో ఎంఐఎంకు చెక్

తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ఎంబీటీని ప్రోత్సహించే దిశలో కాంగ్రెస్ అడుగులు

ఇండియా కూటమిలోకి పాతబస్తీ పార్టీ

- హైదరాబాద్ ఎంపీ స్థానం ఎంబీటీకే!
- రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ కలిసి పోటీ చేసే యోచన
- అధికారమున్నప్పుడే ఎంఐఎంకు కళ్లెం వేయాలనే ఆలోచనలో హస్తం పార్టీ
- బీజేపీ, ఎంఐఎంల దోస్తీని ఎంబీటీ నేతలతో చెప్పించే వ్యూహం



సాక్షి, హైదరాబాద్: మజ్లిస్ ఇత్తేహదుల్ ముస్లిమీన్ (ఎంఐఎం)కు మజ్లిస్ బచావో తెహ్రీక్ (ఎంబీటీ)తో చెక్ పెట్టే దిశలో అధికార కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రంలోని కొన్ని నియోజకవర్గాల్లో ప్రభావం చూపగలిగిన ఎంఐఎంను కట్టడి చేసేందుకు ముల్లును ముల్లుతోనే తీసే వ్యూహంలో భాగంగా ఎంబీటీతో కలిసి వెళ్లాలని భావిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల కంటే ముందే ఈ ప్రతిపాదన ఉన్నప్పటికీ కొన్ని సమీకరణల నేపథ్యంలో ఇది సాధ్యం కాలేదని, ఇప్పుడు ఆ ప్రతిపాదన అమల్లోకి వచ్చేలా రాష్ట్ర కాంగ్రెస్ పెద్దలు ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ ప్రయత్నాల్లో భాగంగానే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్ లోక్‌సభ స్థానాన్ని ఎంబీటీకి కేటాయించాలనే ప్రతిపాదన అధిష్టానం పెద్దల వరకు చేరింది. అంతకంటే ముందే జాతీయ స్థాయిలోని ఇండియా కూటమిలో ఎంబీటీని చేర్చుకోవాలని, తద్వారా ఎంఐఎంకు దీటుగా ఎంబీటీని దేశ స్థాయిలో ప్రోత్సహించాలని కాంగ్రెస్ భావిస్తోంది. కూటమి సమావేశాల్లో ఎంబీటీని భాగస్వామిని చేయడంతో పాటు ఎన్నికల ప్రచార సభలకు ఆహ్వానించడం ద్వారా ఎంఐఎం ద్వారా బీజేపీకి కలుగుతున్న లబ్ధి, ఆ రెండు పార్టీల దోస్తీని ముస్లిం మైనార్టీలకు అర్థమయ్యేలా పాతబస్తీ పార్టీ అయిన ఎంబీటీతోనే చెప్పించాలనేది కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తోంది.

'బస్తీ'మే సవాల్

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు కాంగ్రెస్‌తో కలిసి పనిచేసిన ఎంఐఎం రాష్ట్ర ఏర్పాటు తర్వాత మారిన రాజకీయ సమీకరణల దృష్ట్యా కాంగ్రెస్‌కు కొరకరాని కొయ్యగా తయారయింది. పాతబస్తీలో తనకున్న బలాన్ని, బలగాన్ని వేదికగా చేసుకుని అన్ని సందర్భాల్లో కాంగ్రెస్ పార్టీని సవాల్ చేస్తూ నిలబడింది. దాదాపు పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌కు మిత్రపక్షంగా వ్యవహరించిన ఎంఐఎం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే పంథాను కొనసాగిస్తోంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందూ ఆ తర్వాత కూడా కాంగ్రెస్ పట్ల ఎంఐఎం వైఖరిలో మార్పు రాలేదు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌కు అదనపు బలంగా, తమకు వైరిపక్షంగా మారిన ఎంఐఎంకు చెక్ పెట్టాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం నిర్ణయించుకుంది. పార్లమెంటు ఎన్నికలు మొదలుకుని ఇక ముందు జరిగే అన్ని ఎన్నికల్లోనూ పాతబస్తీలో ఒవైసీ సేనకు సవాల్ విసిరేందుకు సిద్ధమవుతోంది.

అసెంబ్లీ అంచనాలతో

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ పార్లమెంటు పరిధిలోని రెండు నియోజకవర్గాల్లో ఎంబీటీ (యాకుత్‌పుర), కాంగ్రెస్ (నాంపల్లి) ఢీ అంటే ఢీ అనేలా ఎంఐఎంతో తలపడ్డాయి. చాలా తక్కువ తేడాతో ఓడిపోయాయి. అయితే, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి అధికారం దక్కిన నేపథ్యంలో ఎంబీటీని ముందుంచడం ద్వారా ఆ రెండింటితో పాటు మిగిలిన ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ పెద్ద ఎత్తున ముస్లిం మైనార్టీల ఓట్లను కొల్లగొట్టవచ్చనే అంచనాల్లో కాంగ్రెస్ నాయకులున్నారు. ఈ ప్రయత్నంలోనే విజయం సాధిస్తామని, ఒకవేళ లోక్‌సభ ఎన్నికల్లో ఎంఐఎంను కొంతమేర నిలువరించగలిగినా, జీహెచ్ఎంసీ ఎన్నికల సమయానికి మరింత సమర్థవంతంగా ఎంఐఎంను ఢీ కొట్టగలుగుతామనేది అటు ఎంబీ టీ, ఇటు కాంగ్రెస్‌ల భావనగా కనిపిస్తోంది. ఈ విషయమై కాంగ్రెస్ నేత ఒకరు మాట్లాడుతూ 'అధికారంలో ఉన్నప్పుడే ఎంఐఎంను కట్టడి చేయగలం. ఇందుకు ఎంబీటీని వేదికగా చేసుకుని ముందుకెళితే మంచి ఫలితాలు రాబట్టగలుగుతాం. లోక్‌సభ ఎన్నికలే కాదు జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ మా రెండు పార్టీలు అవగాహనతో వెళ్లడం ఖాయంగానే కనిపిస్తోంది.' అని వ్యాఖ్యానించడం గమనార్హం.

ఆ ఎన్నికలకు ముందే

వాస్తవానికి, ఎంబీటీతో పొత్తుపై అసెంబ్లీ ఎన్నికలకు ముందే చర్చలు జరిగాయి. అప్పట్లో ఏఐసీసీ పరిశీలకురాలిగా వచ్చిన ప్రస్తుత రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షీ, ఎంబీటీ నేత అంజదుల్లాఖాన్ రెండు, మూడుసార్లు భేటీ అయి చర్చలు కూడా జరిపారు. కానీ, కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా జరిగిన చర్చల అనంతరం అసెంబ్లీ ఎన్నికల కంటే ముందే ఎంబీటీతో స్నేహం నష్టం చేస్తుందనే భావనతో వెనక్కు తగ్గినట్టు తెలిసింది. ఇప్పుడు ఇదే స్నేహం ద్వారా ఎంఐఎంకు చెక్ పెట్టే దిశలో ముందుకెళుతోంది. ఇందుకు ఎంబీటీ నేత అంజదుల్లాఖాన్ కూడా సుముఖంగా ఉన్నారు. పాతబస్తీలోని కాంగ్రెస్ నేతలు, కాంగ్రెస్ సానుభూతిపరులు కూడా ఈ ప్రతిపాదనను స్వాగతిస్తున్నారు. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వెలువడే సమయానికి ఈ రెండు పార్టీల మధ్య అవగాహన కుదిరే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.



రాజ్‌భవన్‌లో జరిగిన వేడుకల్లో పొంగలి వండుతున్న గవర్నర్ తమిళిసై

గవర్నర్ సంక్రాంతి శుభాకాంక్షలు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రజలకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ భోగి, సంక్రాంతి పండుగల శుభాకాంక్షలు తెలిపారు. పంటల పండుగలైన భోగి, సంక్రాంతి అందరి జీవితాల్లో సుఖ సంతోషాలను, శ్రేయస్సును, ఆయురారోగ్యాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. భోగి, మకర సంక్రాంతి పర్వదినాలకు మన సంస్కృతిలో గొప్ప ప్రాముఖ్యత ఉందన్నారు. ఈ శుభసందర్భంగా సమాజంలో ప్రేమ, ఆప్యాయత, సోదరభావం, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని కోరుకున్నారు. కాగా.. గవర్నర్ తమిళిసై శనివారం రాజ్‌భవన్ పరివార్ సభ్యులతో కలిసి సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు. గవర్నర్ స్వయంగా పొంగలి వంటకాన్ని తయారు చేసి, సంప్రదాయం ప్రకారం సూర్య భగవానుడికి అర్పించారు.

హస్తినలో గవర్నర్

సాక్షి, న్యూఢిల్లీ: తెలంగాణ గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ ఒకరోజు పర్యటనలో భాగంగా శనివారం రాత్రి ఢిల్లీ చేరుకున్నారు. ఆమె ఆదివారం ఢిల్లీలో జరగనున్న పలు కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు, పలువురు కేంద్ర మంత్రులను కలుస్తారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని తాజా పరిస్థితులను కేంద్ర పెద్దలకు వివరించే అవకాశం ఉంది.

నూతన 'క్రాంతి'కి నాంది: సీఎం రేవంత్



సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సూర్యుని కొత్త ప్రయాణం నూతన మార్పునకు నాంది పలకాలని, రాష్ట్రమంతటా అభివృద్ధి వెలుగులు విరజిమ్మాలని అభిలషించారు. భోగభాగ్యాలను అందించే భోగి.. కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి.. కనుమ పండుగలను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజాపాలనలో స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలు సంతోషంగా పండుగ సంబురాలు జరుపుకోవాలని సీఎం కోరారు.

అందరి జీవితాల్లో సంక్రాంతి వెలుగులు నిండాలి



సాక్షి, హైదరాబాద్: తెలుగు ప్రజలందరికీ కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిసంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు తీసుకురావాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రామమందిర నిర్మాణ మహా సంరంభం సమీపిస్తున్న తరుణంలో 14వ తేదీన ప్రజలంతా తమకు సమీపంలో ఉన్న దేవాలయాల వద్ద స్వచ్ఛతాకార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

బీసీల సంక్షేమానికి రూ.20 వేల కోట్లు

వైన్ షాపుల్లో గౌడ్‌లకు 25 శాతం రిజర్వేషన్: పొన్నం



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

లక్డీకాపూల్ (హైదరాబాద్): బీసీల సంక్షేమానికి రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ తెలిపారు. తమ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ఆర్థికాభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అయిలి వెంకన్న గౌడ్ రూపొందించిన క్యాలెండర్‌ను శనివారం సోమాజిగూడలో జరిగిన కార్యక్రమంలో మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మేనిఫెస్టోలో పెట్టిన విధంగా తక్షణమే జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెడతామని, వైన్ దుకాణాల కేటాయింపులో గౌడ కులస్తులకు 25 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగొని బాల్‌రాజ్ గౌడ్, వర్కింగ్ చైర్మన్ యెలికట్టె విజయ్ కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు నెలకు రూ.15 వేలు ఇవ్వాలి

హరీశ్‌రావు డిమాండ్



పతంగి ఎగురవేస్తున్న హరీశ్‌రావు

సిద్దిపేటజోన్: 'ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం మంచి పథకమే. అయితే.. ఆటో కార్మికుల మాటేమిటి' అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం సిద్దిపేటలో ఆటో డ్రైవర్ల క్రీడా పోటీలు, కైట్ ఫెస్టివల్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులను రోడ్డున పడేసినట్టు చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకరికి మంచి చేయడానికి ఇంకొకరి కడుపు కొట్టొదని, ఆటో కార్మికులను కూడా కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. రాష్ట్రంలో ఆరు లక్షల మంది ఆటో కార్మికులు ఉన్నారని, ఇప్పుడు వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని చెప్పారు. ఆటో కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని, వారికి న్యాయం జరిగే వరకు వెన్నంటి ఉంటామని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే వారికి నెలకు రూ.15 వేలు జీవనభృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అగ్నివీర్‌కు వ్యతిరేకంగా గాంధీభవన్‌లో ధర్నా

సాక్షి, హైదరాబాద్: బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అగ్నివీర్‌కు వ్యతిరేకంగా టీపీసీసీ ఎక్స్ సర్వీస్‌మెన్ విభాగం చైర్మన్ రాజేశ్వర్ ఆధ్వర్యంలో శనివారం గాంధీభవన్‌లో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి, టీపీసీసీ నేతలు పాల్గొన్నారు.

22న రఘుపతి రాఘవ రాజారాం ఆలాపన

టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి



సాక్షి, హైదరాబాద్: అయోధ్యలో రామ మందిర నిర్మాణానికి రాజీవ్‌గాంధీ హయాంలోనే శంకుస్థాపన జరిగినా... తామెప్పుడూ రాముడిని రాజకీయం కోసం ఉపయోగించుకోలేదని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ మల్లు రవి స్పష్టం చేశారు. ఆయన శనివారం గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ రఘుపతి రాఘవ రాజారామ్.. పతీత పావన సీతారాం అని అప్పుడే మహాత్మాగాంధీ కీర్తించారని గుర్తు చేశారు. ఈ కీర్తనను ఈనెల 22న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నేతలందరూ పాడాలని విజ్ఞప్తి చేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 స్థానాలకు 16 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ అధిష్టానం ఆదేశిస్తే నాగర్‌కర్నూల్ లోక్‌సభ నుంచి పోటీ చేస్తానని మల్లు రవి వెల్లడించారు.

రాముడి అక్షింతలపై రాజకీయాలా?: వీహెచ్‌పీ

సాక్షి, హైదరాబాద్: అయోధ్య రాముడి అక్షింతలను రాజకీయాలతో ముడిపెట్టడం సరికాదని విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) ఆక్షేపించింది. మాజీ మంత్రి కేటీఆర్ రాముల వారి అక్షింతలను రాజకీయాలకు ముడిపెట్టడం ఆయన అవగాహనా రాహిత్యానికి, అహంకారానికి నిదర్శనమని మండిపడింది. అయోధ్య శ్రీరాముడి మందిర ప్రారంభం.. బాల రాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేసేందుకు శ్రీరామ జన్మభూమి ట్రస్ట్ పనిచేస్తోందని శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. అందులో భాగంగానే ప్రతి ఇంటికి అక్షింతలు అందజేసి, రామకార్యంలో పాలుపంచుకునేందుకు అందరినీ ఆహ్వానిస్తున్నామని వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, కార్యదర్శి పండరీనాథ్ పేర్కొన్నారు. 'యాదాద్రి నరసింహస్వామి అక్షింతలను మేము కూడా పంచి ఉంటే ఎన్నికల్లో గెలిచే వాళ్లం' అని కేటీఆర్ మాట్లాడడం సరికాదన్నారు. అక్షింతలను రాజకీయాలతో ముడిపెట్టి కోట్లాదిమంది మనోభావాలు దెబ్బతీసిన కేటీఆర్ రామభక్తులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

▶ మొదటి పేజీ తరువాయి

రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. 'హైదరాబాద్ వయా మిర్యాలగూడ –విజయవాడ నూతన పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు ఆమోదం తెలపాలి. హైదరాబాద్–నాగ్‌పూర్ పారిశ్రామిక కారిడార్‌కు తుది అనుమతులు మంజూరు చేయాలి. కేంద్రం తుది అనుమతులు మంజూరు చేస్తే రాష్ట్రానికి రూ.2,300 కోట్లు విడుదలవుతాయి. హైదరాబాద్–వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో ప్రాధాన్య అంశంగా ఫార్మా సిటీని గత ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే దానిని ఉపసంహరించుకొని నూతన ప్రతిపాదనలు పంపేందుకు అనుమతించాలి. అలాగే యూపీఏ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌కు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (ఎన్ఐడీ) మంజూరు అయ్యింది. కానీ రాష్ట్ర విభజన తర్వాత దానిని విజయవాడకు తరలించారు. కాబట్టి తెలంగాణకు ఎన్ఐడీ మంజూరు చేయాలి. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం నెల్లూరు జిల్లాకు మెగా లెదర్ పార్కు మంజూరు చేసింది. రాష్ట్రంలోని కరీంనగర్, జనగాం జిల్లాల్లో కూడా లెదర్ పార్కు ఏర్పాటుకు అవసరమైన భూములున్నాయి. మెగా లెదర్ పార్కు మంజూరు చేస్తే వెంటనే భూమి కేటాయిస్తాం..' అని కేంద్రమంత్రికి రేవంత్ తెలిపారు.

వరంగల్ టెక్స్‌టైల్ పార్కుకు గ్రీన్ ఫీల్డ్ హోదా ఇవ్వండి

'కేంద్ర ప్రభుత్వం పీఎం మిత్ర పథకంలో భాగంగా వరంగల్‌లోని మెగా టెక్స్‌టైల్ పార్కుకు బ్రౌన్ ఫీల్డ్ హోదా ఇచ్చింది. కానీ దానికి గ్రీన్‌ఫీల్డ్ హోదా ఇవ్వాలి. అప్పుడు గ్రాంట్ల రూపంలో అదనంగా రూ.300 కోట్ల నిధులు వస్తాయి. ఇది అక్కడి పరిశ్రమలకు ఉపయోగకరంగా ఉంటుంది. టెక్నికల్ టెక్స్‌టైల్స్ (బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు, కన్వేయర్ బెల్టులు, ఎయిర్ బ్యాగ్‌లు తదితరాలు) టెస్టింగ్ సెంటర్ల ఏర్పాటుకు సుముఖంగా ఉన్నామని ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ విషయంలో తెలంగాణ ఇప్పటికే సంసిద్ధత వ్యక్తం చేసినందున రాష్ట్రానికి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ టెక్నికల్ టెక్స్‌టైల్స్/ టెస్టింగ్ సెంటర్ మంజూరు చేయాలి..' అని కోరారు.

జాతీయ చేనేత సాంకేతిక కేంద్రం మంజూరు చేయండి

'తెలంగాణకు జాతీయ చేనేత సాంకేతిక కేంద్రం (ఐఐహెచ్‌టీ) మంజూరు చేయండి. రాష్ట్రంలో ఏడు చేనేత క్లస్టర్లు ఉన్నాయి. ఐఐహెచ్‌టీ మంజూరు చేస్తే నేత కార్మికులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని ఆదాయాలు పెంచుకునేందుకు అవకాశం ఉంటుంది. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి రాష్ట్రానికి రావల్సిన నిధులు విడుదల చేసి రాష్ట్ర అభివృద్ధికి సహకరించండి..' అని ముఖ్యమంత్రి కోరారు.

సానుకూలంగా స్పందించిన గోయల్

రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తామని పీయూష్ గోయల్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మెగా లెదర్ పార్కు మంచి ప్రతిపాదన అంటూ.. ఇందుకు సంబంధించిన అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలంటూ సమావేశంలో పాల్గొన్న కేంద్ర అధికారులకు సూచించారు. ఐఐహెచ్‌టీ ఎక్స్‌టెన్షన్ సెంటర్ ఏర్పాటుకు గోయల్ సానుకూలత వ్యక్తం చేశారు. సీఎం, డిప్యూటీ సీఎంలకు ఆయన అభినందనలు తెలిపారు. సమావేశంలో కేంద్ర పరిశ్రమల శాఖ సంయుక్త కార్యదర్శి బాలాజీ, కేంద్ర జౌళి శాఖ అదనపు కార్యదర్శి రోహిత్ కన్సల్, రాష్ట్ర జౌళి, చేనేత శాఖ డైరెక్టర్ అలుగు వర్షిణి, టీఎస్ఐఐసీ సీఈవో మధుసూదన్, ఢిల్లీ తెలంగాణ భవన్ ఓఎస్డీ సంజయ్ జాజు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

పదవుల పందేరంపై కసరత్తు

- ఎమ్మెల్సీ, ఎంపీ అభ్యర్థుల ఎంపికపై ఖర్గే, కేసీలతో సీఎం రేవంత్ చర్చలు
- 'నామినేటెడ్' పైనా సమాలోచనలు

సాక్షి, న్యూఢిల్లీ: రాష్ట్రంలో ప్రస్తుతం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో నిలపాల్సిన అభ్యర్థుల ఎంపికతోపాటు సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏఐసీసీ అగ్రనేతలతో సమాలోచనలు చేశారు. మణిపూర్‌లో ఆరంభం కానున్న రాహుల్‌గాంధీ భారత్ న్యాయ్‌యాత్రకు హాజరయ్యేందుకు శుక్రవారం ఢిల్లీకి వచ్చిన ఆయన.. శనివారం సాయంత్రం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ సంస్థాగత వ్యవహారాల ఇన్‌చార్జ్ కేసీ వేణుగోపాల్‌లతో వేర్వేరుగా భేటీ అయ్యారు. ఈ నెల 18న ఎమ్మెల్సీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడానికి చివరి తేదీ కాగా, ఎమ్మెల్యే కోటాలో ఖాళీ అయిన పాడి కౌశిక్‌రెడ్డి, కడియం శ్రీహరి స్థానాల్లో పోటీచేసే పార్టీ అభ్యర్థుల ఎంపికపై ప్రధానంగా రేవంత్‌రెడ్డి చర్చించినట్లు తెలిసింది. అభ్యర్థుల ఎంపికలో ఈసారి సామాజిక సమీకరణాలకే పెద్దపీట వేస్తున్నట్లు చర్చ జరుగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో సీటు ఆశించి భంగపడినవారు, అధిష్టానం ఆదేశాల మేరకు పోటీ చేయకుండా తప్పుకున్న వారికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని అధిష్టానం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రం నుంచి ఎమ్మెల్సీ రేసులో మహేశ్‌గౌడ్, అద్దంకి దయాకర్, షబ్బీర్ అలీ, ఫిరోజ్ ఖాన్‌ల పేర్లతో పాటు మరో ఇద్దరు నేతల పేర్లు వినిపిస్తున్నాయి. ఈసారి ముస్లిం సామాజిక వర్గానికి కచ్చితంగా ఒక ఎమ్మెల్సీ స్థానం దక్కుతుందని ప్రచారం జరుగుతోంది. అలాగే.. ఎంపీ అభ్యర్థుల జాబితాను నెలలోగా స్క్రీనింగ్ కమిటీకి అందజేయాలని తాజాగా ఢిల్లీలో జరిగిన సమావేశంలో అధిష్టానం సూచించింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఎంపీ అభ్యర్థుల జాబితాను ఖర్గే, కేసీలకు అందజేసినట్లు తెలిసింది. కాగా, నామినేటెడ్ పోస్టులపై కూడా అధిష్టానం పెద్దలతో రేవంత్ చర్చించినట్లు సమాచారం. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న కీలకమైన నామినేటెడ్ పోస్టులకు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలో అవకాశం దక్కని వారికి ప్రధానంగా ఇచ్చి భర్తీ చేయాలని పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలిసింది.

కేసీఆర్ గ్రాండ్ బర్త్ డే ఎంట్రీ

▶ మొదటి పేజీ తరువాయి

స్వాగతం పలికేందుకు సన్నాహాలు మొదలయ్యాయి.

కోలుకుంటున్న కేసీఆర్

ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో గత నెల 8న తుంటి ఎముక గాయంతో ఆసుపత్రిలో చేరిన కేసీఆర్ ప్రస్తుతం నందినగర్‌లోని తన నివాసంలో కోలుకుంటున్నారు. మరో మూడు నుంచి నాలుగు వారాల్లో కేసీఆర్ పూర్తిగా కోలుకుంటారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. కేసీఆర్‌ను స్వయంగా పరామర్శించేందుకు గత నెల రోజులుగా పార్టీ నేతలు ఒత్తిడి చేస్తుండగా, కేడర్ కూడా అధినేతను చూసేందుకు ఎదురు చూస్తున్నారు. మరోవైపు కేసీఆర్ ఆదేశాలకు అనుగుణంగా అసెంబ్లీ సమావేశాల్లో కేటీఆర్, హరీశ్‌రావు నేతృత్వంలో బీఆర్ఎస్ దూకుడు ప్రదర్శించింది. ఈ నెల 3నుంచి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు లోక్‌సభ సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ రీ ఎంట్రీ పార్టీకి మరింత జోష్ తెస్తుందని బీఆర్ఎస్ వర్గాలు భావిస్తున్నాయి.

వచ్చే నెల 20 తర్వాత గజ్వేల్‌కు..

గజ్వేల్ ఎమ్మెల్యేగా మూడుసార్లు వరుసగా గెలుపొందిన కేసీఆర్ వచ్చే నెల 20 తర్వాత నియోజకవర్గ పర్యటనకు వెళ్లే అవకాశముంది. ఇకపై రెగ్యులర్‌గా ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో నియోజకవర్గ ప్రజలకు, పార్టీ కేడర్‌కు అందుబాటులో ఉండాలని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలిసింది. కాగా గజ్వేల్‌లో కూడా భారీగా స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేయనున్నారు. తొలి పర్యటనలో నియోజకవర్గ ఓటర్లకు కృతజ్ఞతలు తెలపడంతో పాటు అభివృద్ధి పనులపైనా అధికారులతో చర్చిస్తారని సమాచారం.

వరంగల్‌లో భారీ బహిరంగ సభ!

పార్టీ కార్యకలాపాలను ఇకపై తెలంగాణ భవన్ వేదికగా నిర్వహించాలని కేసీఆర్ భావిస్తున్నారు. లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక కూడా ఇక్కడే జరపనున్నారు. పార్టీ కార్యాలయంలోనే నాయకులు, కేడర్‌తో వరుస భేటీలు జరిపేందుకు కేసీఆర్ ఆసక్తి చూపుతున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ నెల 22న పార్టీ లోక్‌సభ సన్నాహక సమావేశాలు ముగియనుండగా, ఆ తర్వాత అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలోనూ ఇదే తరహా మీటింగ్‌లు జరగనున్నాయి. ఒకవైపు విశ్రాంతి తీసుకుంటూనే మరోవైపు వివిధ స్థాయిల నేతలు, కార్యకర్తలతో కేసీఆర్ ఫోన్‌లో మాట్లాడుతూ క్షేత్ర స్థాయి రాజకీయ పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో వరంగల్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు అనేకమార్లు తేదీలు ప్రకటించినా వివిధ కారణాలతో వాయిదా పడుతూ వచ్చింది. దీంతో లోక్‌సభ ఎన్నికల షెడ్యూలు వెలువడేలోపు బీఆర్ఎస్ సత్తాను చాటేలా అక్కడ భారీ బహిరంగసభను నిర్వహించాలని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలిసింది.

భారీ స్వాగత సన్నాహాలు

కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా భారీ ఎత్తున కార్యక్రమాలు నిర్వహించేందుకు బీఆర్ఎస్ సన్నాహాలు చేస్తోంది. జంట నగరాల్లో భారీ హోర్డింగులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయనున్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత కేసీఆర్ తొలిసారిగా జనం మధ్యకు వస్తుండటంతో ఆ మేరకు ఘనంగా స్వాగత సన్నాహాలు చేయాలని పార్టీ భావిస్తోంది. నందినగర్ నివాసం నుంచి తెలంగాణ భవన్ వరకు భారీ కాన్వాయ్‌తో కేసీఆర్‌ను తోడ్కొనిరానున్నారు. మరోవైపు కేసీఆర్‌ను వ్యక్తిగతంగా కలిసేందుకు పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలతో పాటు వందల సంఖ్యలో ముఖ్య నేతలు హైదరాబాద్ వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ భవన్ వేదికగా పార్టీ నేతలను కలిసేందుకు ఏర్పాట్లు చేయాలని కేసీఆర్ ఆదేశించినట్లు తెలిసింది.

నేడు దావోస్‌కు సీఎం రేవంత్

సాక్షి హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, భారీ పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదివారం రాత్రి ఢిల్లీ నుంచి దావోస్ పర్యటనకు బయలుదేరి వెళ్లనున్నారు. పలువురు ఉన్నతాధికారులు కూడా పర్యటనలో భాగస్వాములు కానున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ నెల 21న వారు హైదరాబాద్ చేరుకుంటారని తెలిపాయి. రాష్ట్రంలోకి పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి దావోస్‌లో జరిగే ప్రపంచవ్యాప్త పారిశ్రామికవేత్తల సదస్సు ఉపయోగపడుతుందని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది.



ఎవర్రా! సార్ ఇంటి ముందు ఈ ముగ్గు వేసింది!

ఎన్నికల ఎజెండాగా 'బీసీ కులగణన'

అఖిల భారత వెనుకబడిన వర్గాల సమాఖ్య భేటీలో రాహుల్ గాంధీ

- కులగణన చేయకుండా మోదీ ప్రభుత్వం మోసం చేస్తోంది
- సామాజిక న్యాయాన్ని అమలు చేసింది ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాత్రమే
- రాహుల్‌తో భేటీ అనంతరం మీడియాతో జస్టిస్ ఈశ్వరయ్య, ఏఐబీసీఎఫ్ సభ్యులు



ఢిల్లీలో రాహుల్ గాంధీని సత్కరిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్. చిత్రంలో జస్టిస్ ఈశ్వరయ్య తదితరులు

సాక్షి, న్యూఢిల్లీ: 'జనగణనలో బీసీ కులగణన'ను లోక్‌సభ ఎన్నికల్లో తమ ఎజెండాగా తీసుకుని ముందుకెళ్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పారు. తన 'భారత్ జోడో' యాత్రలో కులగణన ఎంత అవసరమో గుర్తించినట్లు అఖిల భారత వెనుకబడిన వర్గాల సమాఖ్య (ఏఐబీసీఎఫ్) ప్రతినిధి బృందానికి తెలిపారు. వెనుకబడిన వర్గాల ప్రజల సమస్యలు, అవసరాలు గుర్తించేందుకు కులగణన ఎంతో అవసరమన్నారు. మాజీ ఎంపీ మధుయాష్కీ నేతృత్వంలో.. ఏఐబీసీఎఫ్ చైర్మన్ జస్టిస్ వి.ఈశ్వరయ్య అధ్యక్షతన, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్‌తోపాటు 20 బీసీ సంఘాలకు చెందిన చెందిన 36 మంది ప్రతినిధుల బృందం శనివారం ఢిల్లీలో రాహుల్ గాంధీతో భేటీ అయ్యింది. దేశ ప్రధాని బీసీ అయినప్పటికీ కులగణన విషయంలో ఆయన విఫలమయ్యారని రాహుల్ విమర్శించారు. మోదీ ప్రభుత్వం కులగణన చేయకుండా మోసం చేస్తోందని అన్నారు. కులగణనపై ప్రజల విశ్వాసం కాంగ్రెస్ పట్ల ఉండాలంటే.. తెలంగాణలో ఆర్టికల్ 342–ఏ3 కింద సోషల్ ఎడ్యుకేషన్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ చట్టం తీసుకురావాలని బీసీ నేతలు రాహుల్‌కు సూచించారు.

ఇంటింటికి అక్షింతలు సరే.. జనగణన ఎప్పుడు?

ఏపీ–తెలంగాణ భవన్‌లో ఏఐబీసీఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ హన్స్‌రాజ్, తెలంగాణ ప్రెసిడెంట్ డాక్టర్ విజయభాస్కర్‌లతో కలసి జస్టిస్ ఈశ్వరయ్య మీడియాతో మాట్లాడారు. జాతీయ జనగణన జరగాలనే డిమాండ్ రాహుల్ నోటి నుంచి వచ్చేసరికి బీజేపీ హిందుత్వ, అయోధ్య అంశాలను తెరపైకి తెచ్చిందంటూ మండిపడ్డారు. ఇంటింటికి అయోధ్య అక్షింతలు పంచుతున్న బీజేపీ ప్రభుత్వం ఇంటింటికి జనగణన చేపట్టడంలో జాప్యం ఎందుకు చేస్తోందని ప్రశ్నించారు. కులగణనకు రాహుల్‌తోపాటు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, బిహార్ సీఎం నితీశ్ కుమార్, ఆర్‌జేడీ నేత తేజస్వీ యాదవ్, యూపీ మాజీ సీఎం అఖిలేష్ మద్దతు ఇస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో వీరందరికీ బీసీలు అండగా నిలుస్తారని చెప్పారు.

అమలు చేసింది జగన్ మాత్రమే: దేశంలో సామాజిక న్యాయాన్ని ప్రప్రథమంగా అమలు చేసింది ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్ మాత్రమేనని ఏఐబీసీఎఫ్ ప్రతినిధి బృందం రాహుల్ గాంధీ వద్ద ప్రస్తావించింది. 50 శాతం బీసీలకు చట్టసభల్లో అవకాశం కల్పించిన ఘనత.. బడుగు, బలహీన వర్గాల వారికి నాణ్యమైన విద్య, వైద్యం అందిస్తున్నది జగన్ సర్కార్ మాత్రమేనని జస్టిస్ ఈశ్వరయ్య తెలిపారు.





విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయ చేయువాడనియు నమ్మవలెను గదా!

– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు పుష్య మాసం, **తిథి:** శు.తదియ ప.12.19 వరకు, తదుపరి చవితి, **నక్షత్రం:** ధనిష్ఠ ప.2.50 వరకు, తదుపరి శతభిషం, **వర్జ్యం:** రా.9.34 నుండి 11.02 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.16 నుండి 5.04 వరకు, **అమృతఘడియలు:** లేవు. భోగి పండుగ.

సూర్యోదయం : 6.38
సూర్యాస్తమయం : 5.40
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

సోనియా గాంధీ (కాంగ్రెస్)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

"ఢిల్లీలో కోతుల బెడద ఎక్కువైంది ఖర్గేజీ.." అని నేను అన్నప్పుడు.. ఖర్గేజీ నా వైపు నవ్వుతూ చూసి, "ఒక్క ఢిల్లీలోనే కాదు సోనియాజీ... దేశంలోని అన్ని ప్రాంతాలలో ఈమధ్య కోతులు కాంపౌండ్‌లు దాటుకుని లోపలికి వచ్చేయడం ఎక్కువైంది..." అన్నారు!

రాహుల్ నా పక్కనే సెల్‌ఫోన్ చూసుకుంటూ కూర్చున్నాడు. ఫోన్ చూసుకుంటూనే చిన్న చిన్న విరామాలతో తనలో తను నవ్వుకుంటున్నాడు.

రాహుల్ పక్కన అధీర్ రంజన్ ఉన్నారు. ఆయన చేతిలోనూ సెల్‌ఫోన్ ఉంది కానీ, ఆయన నా వైపు, ఖర్గేజీ వైపు చూస్తున్నారు.

"కౌంటర్ ఎలా ఇద్దాం సోనియాజీ..." అని అడిగారు అధీర్.

"కోతులకు కౌంటర్ ఏమిస్తాం?!" అన్నట్లు చూశాన్నేను.

"అంతే కదా ఏమిస్తాం" అన్నారు ఖర్గేజీ.

"మేడమ్‌జీ... నేనంటున్నది కోతుల గురించి కాదు. అయోధ్యకు రమ్మని మనకు ఇన్విటేషన్ ఇచ్చినవాళ్లు అక్కడితో ఆ సంగతి మర్చిపోకుండా... 'అయోధ్యకు రాలేము' అని



మనం అన్నందుకు ఎందుకిలా దేశవ్యాప్తంగా విధ్వంసం సృష్టిస్తున్నారు..." అన్నారు అధీర్.

"విధ్వంసమా!" అని పెద్దగా నవ్వారు ఖర్గేజీ. ఆ నవ్వుకు సడన్‌గా రాహుల్ కనెక్ట్ అయ్యాడు!

"అవును విధ్వంసమే... ఇటు చూడండి.." అంటూ పడీపడీ నవ్వుతూ, సెల్‌ఫోన్‌లో తను చూస్తున్న వీడియో క్లిప్‌ని మాకు చూపించాడు.

కోతులు సృష్టిస్తున్న విధ్వంసం అది! జనాన్ని రక్కుతున్నాయి. నెత్తిపైకెక్కి తొక్కుతున్నాయి. ఇళ్లల్లోకి చొరబడుతున్నాయి. బాల్కనీలోని పూలకుండీలను ఎత్తిపడేస్తున్నాయి. కిచెన్‌లో దూరి బోవు డబ్బాలను దొర్లిస్తున్నాయి. దూలాలకు వేలాడుతూ కిచకిచమంటున్నాయి. పళ్లేలను గరిటెల్తో టపాటపా కొడుతున్నాయి. కొన్ని కోతులు సరాసరి దేవుడి గదిలోకి దూరాయి. అక్కడితో వీడియో ఆగిపోయింది!

"ఈ క్లిప్‌కి పార్ట్–2 లేదా రాహుల్‌జీ? దేవుడి గదిలోకి వెళ్లి కోతులు అక్కడేం చేశాయో..." అని మళ్లీ పెద్దగా నవ్వారు ఖర్గేజీ.

"ఏం చేస్తాయి! భక్తితో చేతులు జోడించి ఉంటాయి. గంట కనిపిస్తే గణగణమనిపించి ఉంటాయి. కొబ్బరి చిప్ప ఉంటే చేతికి అందుకుని ఉంటాయి..." అన్నారు అధీర్. అన్నారు కానీ నవ్వుతూ అనలేదు. కోపంగా అన్నారు. ఎవరి మీది కోపమో ఆయన కోతుల మీద చూపిస్తున్నట్లుగా అనిపించింది.

అధీర్‌ను ఆయన ఉన్న మూడ్ నుంచి బయటికి రప్పించేందుకు... "ఏమైంది అధీర్?" అని అడిగారు ఖర్గేజీ. "అవును ఏమైంది అధీర్?" అని నేనూ అడిగాను.

అధీర్ తన దగ్గరున్న క్లిప్పులు చూపించారు! కాంగ్రెస్ యాంటీ–హిందూ అని, అందుకే అయోధ్య ఇన్విటేషన్‌ని విసిరిపారేసిందనీ, శ్రీరాముణ్ణి కాంగ్రెస్ బాయ్‌కాట్ చేసింది కనుక 2024 ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ని బాయ్‌కాట్ చేస్తారనీ... నళిన్ కోహ్లీ, జైవీర్ శేర్గిల్, మనోజ్ తివారీ, సదానంద గౌడ, అనురాగ్ ఠాకూర్, స్మృతీ ఇరానీ.. రకరకాలుగా చేసిన కామెంట్‌లు ఆ క్లిప్పుల్లో ఉన్నాయి!

"ఇంత దారుణమా!! వీళ్లనేమనాలి అధీర్?" అన్నాను.

"ఏదో ఒకటి అనాలి సోనియాజీ..." అన్నారు అధీర్.

"ఏమీ అనక్కర్లేదు. మోదీ అండ్ టీమ్ అంటే సరిపోతుంది..." అని నవ్వారు ఖర్గేజీ.

రాహుల్‌కు పిలుపు రాలేదు కనుక తన లోకంలో తను హ్యాపీగా ఉన్నాడు. నేను, అధీర్, ఖర్గేజీ కూడా హ్యాపీగా ఉండటం కోసం ఎదురు చూశాం. కానీ పిలుపు వచ్చి పడింది! అయినా పిలుపొచ్చిందని వెళ్లాలనేముంది?

ఎవర్ని పిలవాలి, ఎవర్ని పిలవకూడదు అనే ఇంగితం అవతలి వాళ్లకు ఉన్నప్పుడు... ఎవరు పిలిస్తే వెళ్లాలి, ఎవరు పిలిస్తే వెళ్లకూడదు అనే ఇంగితజ్ఞానం ఇవతలి వాళ్లకు ఉండకూడదా?!

రామ్... భీమ్... యుగధర్మం!

జనతంత్రం



వర్ధెల్లి మురళి


బాలరాముని అయోధ్య మందిరం ఇప్పుడు అంతర్జాతీయ వార్తగా మారింది. ఇక వచ్చే వారం రోజులైతే నిజంగానే "అంతా రామమయం, ఈ జగమంతా రామమయం. సోమ సూర్యులును సురలు తారలును ఆ మహాంబుధులు అవనీజంబులు అంతా రామ మయం". ఏదో ఒక రూపంలో రామాయణ కావ్యం లేని వాఙ్మయం ఆసియా దేశాల్లో ఎక్కడా లేదు. భారతీయ సంతతి ప్రజలు నివాసముండని దేశాలు ఈ భూఖండంలో ఒకటో రెండో కంటే ఎక్కువ ఉండకపోవచ్చు. రామాయణం భారతీయుల జీవన విధాన పారాయణంగా మారినందువల్ల ఆ సంప్రదాయాన్ని మనవాళ్లు దేశదేశాలకూ మోసుకొని వెళ్లారు.

రామనామం పవర్ ఏమిటో బీజేపీ వాళ్లకు తెలిసినంతగా మరే రాజకీయ పార్టీకీ తెలియదు. మన దేశంలోని ఆబాల గోపాలాన్ని టెలివిజన్ ఛానెళ్ల ముందు కూర్చోబెట్టిన తొలి దృశ్య కావ్యం కూడా రామాయణమే. ఒక దశలో లోక్‌సభలో కేవలం రెండే సీట్లు ఉన్న భారతీయ జనతా పార్టీ రామభక్తి రసాన్ని రణవ్యూహంగా మార్చుకున్న తర్వాతనే తొంభై సీట్లకు, మూడంకెలకు, ఆపై ప్రభుత్వ స్థాపన స్థాయికి ఎగబాకింది. ఇప్పుడు ప్రభుత్వంలో బలంగా స్థిరపడిపోయింది. పూర్వం రాజాధి రాజులు, చక్రవర్తులు బలంగా ఉన్నప్పుడే అశ్వమేధ యాగాలు చేసేవారట! శత్రు నిశ్శేషం చేసుకోవడం వాటి లక్ష్యం.

ఇప్పుడు దేశంలో బీజేపీ బలంగానే ఉన్నది. అయినా రామాలయ ప్రతిష్ఠాపనను తన ప్రభుత్వ భుజాల మీదకే ఎత్తుకున్నది. అశ్వమేధయాగం స్థాయిలో ఈ మహా క్రతువుకు నడుం కట్టింది. ప్రతిష్ఠాపన యజ్ఞంలో ప్రధానమంత్రి ప్రత్యక్షంగా పాల్గొంటున్నారు. అందుకు అవసరమైన పదకొండు రోజుల అనుష్ఠానాన్ని కూడా ఆరంభించారు. దీని మీద రకరకాల అభ్యంతరాలు, అభిశంసనలు వస్తున్నాయి. శ్రీరామచంద్రుడు భార్యావియోగ దుఃఖంలో మునిగి ఉన్నప్పుడు వశిష్ఠాది ఋషులంతా పూనిక వహించి ఆయన చేత అశ్వమేధం చేయిస్తారు. రాముడికో అనుమానం వస్తుంది. భార్యా విహీనుడైన తానెట్లా యాగం చేయగలనని ప్రశ్నిస్తాడు. భార్యా సమేతంగానే యజ్ఞ యాగాది క్రతువుల్లో పాల్గొనాలనేది నియమం. శ్రీరామునికి బావ గారైన ఋష్యశృంగ మహాముని ఆయన సందేహాన్ని నివృత్తి చేస్తాడు. బంగారంతో భార్య విగ్రహాన్ని చేయించి పక్కన పెట్టుకొని యజ్ఞం పూర్తి చేయొచ్చని తరుణోపాయం చెబుతాడు. త్రేతాయుగంలోనే అవసరాన్ని బట్టి విరుగుడు మంత్రాలు అందుబాటులో ఉన్నాయి. కలియుగం చివరి పాదంలో ఇప్పుడుండవా? కనుక ఆ విషయంలో మోదీపై అభ్యంతరాలు చెల్లవని శ్రీరామ వర్సెస్ అదర్స్ కేసులో ఋష్యశృంగ న్యాయమూర్తి తీర్పు స్పష్టం చేస్తున్నది.

శ్రీరామచంద్రమూర్తి ఒక మతానికి ప్రతీకా? ఇదొక చర్చనీయాంశం. ఈ దేశంలోని మెజారిటీ ప్రజల అభిమతాన్ని మెప్పించి లబ్ధి పొందడమే బీజేపీ ప్రభుత్వ రాజకీయ ఉద్దేశం కావచ్చు. కాదనడానికి ప్రాతిపదిక లేదు. బాబ్రీ మసీదు కూల్చివేతకు దండయాత్రగానే రామ మంత్రాన్ని బీజేపీ జపించింది. హిందూ ఓటు బ్యాంకును సంఘటితం చేసుకోవాలనే వ్యూహంలో భాగంగానే గత ఎన్నికల మేనిఫెస్టోలో ఆలయ నిర్మాణాన్ని ఆ పార్టీ చేర్చింది. సరిగ్గా ఇప్పుడు ఎన్నికల వాకిట్లో సాక్షాత్తూ ప్రధానమంత్రి హస్తాల మీదుగా ప్రతిష్ఠాపన కార్యక్రమం జరగడం వెనుక రాజకీయ కారణాలే ఉంటాయి. కానీ, అది ఎన్నికల హామీయే కనుక నిలబెట్టుకుంటున్నామని బీజేపీ వాదిస్తున్నది.

శ్రీరాముడు హిందూ మతానికి ప్రతీకగా భావిస్తే లౌకిక రాజ్యంలో ప్రభుత్వమే ఈ కార్యక్రమాన్ని తలకెత్తుకోవడం భావ్యమేనా అన్న ప్రశ్న తలెత్తుంది. అసలు హిందూమతం అంటూ ఒకటున్నదా అనే ప్రశ్న కూడా తరచుగా వినిపిస్తున్నది. ఒక నిర్ధారిత పవిత్రగ్రంథం, ఒక ప్రవక్త లేని జీవన విధానాన్ని మతం అనవచ్చునా? బీజేపీ వాళ్లూ, సంఘ్ పరివార్ వాళ్లూ హిందూమతం అనే మాట కంటే హిందూ ధర్మం అనే మాటనే ఎక్కువగా వాడుతుంటారు. అందుకు కారణం విశ్వాసమైనా కావచ్చు, ఎత్తుగడైనా కావచ్చు. హిందూ ధర్మం అంటే ఏమిటి? అనేది ఇంకో ప్రశ్న. సనాతన ధర్మంపై ఉదయనిధి స్టాలిన్ చేసిన విమర్శల నేపథ్యంలో ఈ అంశంపై దేశంలో పెద్ద చర్చే జరిగింది. సనాతనమంటే శాశ్వతమనే అర్థమున్నది. ధర్మం శాశ్వతంగా స్థిరంగా ఉంటుందా? కాలానుగుణంగా మారదా? యుగ ధర్మం అంటారు కదా! అంటే ఏమిటి? ధర్మసంస్థాపనార్థాయ



శ్రీరామచంద్రమూర్తి ఒక మతానికి ప్రతీకా? ఇదొక చర్చనీయాంశం. ఈ దేశంలోని మెజారిటీ ప్రజల అభిమతాన్ని మెప్పించి లబ్ధి పొందడమే బీజేపీ ప్రభుత్వ రాజకీయ ఉద్దేశం కావచ్చు. కాదనడానికి ప్రాతిపదిక లేదు. బాబ్రీ మసీదు కూల్చివేతకు దండయాత్రగానే రామ మంత్రాన్ని బీజేపీ జపించింది. హిందూ ఓటుబ్యాంకును సంఘటితం చేసుకోవాలనే వ్యూహంలో భాగంగానే గత ఎన్నికల మేనిఫెస్టోలో ఆలయ నిర్మాణాన్ని ఆ పార్టీ చేర్చింది. సరిగ్గా ఇప్పుడు ఎన్నికల వాకిట్లో సాక్షాత్తూ ప్రధానమంత్రి హస్తాల మీదుగా ప్రతిష్ఠాపన కార్యక్రమం జరగడం వెనుక రాజకీయ కారణాలే ఉంటాయి. కానీ, అది ఎన్నికల హామీయే కనుక నిలబెట్టుకుంటున్నామని బీజేపీ వాదిస్తున్నది.

శ్రీరాముడు హిందూ మతానికి ప్రతీకగా భావిస్తే లౌకిక రాజ్యంలో ప్రభుత్వమే ఈ కార్యక్రమాన్ని తలకెత్తుకోవడం భావ్యమేనా అన్న ప్రశ్న తలెత్తుంది. అసలు హిందూమతం అంటూ ఒకటున్నదా అనే ప్రశ్న కూడా తరచుగా వినిపిస్తున్నది. ఒక నిర్ధారిత పవిత్రగ్రంథం, ఒక ప్రవక్త లేని జీవన విధానాన్ని మతం అనవచ్చునా? బీజేపీ వాళ్లూ, సంఘ్ పరివార్ వాళ్లూ హిందూమతం అనే మాట కంటే హిందూ ధర్మం అనే మాటనే ఎక్కువగా వాడుతుంటారు. అందుకు కారణం విశ్వాసమైనా కావచ్చు, ఎత్తుగడైనా కావచ్చు.

సంభవామి యుగేయుగే అన్నాడు కృష్ణ భగవానుడు. ప్రతి యుగంలోనూ ధర్మాన్ని కాపాడేందుకు తాను అవతరిస్తానని భావం. అంటే యుగధర్మాన్ని కాపాడేందుకు అవతరించడమా లేక శాశ్వత ధర్మాన్ని రక్షించడానికి ప్రతి యుగంలో అవతరించడమా?

'రామో విగ్రహవాన్ ధర్మః' అని శ్రీరామచంద్రుడిని ప్రశంసిస్తారు. ధర్మానికి ఒక రూపం ఇస్తే అది రాముడిలా ఉంటుందనీ, రాముడు ధర్మ స్వరూపుడనే అర్థంలో! పైగా ఈ మాట అన్నది ఎవరో కాదు. శ్రీరాముని శత్రు శిబిరంలోని వాడైన మారీచుడు. శ్రీరాముడు వరాలిచ్చిన దేవుడు కాదు. ఆపద మొక్కులవాడూ కాదు. ఒక మనిషి. స్వయంగా కోరి కష్టాలను అనుభవించినవాడు. ఋజు ప్రవర్తన కలిగినవాడు. తండ్రి మాటను తలదాల్చినవాడు, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండేవాడు. ఒక్కరితోనే జీవన సాహచర్యమని నమ్మినవాడు, ఒక రాజుగా ప్రజాభిప్రాయాన్ని మన్నించినవాడు. శిష్టరక్షణకు దుష్టశిక్షణకు వెనుకాడనివాడు. ఈ రకంగా తన జీవితాన్ని ఒక పాఠంగా ఈ సమాజానికి అందించినవాడు కనుకనే ఆయనను ధర్మస్వరూపుడని కీర్తించారు. భారతీయులపై రామాయణ ప్రభావం మత విషయాల కంటే సాంస్కృతిక రంగంలోనే ఎక్కువ. సామాజిక కట్టుబాట్లపైన, నైతిక నియమాలపైన, మన సాహిత్యం, సంగీతం, కళలు, నాట్యంపైనా రామాయణం ముద్ర ఉన్నది. ధర్మం, కర్మ, జీవిత పరమార్థం వంటి అంశాలు మన తాత్వికతను పరిపుష్టం చేశాయి. మన పాత్రను సక్రమంగా ఎలా అర్థం చేసుకోవాలో రామాయణం చెబుతుంది. నమ్మిన మార్గంలో సవాళ్లు ఎదురైనా ఎలా ముందుకు వెళ్లాలో రామాయణం బోధిస్తుంది.

లోతుగా పరిశీలిస్తే శ్రీరాముని పాత్ర భారతీయ సమాజంపై వేసిన ముద్ర మతపరమైనదిగా కనిపించదు. ధార్మికమైనది, సాంస్కృతిక పరమైనదిగానే కనిపిస్తుంది. కాకపోతే శ్రీరాముడికి బీజేపీ–సంఘ్‌పరివార్ కొంత రాజకీయం పులమడంతో ఈ కార్యక్రమం మీద మతం రంగు పడింది. ఆలయ నిర్మాణం పూర్తి కాకుండానే ప్రాణప్రతిష్ఠ ఏమిటని మతపెద్దలే కొందరు పెదవి విరుస్తున్నారు. కొద్దిరోజుల్లో దివ్యమైన సందర్భం శ్రీరామనవమి ఉండగా ఎందుకీ తొందరపాటని విసుక్కుంటున్న వారు కూడా ఉన్నారు. శంకరాచార్యుల వంటి శైవ కూటమి పెద్దలు కార్యక్రమాన్ని అభిశంసిస్తున్నారు. లౌకిక వాదుల విమర్శలు సరేసరి! బీజేపీ, సంఘ్ పరివార్‌ల మూడు దశాబ్దాల కృషి అయోధ్య రామమందిరం. ఇన్నాళ్ల శ్రమను ఎన్నికల్లో గిట్టుబాటు చేసుకోకుండా ఎలా ఉంటాయి?

శ్రీరాముడి ఆదర్శాలన్నీ త్రేతాయుగానికి సంబంధించినంత వరకు ధర్మబద్ధమే కావచ్చు. యుగాన్ని బట్టి కొన్ని ధర్మాలు మారుతాయి. వేదవేదాంగాల వంటి శ్రుతులు చెప్పిన విషయాలు నిత్య సత్యాలనీ, మనుస్మృతి వంటి స్మృతులు పెట్టిన నియమాలు కాలాన్నిబట్టి మారుతాయనీ పండితులు చెబుతారు. శ్రీరాముడు చేసిన కొన్ని పనులు ఆ తర్వాతి యుగాలకు సమ్మతమయ్యేవి కావు. బహుశా ఆ కాలంలో కూడా అసమ్మతి గళాలున్నా రామాయణంలో వినిపించలేదేమో. వర్ణాశ్రమ ధర్మాన్ని ధిక్కరించి తపస్సు చేస్తున్న శూద్ర శంబూకుని తలను శ్రీరాముడు తెగనరికాడు. ఒకే ఒక్కడి మాటకు ప్రజాభిప్రాయమనే ముద్రవేసి సీతమ్మను అడవులకు పంపించాడు. రావణుడి చెర నుంచి విడిపించినప్పుడు ఆమె శీల పరీక్షకు ఆదేశించాడు. ఇవన్నీ ఏ యుగంలోనూ ఆదర్శాలు కాబోవు.

ప్రజా క్షేమం కోరే పరిపాలన, మాట తప్పని వ్యక్తిత్వం, సవాళ్లకు తలవంచకుండా కర్తవ్యాన్ని నిర్వహించడం, ఏక పత్నీవ్రతం వంటి రామయ్య సుగుణాలు సర్వకాల సర్వావస్థల్లోనూ ఆదర్శంగా నిలబడతాయి. అటువంటి ఆదర్శాలకు గుర్తుగా భవ్యమైన రామమందిరం రాజకీయాలకు అతీతంగా ప్రారంభమైతే ఎవరికీ అభ్యంతరం ఉండకపోవచ్చు. అయోధ్యలో బాలరాముని ప్రాణప్రతిష్ఠకు సరిగ్గా మూడు రోజుల ముందే ఆంధ్రప్రదేశ్‌లో మరో గొప్ప విగ్రహావిష్కరణ కార్యక్రమం జరగబోతున్నది. శ్రీరాముడు త్రేతాయుగ ధర్మానికి, కొన్ని శాశ్వత మానవీయ విలువలకు సంకేతమైతే, ఈ ప్రజాస్వామ్య యుగ ధర్మాన్ని క్రోడీకరించి, రాజ్యాంగం అనే పవిత్ర గ్రంథ రచనకు నేతృత్వం వహించినవాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్. ఆయన విగ్రహ ప్రతిష్ఠాపన ఈ నెల 19న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేతుల మీదుగా జరగబోతున్నది.

రామాలయం లేని ఊరు ఉండదనేది యాభయ్యేళ్ల కిందట తెలుగునాట తరుచుగా వినిపించిన నానుడి. కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి, షిర్డీ సాయిబాబా, అయ్యప్ప స్వామి విజృంభించడంతో ఇప్పుడు ఆ నానుడి వినిపించడం లేదు. దళితులు, బలహీన వర్గాల ప్రజలు విద్యావంతులవుతున్నకొద్దీ డాక్టర్ అంబేడ్కర్ విగ్రహాలు కూడా ఊరూరా విస్తరించాయి. ఇప్పుడు ఆయన విగ్రహం లేని ఊరు తెలుగు నాటనే కాదు, దేశంలోనే ఎక్కడా లేదు. ప్రపంచంలోని పలు దేశాల్లో ప్రతిష్ఠాత్మక ప్రదేశాల్లో కూడా అంబేడ్కర్ విగ్రహాలను ఏర్పాటు చేశారు. అవన్నీ ఒక ఎత్తు. ఇప్పుడు విజయవాడ నగరం నడిబొడ్డున పద్దెనిమిది ఎకరాల స్వరాజ్య మైదాన్‌లో ఆవిష్కృతం కాబోతున్న 'స్టాచ్యూ ఆఫ్ సోషల్ జస్టిస్' ఒక ఎత్తు. ప్రపంచంలో ఉన్న అన్ని అంబేడ్కర్ విగ్రహాల కంటే ఇది ఎత్తయినది. 80 అడుగుల పాదపీఠికపై 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణకు సిద్ధంగా ఉన్నది. మొత్తం కలిపి 210 అడుగులు.

ఆంధ్రప్రదేశ్‌లో పెత్తందారీ వర్గాలపై, ఆ వర్గాలు ఆధిపత్యం వహిస్తున్న వ్యవస్థలపై పేదల పక్షాన వైఎస్ జగన్ ప్రభుత్వం సామాజిక న్యాయపోరాటం చేస్తున్నది. ఆ పోరాటానికి నిరంతర స్ఫూర్తి జ్వలితరూపంగా ఈ విగ్రహం నిలబడబోతున్నది. సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ ప్రజాస్వామిక యుగధర్మాలు. ఈ ధర్మాలకు రాజ్యాంగ రచనలో పెద్దపీట వేయడమే కాదు, ప్రజాక్షేత్రంల్లో వాటిపై అవగాహన కల్పించడంలోనూ ఆయన కృషి చేశారు. కులవ్యవస్థ విచ్ఛిన్నం కాకుండా నిజమైన సమానత్వం సిద్ధించదని బోధించాడు. దేశ ప్రజలందరికీ సామాజిక, రాజకీయ, ఆర్థిక న్యాయం చేకూర్చడం, భావ ప్రకటనా, ఆరాధనా స్వేచ్ఛలను ప్రసాదించడం, అందరికీ సమాన అవకాశాలు, సమాన గౌరవాలు కల్పించడమే ధ్యేయంగా రాజ్యాంగాన్ని అంబేడ్కర్ నేతృత్వంలోని ముసాయిదా కమిటీ రూపొందించింది.

ఆ రాజ్యాంగాన్ని తు.చ. తప్పకుండా అమలు చేయడానికి పూనుకోవడమే నేరంగా భావించిన ఆంధ్రప్రదేశ్ పెత్తందారీ వర్గం జగన్ ప్రభుత్వంపై యుద్ధాన్ని ప్రకటించింది. యెల్లో మీడియా చానళ్లు రోజుకు 20 గంటల సమయాన్ని, పత్రికలు ముప్పావు భాగం స్థలాన్ని జగన్ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోయడానికి వినియోగిస్తున్నాయి. అవకాశవాద పొత్తులతో ప్రజా ప్రభుత్వాన్ని ఓడించడానికి కుట్రలు చేస్తున్నాయి. డబ్బులు వెదజల్లుతున్నాయ్. మీడియా–సోషల్ మీడియాల విషప్రచారాలు చాలవని వేలాదిమందిని దినవేతనంపై సమీకరించి వారి ద్వారా కూడళ్లలో విషప్రచారానికి పాల్పడుతున్నాయి. కానీ సమానత్వం ఈ యుగధర్మం. ధర్మంపై అధర్మం గెలవదు. యుగయుగాల సందేశం ఇదే!

vardhelli1959@gmail.com

రామాలయం లేని ఊరు ఉండదనేది యాభయ్యేళ్ల కిందట తెలుగునాట తరుచుగా వినిపించిన నానుడి. కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి, షిర్డీ సాయిబాబా, అయ్యప్ప స్వామి విజృంభించడంతో ఇప్పుడు ఆ నానుడి వినిపించడం లేదు. దళితులు, బలహీన వర్గాల ప్రజలు విద్యావంతులవుతున్నకొద్దీ డాక్టర్ అంబేడ్కర్ విగ్రహాలు కూడా ఊరూరా విస్తరించాయి. ఇప్పుడు ఆయన విగ్రహం లేని ఊరు తెలుగు నాటనే కాదు, దేశంలోనే ఎక్కడా లేదు. ప్రపంచంలోని పలు దేశాల్లో ప్రతిష్ఠాత్మక ప్రదేశాల్లో కూడా అంబేడ్కర్ విగ్రహాలను ఏర్పాటు చేశారు. అవన్నీ ఒక ఎత్తు. ఇప్పుడు విజయవాడ నగరం నడిబొడ్డున పద్దెనిమిది ఎకరాల స్వరాజ్య మైదాన్‌లో ఆవిష్కృతం కాబోతున్న 'స్టాచ్యూ ఆఫ్ సోషల్ జస్టిస్' ఒక ఎత్తు. ప్రపంచంలో ఉన్న అన్ని అంబేడ్కర్ విగ్రహాల కంటే ఇది ఎత్తయినది. 80 అడుగుల పాదపీఠికపై 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణకు సిద్ధంగా ఉన్నది. మొత్తం కలిపి 210 అడుగులు.

ఆంధ్రప్రదేశ్‌లో పెత్తందారీ వర్గాలపై, ఆ వర్గాలు ఆధిపత్యం వహిస్తున్న వ్యవస్థలపై పేదల పక్షాన వైఎస్ జగన్ ప్రభుత్వం సామాజిక న్యాయపోరాటం చేస్తున్నది. ఆ పోరాటానికి నిరంతర స్ఫూర్తి జ్వలితరూపంగా ఈ విగ్రహం నిలబడబోతున్నది.

ఎప్పుడు లేస్తామన్నదీ కీలకమే!

విశ్లేషణ



డా॥ కె. బి. గోపాలం

మా పక్కింటాయన నేను నిద్రలేచే సమయానికి చక్కగా స్నానం ముగించుకొని మరి కొన్ని పనులు కూడా చేసి ఆనాటి పనికి సిద్ధంగా ఉంటాడు. అసలు మొదటి నుంచి త్వరగా నిద్రకు ఉపక్రమించి, పొద్దున్నే త్వరగా లేచే వాళ్ళు, ఆరోగ్యంగానూ, ఆనందంగానూ ఉంటారని చెబుతారు. అయితే అందరికి ఆ రకంగాఉండడం వీలు కాదు. కొంతమంది రాత్రి చాలాసేపు వరకు పని చేసి, ఉదయాన కొంచెం నెమ్మదిగా నిద్ర లేస్తారు. ఈ రకం తేడాలను పరిశోధకులు 'క్రోనోటైప్' అని గుర్తిస్తుంటారు. వారు మాత్రం త్వరగా నిద్రలేచేవారు గొప్పవారు, మిగతావారు కారు అన్న విషయాన్ని అంత సులభంగా అంగీకరించరు.

అన్నిటికన్నా ముందు గుర్తించవలసిన విషయం మరొకటి ఉంది. కనీసం 60 శాతం మంది అటు రాత్రి పని చెయ్యరు, ఇటు ఉదయాన త్వరగా లేవరు. వాళ్ళ పద్ధతి రెండు పద్ధతుల కలగలుపుగా ఉంటుంది. క్రోనోటైప్స్ అన్నది కేవలం నిద్రకు ఉపక్రమించడం, ఉదయాన నిద్ర లేవడం అన్న లక్షణాల మీదనే ఆధారపడి లేదు అంటున్నారు పరిశోధకులు. ఇంగ్లీష్‌లో రాత్రి పనిచేసే వాళ్లను గుడ్లగూబలు, త్వరగా నిద్రలేచే వాళ్ళను భరత పక్షులు అంటారు. ఈ తేడాలకు రకరకాల కారణాలు ఉంటాయి. కొన్ని ఉద్యోగాలలో రాత్రి పని చేయవలసి వస్తుంది. కొంత మందికి అవసరం ఉండదు.

పరిశోధకులు చెబుతున్న ప్రకారం సాధారణంగా ఆడవాళ్ళు రాత్రి ఎక్కువసేపు మెలకువగా ఉంటారు. మగవాళ్లు ఎక్కువగా ఉదయాన త్వరగా లేస్తారు అనే అర్థం అవుతున్నది. ఈ తేడాలకు మరొక కారణంగా వయసు కూడా ఉంది. కుర్రవాళ్లు గబ్బిలాలుగా రాత్రి ఎక్కువ సేపు మేల్కొంటారట. వయసు పెరుగుతున్న కొద్దీ, త్వరగా పడుకుని త్వరగా లేవడం అలవాటు అవుతుందట. ఇంతకు నిద్ర, మెలకువల కారణంగా ఆనందంగా బతకడం గురించి చాలా పరిశోధనలు జరిగాయి. ఉదయాన త్వరగా లేచేవారు దినమంతా హుషారుగా, సాధారణంగా ఆనందంగా ఉంటారు. టర్కీలోని ఒక విశ్వవిద్యాలయంలో జరిగిన పరిశోధనలో త్వరగా నిద్ర లేచే వాళ్ళు ఎక్కువ ఆనందంగా ఉన్నట్టు తేలింది. విద్యార్థులు త్వరగా నిద్ర లేస్తే పరీక్షల్లో మంచి మార్కులు సంపాదిస్తున్నారు అని కూడా తెలిసింది.

విద్యార్థులలో 26.6 శాతం మంది గబ్బిలాలు (అంటే రాత్రి ఎక్కువ సేపు మెలకువగా ఉంటారు). అటువంటి వారికి ఆనందం తక్కువగా ఉందట. భరత పక్షులు అనిపించుకున్న పిల్లలు చురుకుగా ఉన్నారట. ఈ మధ్య ఒక జర్మన్ యూనివర్సిటీ పరిశోధనలో



త్వరగా నిద్రలేచే వాళ్ళకు జీవితాలలో మంచి సంతృప్తి ఉంటుంది అని తెలిసింది. ఇక రాత్రి ఎక్కువ కాలం మెలకువ ఉండేవారిలో డిప్రెషన్, కాలానుగుణంగా మరికొన్ని మానసిక సమస్యలు, మత్తు పదార్థాల వాడకం వంటి సమస్యలు కనిపించాయి. విషయం అనుకున్నంత సజావుగా లేదు. రాత్రి ఎక్కువ కాలం మెలకువగా ఉన్న వాళ్లు, అసలు తక్కువ కాలం నిద్రపోతున్నట్టు తెలుస్తున్నది. త్వరగా నిద్రలేవడం కన్నా నిద్ర సమయం ఎక్కువ సమస్యగా ఉంటున్నది. త్వరగా నిద్రలేచే వారికీ తమ మీద తమకు మంచి నియంత్రణ ఉన్నట్టు కూడా కనిపించింది.

ఇంతకు నిద్రలో ఈ తేడాలు అసలు ఏ కారణంగా మొదలవుతాయి? సహజంగా ఉన్న ఈ పరిస్థితిని ప్రయత్నించి మార్చడానికి వీలు కుదురుతుందా అన్నది మరో ప్రశ్న. ఈ అంశం గురించి వార్విక్ విశ్వవిద్యాలయంలో వివరంగా పరిశోధనలు జరిగాయి. అక్కడ తమను తాము చక్కని క్రమశిక్షణతో నియంత్రించుకోగల వారు త్వరగా పడుకొని త్వరగా నిద్రలేస్తారు అని గమనించారు. అసలు వ్యక్తిత్వంలో స్వయం నియంత్రణ, చక్కని క్రమపద్ధతి, ఆశాభావం ఉంటే నిద్ర వారి నియంత్రణలో ఉంటుంది అని గమనించారు. ఇక సులభంగా మనసును బయటపెట్టి గలగలా మాట్లాడే వారు, రహస్యాలు దాచుకోకుండా ఉండేవారు రాత్రి ఎక్కువ కాలం మెలకువగా ఉంటున్నారని గమనించారు. జన్యుపరంగా వ్యక్తిత్వ లక్షణాలు వచ్చేవారు, దాని ఆధారంగా నిద్ర విషయంగా కూడా తేడాలు కనబరుస్తారని తెలిసింది.

అన్నిటికీ మించి మరొక్క విషయం గుర్తించాలి. క్రోనోటైప్స్ అంటే గుడ్లగూబలు (రాత్రి పని చేసేవారు), భరత పక్షులు (త్వరగా నిద్రలేచే వారు) అన్న లక్షణాలు, శిలాక్షరాలుగా గట్టిగా నిలిచి ఉండవు అంటున్నారు. ఈ పరిస్థితి జన్యుపరంగా కాక మరెన్నో లక్షణాల కారణంగా స్థిరమవుతుంది. కేవలం జన్యు కారణాల వల్లనే కాక నిద్ర తీరు మీద మరెన్నో ప్రభావాలు ఉన్నాయి. కనుక ఈ లక్షణాలు కొంత ప్రయత్నిస్తే మారే అవకాశం కూడా ఉంటుంది అంటున్నారు పరిశోధకులు. త్వరగా నిద్ర లేవదలుచుకున్నవారు, రాత్రి నిద్రకు ఉపక్రమించే ముందు, ఫోన్, కంప్యూటర్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలతో ఎక్కువగా పని చేయకుండా ఉండటం మంచిది అంటున్నారు. ఉదయాన త్వరగా నిద్ర లేచినందుకు చక్కని బహుమతి కూడా ఉండేట్లు ఏర్పాటు చేసుకోవాలని వారి సలహా. నిద్ర లేవగానే హాయిగా వేడి వేడి కాఫీ తాగడం కూడా అటువంటి బహుమతులలో ఒకటి కావచ్చు. లేదంటే త్వరగా లేచినందుకు హాయిగా వాకింగ్‌కు వెళ్లి రావచ్చు.

వార్సా యూనివర్సిటీలో ఈ అంశం గురించి మరికొన్ని పరిశోధనలు జరిగాయి. ఋతువుల ప్రకారం కూడా నిద్రపోయే విషయంలో మార్పులు వస్తాయి అని అక్కడ గమనించారు. దినమంతా చురుకుగా పని చేయాలి, బ్రతుకులో మంచి గమ్యాలు ఉండాలి. అప్పుడు సమయానికి నిద్ర వస్తుంది. కావాలనుకున్నప్పుడు మెలకువ కూడా వస్తుంది. అది చివరగా అర్థం చేసుకోవాల్సిన సూత్రం.


వ్యాసకర్త సైన్స్ రచయిత

ప్రభావ సంక్రాంతి

ముగ్ధ మోమున పూచిన ముద్దబంతులట్లు
మోహనాంగిని చూసిన కోడె వయసట్లు
పల్లెవాకిళ్లందు పంట భాగ్యం పైన
తొలి పొద్దు నీరెండ తొలకరించ
పొగమంచు చీరంచు తెలిమబ్బుగా మెరయ
లేత మామిడి పూత సిగపూలుగా విరియ
తరుణమందారాలు నొసట కుంకుమగ నరయ
సెలయేటి తీరాన చెంగు నవరించి
పల్లెపడుచై కదిలె ప్రాభాత సంధ్య
కోనేట స్నానించు యింతి సొగసులు గాంచి
యీను పడి ముడుచుకొను యెర్ర కలువట్లు
ధనుర్మాసపు చలిని తానోపగా లేక
ప్రియుని సందిటనొదుగు పూబోడియట్లు
నగర వీధుల వీడి పల్లెపట్టుల జేరి
తరువులందున దాగె హేమంతరుతువు
ఎదలోన కదలాడు వలపు వీచికలేవో
కెమ్మోవి పైనుండి క్రొవ్విరులై జారి
సిగ్గు సింగారాల రంగవల్లులై దీర్చ
గొబ్బిపాటగ పొంగె కన్నె మనసు
చేనుకుప్పలు నూర్చి ధాన్యరాసుల గొలిచి
శ్రమజీవి సైరకుని సొరు జూచి
సమరాన వెనుజూపు భీరువటుల
చలిమంట సిగ్గుతో చల్లబడగ
చెమటచుక్కలె సిరుల జల్లులు కాగ
పులకరించిన పుడమి వరములిడగ
ముంగిళ్ల లోగిళ్ల పసిడి పంటలు నిండ
కనుకొలకులందు కాంతి రేఖలు దాల్చి
పౌష్య లక్ష్మిని గొలిచె రైతు గృహిణి
పంచగవ్యముల నర్పించి పంచభూతముల నర్చించి
పితృదేవతలు సంతృప్తిజెంద, తనియార
జానపదుల దానమొసగి శుభకామనలందె సంకురాతిరి పల్లె.

– పి.వి. నరసింహారావు | 94410 14411

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును. టోల్ ఫ్రీ నం: 1800 425 9899


Presenting
New Sonet
The Wild. Reborn.
Bold New Design
Chiseled exterior
with futuristic interiors
Segment-best Safety
10 Autonomous ADAS features
& Robust 15 standard safety features
Segment-best Convenience
360 Degree Camera
with blind view monitor in cluster
New-age Smart Tech
Kia Connect™ with over 70 smart
connected car features
Price starts at ₹7 99 000*
Book now
Call 1800 108 5000 | Visit www.kia.com | Kia Sonet
Sonet
KIA
Movement that inspires
In a world gone tame, the new Sonet is here to set you free. Sleek in design, throbbing with power, gloriously polished and spacious on the inside; it's packed with tech & features you'll be hard-pressed to find anywhere else in the segment. So, climb into the new Sonet and let your wild side come out to play.
Technology. Redefined.
Leading the segment, yet again.
Star Map LED Connected Tail Lamps
make the rear look impressive and distinctive as you drive away
26.03 cm (10.25") HD Touchscreen Navigation + 26.04 cm (10.25") Full Digital Cluster
Segment best
offer detailed car information so that you are always in charge
4-Way Power Driver's Seat
Segment best
helps you get the perfect driving stance and maximum comfort at the touch of a button
360 Degree Camera
Segment leading
keeps you aware of your surroundings at all times
Smart Pure Air Purifier with Virus and Bacteria Protection'
Segment leading
ensures you and your loved ones breathe the cleanest of air inside
Bose Premium 7-speaker System
Segment best
lets your favourite tracks calm you through the chaos on the streets, with the finest music quality
Safety. Redefined.
The beast with 10 Autonomous ADAS Features# + Robust 15 Standard Safety Features across variants
Forward Collision Warning (FCW)
alerts the driver and prevents imminent collision
Forward Collision-Avoidance Assist (FCA)
alerts the driver of imminent collision with a car/ cyclist/ pedestrian ahead, and applies brakes
Lane Departure Warning, Lane Keep & Follow Assist (LDW, LKA & LFA)
alerts the driver whenever the car is out of its lane, and counter steers to keep it centered
High Beam Assist (HBA)
automatically adjusts the high beam/ low beam based on the oncoming vehicle's headlamp intensity
Leading Vehicle Departure Alert (LVDA)
informs the driver if the vehicle in front starts moving and driver does not react
Driver Attention Warning (DAW)
alerts the driver based on driver's attention level
Robust 15 Hi-Safety Package
STANDARD ACROSS ALL VARIANTS
Front Dual Airbags | Front Seat Side Airbags | Side Curtain Airbags | Front Ventilated Seats | ABS (Anti-lock Brake System) with EBD | BAS (Brake Force Assist System) | ESC (Electronic Stability Control) | VSM (Vehicle Stability Management) | HAC (Hill-start Assist Control) | Rear Parking Sensors | ESS (Emergency Stop Signal) | Highline Tyre Pressure Monitor | Speed Sensing Auto Door Lock | Impact Sensing Auto Door Unlock | Front & Rear All Seat 3-point Seat Belts | Seatbelt Reminder - Front & Rear All Seat
Host of Other Wild Features: Electric Sunroof | Find My Car with Surround View Monitoring | Powerful Smartstream G1.0 T-GDi Petrol Engine (88 kW & 6 000 rpm) | Refined 1.5 l CRDi VGT Diesel Engine (85 kW & 4 000 rpm) | Rear Disc Brakes | Advance Kia Connect™ with Alexa Home to Car Connectivity | Sleek LED Fog Lamps | LED Ambient Sound Lighting | GT Line & X-Line Differentiated Body Kit | Exclusive Matte Graphite Exterior Color
Kia Service
Connected • Adaptive • Responsive • Engage
3 Years Unlimited km Warranty
Extended Warranty Up to 5 Years
My Convenience Plus Best-in-class Cost of Ownership^^
Scratch Care Program'
IoT Based Smart Services##
24x7 | 3 Years Nationwide RSA**
Book now
Call 1800 108 5000 | 093195 91407 | Visit www.kia.com | Kia Sonet | kiacare@kiaindia.net | Look for "Kia India" @
Scan to know more
Terms & Conditions Apply. *Ex-showroom price all India. The product & feature images shown in this ad are for representation purpose only. Features and specifications as shown may not be part of standard fitment and may vary. The colors shown are subject to availability and may not be available across all variants and may differ slightly from those shown in this ad. Segment is defined as vehicle with length between 3 990 mm - 3 999 mm and height - 1 570 mm. 'The tests of protection from virus & bacteria are conducted with a defined process, under particular circumstances in a controlled environment and the results may vary. #Available only with GTX+ and X-Line variants. Advanced Driver Assistance System (ADAS) is not a substitute for human eye and driver vigilance. It is an assistance feature that enhances driving experience and safety. Effectiveness of ADAS may vary based on actual situation and all objects around vehicle may not be detected. The driver shall remain responsible for safe, vigilant, and attentive driving. ™Kia Connect comes with 3 years free subscription. Amazon Alexa and smartwatch device are not standard car accessories & the customer needs to purchase from a third party. Kia Connect features may vary depending on the variant, device compatibility, software and network availability both in the vehicle and Alexa device. Kia Connect skill is only available in India and can be interacted with in English and Hindi. ^^Computed cumulatively with all benefits from comprehensive coverage. 'Program coverage includes 1 scratch repair free of cost in an ownership period of 12 month from date of sale, applicable for new Sonet retailed up to 30th April, 2024. ##IoT based workshops for live vehicle tracking for digital experience. **RSA coverage across India except Andaman & Nicobar Islands and Lakshadweep. The specifications and features may vary depending on models/ variants. Kia India Pvt. Ltd. (Formerly known as Kia Motors India Private Limited) reserves the right to make any changes with respect to the trims, colors, specifications, Kia Connect features and other details of any model as mentioned in this brochure or to discontinue any model without prior notice. For more details visit your local Kia dealership. Kia India Pvt. Ltd. (Formerly known as Kia Motors India Private Limited) urges you to follow traffic rules, these are meant to keep you safe on roads.
FOR INFORMATION CONTACT: TELANGANA: HYDERABAD: AUTOMOTIVE KIA, KONDAPUR, PH: 6309908117, NAGOLE, PH: 6309908118, CAR KIA, JUBILEE HILLS, PH: 7997858880, GACHIBOWLI: PH: 7799906846, MALIK KIA, KUKATPALLY, PH: 7399346666, KARIMNAGAR: MALIK KIA, PH: 7730911111, KHAMMAM: AUTOMOTIVE KIA, PH: 6309908189, MAHBUBNAGAR: AUTOMOTIVE KIA, PH: 9704111425, NALGONDA: AUTOMOTIVE KIA, PH: 6309908183, NIZAMABAD: SUNRISE KIA, PH: 7995944482, SECUNDERABAD: AUTOMOTIVE KIA, PH: 7995999146, WARANGAL: MALIK KIA, PH: 9703433333, ANDHRA PRADESH: ANANTAPUR: MGB KIA, PH: 8333929195, BHIMAVARAM: SIMHA KIA, PH: 8688836544, CUDDAPPAHA: HOSHI KIA, PH: 8688829739, GUNTUR: SIMHA KIA, PH: 8688836566, KAKINADA: KANTIPUDI KIA, PH: 7799740208, KURNOOL: MGB KIA, PH: 8500963906, NELLORE: HOSHI KIA, PH: 8688829718, RAJAHMUNDRY: KANTIPUDI KIA, PH: 7799740208, TIRUPATI: HOSHI KIA, PH: 8688829739, VIJAYAWADA: SIMHA KIA, PH: 8688836501, VISHAKHAPATNAM: LAKSHMI KIA, PH: 7997815777
INNOCEAN-001/24

‘మెరుపు’ తరంగాల మూలం...
మొదటిసారి చిక్కింది!

ఎఫ్‌ఆర్‌బీ. ఫాస్ట్ రేడియో బరస్ట్. మెరుపుల్లా అతి తక్కువ సమయం పాటు అలా కదలాడి ఇలా మాయమయ్యే రేడియో తరంగాలు. కానీ, కొద్దిసేపే అయినా అత్యంత శక్తిమంతమైన తమ ఉనికితో అంతరిక్ష శాస్త్రవేత్తలకు చేతి నిండా పని పెడుతుంటాయి. అంతరిక్షంలో నమోదయ్యే రేడియో తరంగాల్లో ఇవే అత్యంత శక్తిమంతమైనవి కూడా. అంతేకాదు, ఈ తరంగాల తాలూకు శక్తి అత్యంత అరుదుగా వెలుతురుగా కూడా పరివర్తనం చెందుతుంటుంది. అప్పుడు కొద్దిసేపు, అంటే కేవలం కొన్ని మిల్లీసెకన్ల పాటు ఏకంగా ఒక గెలాక్సీని తలదన్నే ప్రకాశంతో అలరిస్తాయివి! ఈ మార్మిక తరంగాలు అత్యంత సుదూరాల నుంచి ఉద్గారమవుతున్నాయన్నది మాత్రమే ఇప్పటిదాకా మనకు తెలిసిన సంగతి. వాటి మూలమేమిటో, ఎక్కడి నుంచి ఎలా వస్తున్నాయో తెలుసుకునేందుకు సైంటిస్టులు దశాబ్దాలుగా పట్టు వదలకుండా ప్రయత్నిస్తూనే ఉన్నారు.

- సాక్షి, నేషనల్ డెస్క్

హబుల్ టెలిస్కోప్

ఎఫ్‌ఆర్‌బీ20220610ఎ గా పేర్కొంటున్న తరంగాల ఉనికిని తాజాగా గుర్తించింది. ఇప్పటిదాకా గుర్తించిన ఈ తరహా తరంగాల్లో ఇవే అత్యంత శక్తిమంతమైనవని సైంటిస్టులు నిర్ధారించారు. వీటి మూలాన్ని కూడా హబుల్ అత్యంత కచ్చితత్వంతో గుర్తించగలగడం అసలు విశేషం! మనకు 250 కోట్ల కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న దాదాపు ఏడు గెలాక్సీలు ఏకమయ్యే క్రమంలో ఈ తరంగాలు వెలువడ్డట్టు హబుల్ తేల్చింది. అందుకే ఏదో ఒక గెలాక్సీ నుంచి వెలువడే ఎఫ్‌ఆర్‌బీలతో పోలిస్తే ఇవి అపారమైన శక్తికి కేంద్రంగా ఉన్నాయని సైంటిస్టులు నిర్ధారణకు వస్తున్నారు.



విశ్వాంతరాళంలో సుదూరాల నుంచి వెలువడే అపారమైన శక్తి తరంగాలివి. విశ్వం వయసు కేవలం 500 కోట్ల ఏళ్లున్న సమయంలో ఉనికిలో ఉన్న సంక్లిష్టమైన గెలాక్సీల నుంచి వెలువడ్డ తరంగాలు మనకు ఇప్పుడిలా అనుభవంలోకి వస్తున్నాయని సైంటిస్టులు తేల్చారు.

ఏమిటీ ఎఫ్‌ఆర్‌బీలు...?

వీటిని లోతుగా పరిశీలిస్తే కృష్ణబిలాలు, న్యూట్రాన్ స్టార్ల పుట్టుక వంటి కీలక అంతరిక్ష దృగ్విషయాలకు కారణాలు తెలిసే చాన్సుందని వారు చెబుతున్నారు. ఇలాంటి ఎఫ్‌ఆర్‌బీల పుట్టుకకు దారితీసే పరిస్థితులేమిటన్నది మాత్రం ఇప్పటికీ మిస్టరీగానే ఉంది. ఈ నేపథ్యంలో ఎఫ్‌ఆర్‌బీ20220610ఎ తరంగాల మూలం వెలుగులోకి రావడం కీలక పరిణామమని నాసా అంటోంది. పలు అంతరిక్ష రహస్యాల గుట్టు విప్పే ప్రయత్నాలకు ఇది మరింత ఊపునిస్తుందని చెబుతోంది.

‘ఇండియా’కు ఖర్గే సారథ్యం!

కూటమి చైర్‌పర్సన్‌గా నియమిద్దాం
- తాజా వర్చువల్ భేటీలో ప్రతిపాదన!
- భాగస్వామ్య పక్షాల్లో ఏకాభిప్రాయం?
- కన్వీనర్‌గా మరోసారి నితీశ్ పేరు
- ఆఫర్‌ను తోసిపుచ్చిన బిహార్ సీఎం!
- కాంగ్రెస్ నేతకే కట్టబెట్టాలని సూచన



న్యూఢిల్లీ/పట్నా/కోల్‌కతా/ముంబై: విపక్ష ‘ఇండియా’ కూటమి చైర్‌పర్సన్‌గా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేరు తెరపైకి వచ్చింది. శనివారం జరిగిన కూటమి వర్చువల్ భేటీలో ఈ విషయమై భాగస్వామ్య పక్షాల మధ్య ఏకాభిప్రాయం వ్యక్తమైనట్టు సమాచారం. మొత్తం 28 పక్షాల్లో తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ, శివసేన (ఉద్ధవ్) మినహా మిగతా పార్టీల నేతలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భేటీలో పాల్గొన్నారు. లోక్‌సభ ఎన్నికల సన్నద్ధత, సీట్ల సర్దుబాటుతో పాటు పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా కూటమి సారథిగా ఎవరుండాలన్నదీ చర్చకు వచ్చింది. ఖర్గే సారథ్యానికి నేతలంతా సమ్మతించినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కూటమి చైర్‌పర్సన్‌గా ఆయన నియామకం దాదాపుగా ఖరారైనట్టేనని, అధికారిక ప్రకటనే తరువాయి అని చెబుతున్నారు. ఇక కూటమి కన్వీనర్ పదవిని నితీశ్‌కు కట్టబెట్టాలన్న భావన వ్యక్తమైనట్టు తెలిసింది. తృణమూల్, సమాజ్‌వాదీలతో చర్చించాక దీనిపై తుది నిర్ణయానికి రావాలని నిర్ణయించారు. కానీ నితీశ్ ఆ పదవిపై ఆసక్తిగా లేరని, కాంగ్రెస్ నేతకే ఆ బాధ్యత కూడా అప్పగించాలని సూచించారని తెలుస్తోంది. విపక్ష కూటమిలో అంతర్గత పోరుకు ఈ పరిణామాలు తాజా నిదర్శనమంటూ బీజేపీ ఎద్దేవా చేయగా, కన్వీనర్‌తో సహా ఏ విషయంలోనూ కూటమిలో విభేదాల్లేవని ఎన్సీపీ అధ్యక్షుడు శరద్ పవార్ అన్నారు. భావి కార్యాచరణ ఖరారుకు త్వరలో సమావేశమై మరో దఫా చర్చించాలని కూటమి నేతలంతా నిర్ణయానికి వచ్చారు.

డీకే శుభాకాంక్షలు! : ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థి రేసులో చైర్‌పర్సన్, కన్వీనరే ముందుంటారని భావిస్తున్న నేపథ్యంలో ఆ పదవులు ఎవరికి దక్కుతాయన్న దానిపై భాగస్వామ్య పక్షాల్లో ఆసక్తి నెలకొంది. కూటమి తరఫున ప్రధాని అభ్యర్థిగా ఖర్గే పేరును తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ గత భేటీలోనే ప్రతిపాదించడం తెలిసిందే. కాంగ్రెస్ నేతను చైర్‌పర్సన్ చేసేందుకు జేడీ(యూ) అధ్యక్షుడు, బిహార్ సీఎం నితీశ్‌కుమార్ కూడా సుముఖంగానే ఉన్నట్టు పార్టీ ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్ ఝా తాజాగా తెలిపారు. ఆ పదవికి ఖర్గే పేరు ప్రతిపాదించడంపై నితీశ్ అసంతృప్తిగా ఉన్నారన్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. ఈ నేపథ్యంలో, చైర్‌పర్సన్‌గా ఖర్గే పేరుపై ఏకాభిప్రాయం వ్యక్తమైనట్టు వర్చువల్ భేటీ అనంతరం సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా వెల్లడించారు. కాంగ్రెస్ పాలిత కర్ణాటక ఉపముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ అయితే ఏకంగా ఖర్గే నియామకం జరిగిపోయిందని ప్రకటించేశారు! ‘‘ఖర్గే కర్ణాటకకే కాదు, దేశానికే గర్వకారణం’’ అంటూ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు! కన్వీనర్‌గా నితీశ్ పేరు ప్రతిపాదనకు వచ్చిందని పవార్ ధ్రువీకరించారు. కానీ, ‘‘కూటమికి కన్వీనర్ అవసరమే లేదు. అన్ని పార్టీల అధ్యక్షులతో టీమ్ ఏర్పాటు చేసుకుంటే సరిపోతుంది. నితీశ్‌దీ ఇదే అభిప్రాయం’’ అని ఆయన చెప్పుకొచ్చారు. తాజా భేటీలో కన్వీనర్‌గా నితీశ్ పేరు ప్రతిపాదనకు రావడం నిజమేనని ఝా కూడా ధ్రువీకరించారు. కన్వీనర్ విషయమై మమత, ఎస్పీ చీఫ్ అఖిలేశ్‌తో ఖర్గే చర్చిస్తున్నట్టు చెబుతున్నారు.

కాంగ్రెస్ పరిమితులు గుర్తెరగాలి: తృణమూల్

కూటమి ధర్మానికి కట్టుబడ్డామని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. అయితే కాంగ్రెస్ పార్టీ పశ్చిమ బెంగాల్‌లో ముందుగా తన పరిమితులేమిటో తెలుసుకుంటే మంచిదని హితవు పలికింది. రాష్ట్రం వరకు ఎన్డీఏపై లోక్‌సభ ఎన్నికల పోరుకు తామే సారథ్యం వహిస్తామని పునరుద్ఘాటించింది. పొత్తులో భాగంగా కాంగ్రెస్‌కు కేవలం 2 సీట్లే ఇస్తామని తృణమూల్ ఇప్పటికే పేర్కొనడం తెలిసిందే. కాదంటే మహా అయితే మరో 2 స్థానాల దాకా ఇచ్చే యోచనలో పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ ఉన్నట్టు చెబుతున్నారు. బెంగాల్లో 2001, 2011 అసెంబ్లీ ఎన్నికల్లో, 2009 లోక్‌సభ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌తో తృణమూల్ పొత్తు పెట్టుకుంది.

వర్చువల్ కూటమి, వర్చువల్ భేటీలు: బీజేపీ

న్యూఢిల్లీ: ఇండియా కూటమిపై బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా వ్యంగ్యాస్త్రాలు విసిరారు. క్షేత్రస్థాయిలో ఎక్కడా బలం లేని వర్చువల్ కూటమి వర్చువల్ సమావేశాల్లో బిజీగా ఉందంటూ ఎద్దేవా చేశారు. ‘‘అవి ఊహాత్మక కూటమే తప్ప వ్యూహాత్మక కూటమి కాదు. సొంత కుటుంబాలను, ఆస్తులను కాపాడుకోవడమనే ప్రధాన అజెండాగా విపక్షాలన్నీ మల్లగుల్లాలు పడుతున్నాయి. సోనియా, రాహుల్ సహా నేతలంతా అవినీతిలో పీకలదాకా కూరుకుపోయారు’’ అన్నారు.

నేటి నుంచి రాహుల్ యాత్ర



ఇంఫాల్: దేశ సమస్యలపై ప్రజా క్షేత్రంలో నిలదీసి, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ సారథ్యంలో రూపొందించిన భారత్ జోడో న్యాయ్ యాత్ర ఆదివారం ప్రారంభం కానుంది. జాతుల సంఘర్షణలతో రావణకాష్టంలా రగిలిపోయిన మణిపూర్ రాష్ట్రం నుంచి ఈ యాత్రను రాహుల్ గాంధీ మొదలుపెట్టనున్నారు. నిరుద్యోగిత, పెరిగిన ధరలు, సామాజిక న్యాయం సహా కీలక సమస్యలుసహా స్థానిక సమస్యలను ఆలకిస్తూ రాహుల్ ఈ యాత్రను ముందుకు తీసుకెళ్లనున్నారు. 15 రాష్ట్రాల్లోని 100 పార్లమెంట్ నియోజకవర్గాల మీదుగా ఈ యాత్ర సాగనుంది. పార్లమెంట్ వేదికగా ప్రజా సమస్యలను ప్రస్తావించే అవకాశం లేకుండా మూకుమ్మడిగా విపక్ష సభ్యులను సస్పెండ్ చేసినందుకే ఇలా ప్రజాక్షేత్రంలో సమస్యలను ఏకరవు పెడుతున్నట్లు కాంగ్రెస్ వ్యాఖ్యానించింది.

అటు ప్రాణప్రతిష్ట ఇటు ప్రజాసమస్యలు..

రాజ్యాంగం ప్రసాదించిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం సాధనే లక్ష్యంగా రాహుల్ యాత్ర కొనసాగుతుందని కాంగ్రెస్ ప్రకటించింది. ఇది రాజకీయ యాత్ర కాదని కాంగ్రెస్ వివరణ ఇచ్చింది. కానీ ఇటీవల ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ పేలవ ప్రదర్శన, పార్టీ భవితవ్యాన్ని నిర్ణయించే సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ యాత్ర పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకంగా మారింది. మణిపూర్‌లోని తౌబాల్ జిల్లాలోని కోంగ్‌జోమ్ గ్రామంలోని ఒక ప్రైవేట్ మైదానం నుంచి న్యాయ్‌యాత్ర మొదలవనుంది. రాహుల్ గాంధీతోపాటు కాంగ్రెస్ చీఫ్ ఖర్గే, పార్టీ ముఖ్యులు యాత్రలో పాల్గొంటారు. ఆయా రాష్ట్రాల్లో యాత్రలో పాల్గొనాల్సిందిగా విపక్ష ‘ఇండియా’ కూటమి నేతలనూ కాంగ్రెస్ ఆహ్వానించింది.

అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో..

6,713 కిలోమీటర్లపాటు సాగే యాత్ర ఎక్కువగా బస్సు యాత్రకాగా కొంతమేర పాదయాత్రగా ముందుకుసాగనుంది. 110 జిల్లాల్లోని 337 అసెంబ్లీ నియోజకవర్గాలను కలుపుతూ 67 రోజులపాటు యాత్ర చేపట్టనున్నారు. యాత్ర అత్యధికంగా 11 రోజులపాటు ఉత్తరప్రదేశ్‌లో కొనసాగనుంది. రాజకీయంగా కీలకమైన అమేథీ, రాయ్ బరేలీ, మోదీ నియోజకవర్గం వారణాసి గుండా యాత్ర ఉంటుంది.

సంగీత శిఖరం ప్రభా ఆత్రే అస్తమయం

పుణెలో తుది శ్వాస విడిచిన పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత



పుణె: శాస్త్రీయ సంగీతాన్ని విశ్వవ్యాప్తం చేసి ఖండాంతరాల్లో భారతీయ సంగీత కీర్తిని సమున్నత శిఖరాలకు చేర్చిన ప్రఖ్యాత గాయని, పద్మ విభూషణ్ గ్రహీత డాక్టర్ ప్రభా ఆత్రే కన్నుమూశారు. 92 ఏళ్ల ప్రభా శనివారం తెల్లవారుజామున పుణెలో నిద్రలోనే తుది శ్వాస విడిచారు. ‘‘తెల్లవారుజామున హృదయస్పందన ఆగిపోవడంతో హుటాహుటిన ఆస్పత్రికి తీసుకెళ్లాం. అప్పటికే మరణించినట్టు వైద్యులు ప్రకటించారు’’ అని సన్నిహితులు వెల్లడించారు. కుటుంబసభ్యులు విదేశాల నుంచి వచ్చాక మంగళవారం పుణెలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరుపుతామని మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే ప్రకటించారు.

ఇప్పటికీ సంగీత ప్రదర్శనలు

92 ఏళ్ల వయసులోనూ ప్రభ సంగీత ప్రదర్శనలు ఇస్తున్నారు. శనివారం కూడా ఆమె ముంబైలో స్వరప్రభ కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంది. ఈలోపే విషాదం చోటుచేసుకుంది. మంగళవారమే ఉస్తాద్ రషీద్ ఖాన్ మరణించడం తెలిసిందే. వారంలోపే భారతీయ సంగీత ప్రపంచం ఇద్దరు దిగ్గజాలను కోల్పోయింది. ప్రభా మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర సంతాపం వ్యక్తంచేశారు. ఆమె జీవితం అంకితభావం, అపూర్వ ప్రతిభల అద్భుత మేళవింపని కొనియాడారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి

1932 సెప్టెంబర్ 13వ తేదీన ఆమె జన్మించారు. తన ఏడు దశాబ్దాల సంగీత జీవితంలో ఎన్నెన్నో మరుపురాని సంగీత ప్రదర్శనలు ఇచ్చారు. హిందుస్తానీ సంగీతంలో కిరానా ఘరానాకు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావడంలో ఈమె కీలక పాత్ర పోషించారు. ఖయాల్, తరానా, ఠుమ్రి, దాద్ర, గజల్, భజన్ ఇలా శాస్త్రీయ సంగీతంలోని భిన్న సంప్రదాయాలను అలవోకగా పాడి లక్షలాది ఆహూతులను మెప్పించారు. గురు–శిష్య పరంపరను కొనసాగిస్తూ స్వరమయి గురుకుల్‌ను పుణెలో నెలకొల్పి విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈమె దగ్గర శిష్యరికం చేసిన వారెందరో సంగీతరంగంలో ప్రముఖులుగా పేరు,ప్రతిష్టలు సంపాదించారు. కథక్ నృత్యంలోనూ ప్రావీణ్యం ఉండటంతో తొలినాళ్లలో మరాఠీ నాటకాల్లో ప్రేక్షకులను మెప్పించారు. సంగీత వాగ్గేయకారిణిగానే కాదు విద్యావేత్తగా, పరిశోధకురాలిగా, సంగీత దర్శకురాలిగా, రచయితగా పేరు సంపాదించారు. గతంలో రాంచీలోని ఆలిండియా రేడియోలో అసిస్టెంట్ ప్రొడ్యూసర్‌గానూ పనిచేశారు. సైన్స్, లా గ్రాడ్యుయేట్ అయిన ఈమె తర్వాత మ్యూజిక్‌లో డాక్టరేట్ సాధించారు. సంగీత దిగ్గజంగా కొనసాగుతూనే 1980–92కాలంలో ముంబైలోని ఎస్ఎన్‌డీటీ యూనివర్సిటీలో మ్యూజిక్ డిపార్ట్‌మెంట్ హెడ్‌గా సేవలందించారు. భిన్న సంగీత సంప్రదాయాలను నేర్చుకునేలా విద్యార్థులను ప్రోత్సహించారు. ఎన్నో పుస్తకాలు రాశారు. ఎలాంగ్ ది పాథ్ ఆఫ్ మ్యూజిక్ అనే స్వీయచరిత్ర పుస్తకం రచించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి 1990లో పద్మ శ్రీ, 2002లో పద్మభూషణ్, 2022లో పద్మవిభూషణ్ పురస్కారాలను అందుకున్నారు. గత ఏడాది డిసెంబర్ 25న అటల్ సంస్కృతి అవార్డ్‌తో ఆమెను సత్కరించారు.

తైవాన్ అధ్యక్ష పీఠంపై
జాతీయవాది

కొత్త అధ్యక్షునిగా లై చింగ్ టె
హ్యాట్రిక్ కొట్టిన అధికార డీపీపీ
చైనాతో పెచ్చరిల్లనున్న ఉద్రిక్తతలు!



శనివారం విజయానంతరం నూతన అధ్యక్షుడు లై చింగ్ టె, ఉపాధ్యక్షురాలు సియావో బి- ఖిమ్ అభివాదం

తైపీ: చైనాతో విభేదాలు తారస్థాయికి చేరిన వేళ స్వయం పాలిత తైవాన్‌లో శనివారం జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. చైనాను తీవ్రంగా వ్యతిరేకించే అధికార డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ వరుసగా మూడోసారి విజయం సాధించింది. కరడుగట్టిన జాతీయవాదిగా పేరొందిన డీపీపీ అభ్యర్థి లై చింగ్ టె నూతన అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. శనివారం ఉదయం నుంచి సాయంత్రం దాకా దేశవ్యాప్తంగా పోలింగ్ జరిగింది. అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టారు. ప్రస్తుతంఉపాధ్యక్షుడైన లై 40 శాతానికి పైగా ఓట్లతో విజయం సాధించారు. ప్రత్యర్థులైన చైనా అనుకూల ప్రధాన విపక్షమైన కొమింటాంగ్ (కేఎంటీ) పార్టీ అభ్యర్థి హో యు ఈ 33 శాతం ఓట్లతో ఓటమి చవిచూశారు. మరో విపక్షం తైవాన్ పీపుల్స్ పార్టీ అభ్యర్థి కో వెన్ జెకు 26 శాతం ఓట్లు దక్కాయి. ఎనిమిదేళ్లుగా అధ్యక్షురాలుగా కొనసాగుతున్న త్సై ఇంగ్ వెన్ చైనా పట్ల అనుసరించిన దూకుడైన విధానాలను లై మరింత ముందుకు తీసుకు వెళ్తారని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో తైవాన్ ద్వీపం చుట్టూ ఉద్రిక్తతలు మరింత పెచ్చరిల్లడం ఖాయంగా కనిపిస్తోంది. దాంతోపాటే తైవాన్‌కు దన్నుగా నిలుస్తున్న అమెరికాతోనూ చైనా విభేదాలు తీవ్రతరమయ్యేలా కనిపిస్తున్నాయి. తైవాన్‌కు ఆయుధాల సరఫరాతో పాటు అన్నివిధాలా అమెరికా సహకరిస్తుండటం తెలిసిందే.

పార్లమెంటులో చుక్కెదురు

తైవాన్ అధ్యక్ష ఎన్నికల్లో ఓ పార్టీ వరుసగా మూడుసార్లు నెగ్గడం ఇదే తొలిసారి. కానీ అధ్యక్ష పదవితో పాటే తైవాన్ పార్లమెంటుకు కూడా జరిగిన ఎన్నికల్లో మాత్రం అధికార డీపీపీ ఓటమి చవిచూసింది! 113 స్థానాలకు గాను 51 సీట్లతో సరిపెట్టుకుంది. విపక్ష కేఎంటీ 52, టీపీపీ 8 సీట్లలో నెగ్గాయి. పార్లమెంటులో మెజారిటీ సాధనకు ఆ రెండు పార్టీలూ చేతులు కలిపే అవకాశాలున్నాయి. అధ్యక్ష పీఠంపై చైనా వ్యతిరేక డీపీపీ కొనసాగనుండగా పార్లమెంటుపై మాత్రం చైనా అనుకూల కేఎంటీ కూటమికి ఆధిపత్యం దక్కేలా ఉండటం ఆసక్తికరంగా మారింది.

స్వతంత్ర పిపాసి

64 ఏళ్ల లై చింగ్ టె స్వతంత్ర పిపాసిగా, ప్రస్తుత అధ్యక్షురాలు వెన్‌ను మించిన జాతీయవాదిగా పేరొందారు. తైవాన్ స్వతంత్ర దేశమని, ఈ విషయంలో చైనాతో ఎలాంటి చర్చలకూ ఆస్కారం లేదని ఆయన చాలా ఏళ్లుగా వాదిస్తున్నారు. చైనా కూడా లైని విపరీతంగా ద్వేషిస్తుంది. ఆయనను ఎన్నుకుంటే తీవ్ర చర్యలు తప్పవని పోలింగ్ వేళ తైవాన్ ప్రజలను నేరుగానే హెచ్చరించింది. తైవాన్‌తో యుద్ధమా, శాంతా అన్నది వారి తీర్పును బట్టే ఉంటుందని పేర్కొంది. కానీ ప్రజలు తమ తీర్పు ద్వారా ఆ హెచ్చరికలను బేఖాతరు చేశారు. ఈ నేపథ్యంలో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ప్రతిస్పందన ఎలా ఉంటుందో చూడాలి. డ్రాగన్ దేశం గత 40 ఏళ్లలో తొలిసారిగా ఆర్థిక మాంద్య పరిస్థితులను ఎదుర్కొంటోంది. ప్రజల కొనుగోలు శక్తి శరవేగంగా క్షీణిస్తోంది. దాంతో జిన్‌పింగ్ ప్రతిష్ట నానాటికీ మసకబారుతోంది. ఈ నేపథ్యంలో చైనీయుల మనసు గెలుచుకునేందుకు తైవాన్‌పై ఆయన దూకుడు పెంచే ఆస్కారం లేకపోలేదని భావిస్తున్నారు. బలప్రయోగం ద్వారా దాన్ని విలీనం చేసుకునే ప్రయత్నించినా ఆశ్చర్యం లేదని పాశ్చాత్య రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇటు తైవాన్‌లోనూ ఆర్థికాభివృద్ధి బాగా నెమ్మదించింది. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం బాగా పెరుగుతున్నాయి. ఇంటా బయటా ఎదురవుతున్న ఈ పెను సమస్యలను కొత్త అధ్యక్షుడు ఎలా ఎదుర్కొంటారన్నది ఆసక్తికరం.

తైవాన్ అధ్యక్ష ఫలితాలు

అభ్యర్థి	ఓట్లు	ఓట్ల శాతం
లై చింగ్ టె	55,86,019	40.05
హూ యూ ఈ	46,71,021	33.49
కో వెన్ జె	36,90,466	26.46

పార్లమెంటు ఫలితాలు (మొత్తం స్థానాలు 113)

పార్టీ	2024	2020
డీపీపీ	51	62
కేఎంటీ	52	37
టీపీపీ	8	5
ఇతరులు	2	9

కేజ్రీవాల్‌కు మళ్లీ ఈడీ నోటీసులు

న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం విధానంలో అవినీతి కేసులో తమ ముందు హాజరుకావాలని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) మరోసారి సమన్లు జారీచేసింది. ఈ కేసులో ఈయనకు ఈడీ సమన్లు ఇవ్వడం గత మూడునెలల్లో ఇది నాలుగోసారి. గతంలో మూడుసార్లు ఇచ్చిన సమన్లను ఆయన బేఖాతరుచేశారు. ఈడీ ఆఫీస్‌కు హాజరుకాలేదు. దీంతో జనవరి 18న హాజరవ్వాలని తాజాగా సమన్లు ఇచ్చింది. రాజ్యసభ ఎన్నికలు, గణతంత్రదినోత్సవ ఏర్పాట్లలో బిజీగా ఉన్నందున జనవరి మూడున తాను హాజరుకాలేనని ఆయన ఈడీకి లేఖ రాశారు. సమన్ల వెనుక దురుద్దేశం ఉందని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ఒత్తిడితో తన అరెస్ట్‌కు కుట్ర పన్నారని ఈడీకి రాసిన లేఖలో కేజ్రీవాల్ ఆరోపించడం తెల్సిందే.

ఎన్నికల్లో పోటీ చేయను: దేవెగౌడ

బెంగళూరు: వయో భారం దృష్ట్యా వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తాను పోటీ చేయబోనని మాజీ ప్రధాని, జేడీఎస్ చీఫ్ హెచ్‌డీ దేవెగౌడ(90) వెల్లడించారు. తమ పార్టీ అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొంటానని అన్నారు. ‘నేను ఎన్నికల్లో పోటీ చేయను. నాకిప్పుడు 90 ఏళ్లు. నేను మాట్లాడగలను. జ్ఞాపకశక్తి కూడా ఉంది. మా పార్టీకి ఏ సీటు కేటాయించినా, అవసరమైన పక్షంలో వెళ్లి ప్రచారం చేస్తా’అని ఆయన మీడియాతో అన్నారు. తన కుమారుడు, జేడీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు హెచ్‌డీ కుమారస్వామి లోక్‌సభ ఎన్నికల్లో పాల్గొనే విషయమై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎలా చెబితే అలా నడుచుకుంటామని చెప్పారు.

గణతంత్ర వేడుకల్లో ‘మన’ ఆయుధ సంపత్తి

సాక్షి, న్యూఢిల్లీ: వచ్చే 26న జరగనున్న 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్‌లో మేడ్ ఇన్ ఇండియా ఆయుధ సంపత్తి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ రూపొందించిన మొట్టమొదటి స్వదేశీ మల్టీ రోల్ కంబాట్ హెలికాప్టర్ ఎల్‌సీహెచ్ ప్రచండ విశేషంగా ఆకట్టుకోనుంది. పినాక మల్టీ బ్యారెల్ రాకెట్ లాంచర్, యాంటీ ట్యాంక్ మిస్సైల్ నాగ్ వంటి వాటిని కూడా ప్రదర్శనకు సిద్ధం చేశారు. నింగి, నేలపై భీకర దాడులు చేయగల సామర్థ్యం ఎల్‌సిహెచ్ ప్రచండ హెలికాప్టర్ సొంతం.. ఆధునిక స్టెల్త్ టెక్నాలజీని కలిగి ఉండడమే కాకుండా, రాత్రిపూట దాడి చేయగలగడం ఈ హెలికాప్టర్ ప్రత్యేకత. దీనికి ఆధునిక నావిగేషన్ సిస్టమ్స్, ఎయిర్–టు–ఎయిర్ క్షిపణులను అమర్చారు.

22న హిందూ ఉద్యోగులకు ‘కాస్త’ సెలవు
ప్రకటించిన మారిషస్ ప్రధాని ప్రవింద్ కుమార్

పోర్ట్ లూయిస్: జనవరి 22వ తేదీన అయోధ్యలో రామ మందిరం ప్రారంభ వేడుకను పురస్కరించుకుని మారిషస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు ప్రకటించింది. హిందూ మతానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు 22వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుంచి రెండు గంటలపాటు పూజలు చేసుకునేందుకు ప్రత్యేకంగా సెలవును కల్పించింది. ఈ మేరకు కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు మారిషస్ ప్రధానమంత్రి ప్రవింద్ కుమార్ జగన్నాథ్ శుక్రవారం ప్రకటించారు.

అతిథులకు రామాలయం ‘మట్టి’

లక్నో: జనవరి 22వ తేదీన రామాలయ ప్రారంభ కార్యక్రమానికి హాజరయ్యే అతిథులందరికీ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక బహుమతులను అందజేయనుంది. కార్యక్రమానికి ఆహ్వానించిన 11 వేల మంది అతిథులకు రామాలయ నిర్మాణ పునాదుల కోసం తవ్విన మట్టి ‘రామ్‌రాజ్’ని బహుమతిగా అందజేస్తామని తెలిపింది. ఈ మట్టిని తమ ఇళ్లలో ఉంచుకోవడం ఒక భాగ్యమని, పవిత్రమైన ఈ బహుమతిని మొక్కలకు ఉపయోగించుకోవచ్చని పేర్కొంది.

‘ప్రాణ ప్రతిష్ఠ’ను రాష్ట్రపతి నిర్వహించాలి
శివసేన(యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే డిమాండ్

ముంబై: అయోధ్య రామాలయంలో ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మువే నిర్వహించాలని శివసేన(యూబీటీ)చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం దేశ ప్రతిష్ఠకు, జాతి గౌరవానికి సంబంధించినదని పేర్కొన్నారు. గుజరాత్‌లోని సోమనాథ్ ఆలయాన్ని పునరుద్ధరించాక, అధికార కార్యక్రమాన్ని రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ నిర్వహించినట్లు గుర్తు చేశారు. ఇలా ఉండగా, రామాలయ ప్రారంభ కార్యక్రమానికి రావాల్సిందిగా రామాలయ ట్రస్ట్ ప్రతినిధి వర్గం రాష్ట్రపతి ముర్మును శుక్రవారం ఆహ్వానించింది.

మమ్మల్ని ఎవరూ వేధించలేరు
మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు వ్యాఖ్యలు

మాలె: తమను వేధించే హక్కు ఏ దేశానికీ లేదని మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు వ్యాఖ్యానించారు. ‘మా దేశం చిన్నదే కావచ్చు. అంతమాత్రాన, మమ్మల్ని వేధించేందుకు లైసెన్సు ఇచ్చినట్టు కాదు’అని శనివారం జరిగిన మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ప్రధాని మోదీ లక్షద్వీప్ పర్యటనపై మాల్దీవుల ముగ్గురు మంత్రుల అనుచిత వ్యాఖ్యలతో రెండు దేశాల మధ్య విభేదాలు తలెత్తిన విషయం తెలిసిందే. భారత్ తీవ్ర నిరసన తెలపడంతో అక్కడి ప్రభుత్వం ముగ్గురు మంత్రులను సస్పెండ్ చేసింది. ఈ సమయంలోనే ముయిజ్జు చైనాలో ఐదు రోజుల పర్యటనను ముగించుకుని శనివారం స్వదేశం చేరుకున్నారు.

పీవోకేలో యూకే రాయబారా?: భారత్

న్యూఢిల్లీ: పాకిస్తాన్‌లోని యూకే హైకమిషనర్ పాక్ ఆక్రమిత కశ్మీర్(పీవోకే)లో పర్యటించడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. భారత్ సార్వభౌమత్వాన్ని, ప్రాంతీయ సమగ్రతకు భంగం కలిగించడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని భారత విదేశాంగ శాఖ పేర్కొంది. ‘‘జనవరి 10వ తేదీన ఇస్లామాబాద్‌లోని బ్రిటిష్ హైకమిషనర్, యూకే విదేశాంగ శాఖకు చెందిన మరో అధికారి పీవోకేలో పర్యటించడంపై భారత్ తీవ్ర అభ్యంతరం తెలిపింది’’ అని ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఉల్లంఘనపై విదేశాంగ శాఖ కార్యదర్శి భారత్‌లోని బ్రిటిష్ కమిషనర్‌కు తీవ్ర నిరసన తెలిపినట్లు వెల్లడించింది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌లు ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని నేస్పష్టం చేసింది.

హౌతీల స్థావరాలపై అమెరికా మళ్లీ దాడి

వాషింగ్టన్: యెమన్‌లోని హౌతీ తిరుగుబాటు దారుల ఆధీనంలో ఉన్న ప్రాంతాలపై అమెరికా సైన్యం శనివారం మరోసారి వైమానిక దాడులు చేసింది. రాజధాని సనాలో భారీ పేలుడు శబ్దం వినిపించినట్లు అసోసియేటెడ్ ప్రెస్ ధ్రువీకరించింది. శుక్రవారం యెమన్‌లోని 28 ప్రాంతాల్లోని 60 లక్ష్యాలపై అమెరికా, బ్రిటన్‌లు యుద్ధ విమానాలు, క్షిపణులతో దాడులు జరిపిన విషయం తెలిసిందే. యెమన్‌లో హౌతీల ఆధీనంలో పనిచేస్తున్న రాడార్ కేంద్రం ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలకు ప్రమాదకరంగా ఉందని, దానిని కూడా ధ్వంసం చేస్తామని అమెరికా సైనికాధికారి ఒకరు చెప్పారు. ఈ దాడుల నేపథ్యంలో హౌతీలు ప్రతీకార దాడులకు దిగే ప్రమాదమున్నందున ఎర్ర సముద్రంలో జాగ్రత్తగా ఉండాలని వాణిజ్య నౌకలకు అమెరికా హెచ్చరికలు జారీ చేసింది. గాజాపై ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా ఎర్ర సముద్రంలో ప్రయాణించే వాణిజ్య నౌకలపై డ్రోన్లు, క్షిపణులతో హౌతీలు దాడులకు దిగటాన్ని అమెరికా తీవ్రంగా పరిగణిస్తున్న విషయం తెలిసిందే.

జెసిండా పెళ్లి కూతురాయెనే...!
ఎంగేజ్‌మెంట్ అయిన ఐదేళ్లకు పెళ్లాడిన న్యూజిలాండ్ మాజీ పీఎం



వెల్లింగ్టన్: న్యూజిలాండ్ మాజీ ప్రధాని జెసిండా ఆర్డెర్న్ (43) ఎట్టకేలకు పెళ్లి చేసుకున్నారు. సహచరుడు క్లార్క్ గేఫోర్డ్(47)తో ఐదేళ్ల క్రితమే ఎంగేజ్‌మెంట్ అయినా కరోనా వల్ల పెళ్లి వాయిదా పడుతూ వచ్చింది. శనివారం ఇరు కుటుంబాలు, మిత్రులు, మాజీ ప్రధాని హిప్కిన్స్ తదితరుల సమక్షంలో ఈ జంట ఒక్కటైంది. జెసిండా, క్లార్క్ 2014 నుంచి సహజీవనం చేస్తున్నారు. ఆమె 2017లో 37 ఏళ్ల వయస్సులో ప్రధాని అయ్యారు. 2018లో తల్లయ్యారు. బిడ్డతోనే న్యూయార్క్‌లో ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశానికి హాజరయ్యారు. 2023లో ప్రధానిగా అర్ధంతరంగా వైదొలగి, హార్వర్డ్ యూనివర్సిటీలో చేరి ఆశ్చర్యపరిచారు.

సాక్షి హైదరాబాద్

7

ఆదివారం । 14 । జనవరి । 2024













పద పదవే గాలిపటమా..



పట్నం శోభిల్లే.. పండగ విలసిల్లే..

కైట్ & స్వీట్



తీపి సంబురం

- పరేడ్ గ్రౌండ్స్‌లో స్వీట్స్, కైట్ ఫెస్టివల్ మరూ
- మిఠాయిల ఘుమఘుమలు
- పతంగుల విన్యాసాలు
- 15 దేశాలు, వివిధ రాష్ట్రాలకు చెందిన వెరైటీ స్వీట్లు
- గృహిణులు ఏర్పాటు చేసినవే ఎక్కువ







సాక్షి, సిటీబ్యూరో: భాగ్యనగరం మరోసారి విభిన్న సంస్కృతులను సమున్నతంగా ఆవిష్కరించింది. దేశ, విదేశాలకు చెందిన వివిధ రకాల మిఠాయిలు, వైవిధ్యభరితమైన పతంగుల విన్యాసాలతో కనువిందు చేసింది. శనివారం సాంస్కృతిక, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో అంతర్జాతీయ స్వీట్స్ అండ్ కైట్స్ ఫెస్టివల్ ప్రారంభమైంది. సోమవారం వరకు ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ సందర్భంగా వివిధ దేశాలు, వివిధ రాష్ట్రాలకు చెందిన స్టాళ్లలో విభిన్న రకాల స్వీట్లు సందర్శకుల నోరూరిస్తున్నాయి. నగరంలోని ప్రముఖ మిఠాయి దుకాణాలతో పాటు వివిధ రాష్ట్రాలు, 15 దేశాలకు చెందిన స్వీట్లను ప్రదర్శనకు పెట్టారు. సుమధురమైన మిఠాయిల పరిమళాలతో పరేడ్ గ్రౌండ్ గుబాళిస్తోంది.

ఎన్ని రకాలో...

ఇక్కడ మొత్తం 725 స్టాళ్లను ఏర్పాటు చేశారు. తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన సుమారు 400 మంది గృహిణులు ఇళ్లలో తయారు చేసిన రకరకాల స్వీట్లతో వచ్చారు. 42 రకాల లడ్డూలు, 26 రకాల హల్వాలు, 24 రకాల పాయసం, ఖీర్, సుమారు 250 రకాల డ్రైస్వీట్స్, మరో 60 రకాల పానకాలు, మరో 125 రకాల ద్రవరూపంలో ఉన్న మిఠాయిలతో ప్రదర్శన కొలువుదీరింది.

అయ్యారే.. విదేశీ రుచులు..

అర్జెంటీనా, పాలస్తీనా, ఇరాన్, ఇథియోపియా, కజికిస్తాన్ తదితర దేశాలకు చెందిన స్వీట్లు ఉన్నాయి. అఫ్గానిస్తాన్‌కు చెందిన ఖత్లామా, ఖజోర్, కోలాఖాజీ తదితర వెరైటీలు, బ్రెజిల్ నుంచి చీజ్ కేక్, పుడియం, కురల్ డి మిహో, బ్రిగాడిరియో, బొలో డి పుదా, పకోక్కా, మాస్ డి మొరాంగో వంటి వెరైటీ స్వీట్లను ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. ఇథియోపియా నుంచి దాబో కోలో, రుచికరమైన బ్లాక్‌కాఫీ, టర్కీకి చెందిన సెకెరేర్, కల్బుర్బాస్కి, గాన్జియోనా, సుజోన్గ్వా వంటి అనేక రకాల వెరైటీలు కొలువుదీరాయి. జర్మనీ, ఫ్రాన్స్, తుర్కుమెనిస్తాన్ తదితర దేశాలకు చెందిన మరి కొన్ని స్టాళ్లు కూడా ఉన్నాయి.

భారతీయ మిఠాయిలలో..

కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమబెంగాల్, గోవా, మధ్యప్రదేశ్, హరియాణా తదితర రాష్ట్రాలకు చెందిన స్వీట్లు ప్రదర్శనకు తరలి వచ్చాయి. సుఖిన్ లడ్డు, మోహన్ లడ్డు, కాయి హోలిగ్, గిల్గొంచి, మైసూర్ పాక్, బెల్లాన్ కుందా, బాదంపూరి, తంబిట్టు వంటి కర్ణాటక స్వీట్లు, పైనాపిల్ పూడింగ్, కువైపిటా బర్ఫీ, పెనోరి, పానక్, మెంతె పాయసం, రవ్వ లడ్డు, సుర్నాలి, సోయ్ ఉబ్బతి, కుల్ఫీ ఫాలూద్, ఫీయార్, తోషా, మీటీ బూందీ, మజూన్, తిల్‌జీ లాయ్, తైరీ, లోలో వంటి రకరకాల స్వీట్లు ఉన్నాయి.

పతంగుల జోష్..

వివిధ దేశాలకు చెందిన రంగురంగుల, వైవిధ్యభరితమైన పతంగులు పరేడ్‌గ్రౌండ్స్ వేదికగా వినువీధుల్లో కనువిందు చేశాయి. ఇండోనేషియా, స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా, శ్రీలంక, కెనడా, కాంబోడియా, థాయ్‌లాండ్ దక్షిణ కొరియా, మలేసియా, వియత్నాం, ఇటలీ తదితర 16 దేశాలకు చెందిన సుమారు 40 మంది కైట్ ప్లేయర్స్, దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన మరో 50 మంది ఆటగాళ్లు పతంగులను ఎగురవేసేందుకు తరలి వచ్చారు.

ప్రపంచ స్థాయిలో ఉంది
: మాథ్యూ, ఫ్రాన్స్

హైదరాబాద్ కైట్ ఫెస్టివల్ ప్రపంచ స్థాయి వేడుకలకు ఏమాత్రం తక్కువగా లేదు. కొన్నేళ్లుగా ఇక్కడికి రావాలని ప్రయత్నించినా కుదరలేదు. తొలిసారిగా ఈ వేడుకలకు హాజరయ్యాను.

ఇక్కడికి రావడం మూడోసారి
: గుల్‌హెర్మ్, ఇటలీ

ఇండియాలో కైట్ ఫెస్టివల్స్ కొన్నేళ్లుగా హాజరవుతున్నా. గతంలో అహ్మదాబాద్, గోవా తదితర ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకలకు హాజరయ్యా. హైదరాబాద్‌లో కైట్ ఫెస్టివల్‌కు రావడం ఇది మూడో సారి.

నాలుగేళ్లు మిస్సయ్యాం
: కెయిత్ మౌల్డ్, సౌత్ ఆఫ్రికా

ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో జరిగే కైట్ ఫెస్టివల్స్‌కు హాజరవుతూ ఉంటా. రష్యా, స్పెయిన్, థాయిలాండ్, ఇండోనేషియా, కువైట్ తదితర దేశాల్లో కైట్ ఫెస్టివల్స్‌కు హాజరవుతున్నా.



సిటీలో పండగ కాంతులు

భోగి భాగ్యం!



భోగి భాగ్యాలు అరుదెంచాయి. సంక్రాంతి సంబరాలు ముంగిటికొచ్చాయి. కనుమ ఘడియలు.. నను కనుమా అంటున్నాయి. నగరం పండగ శోభను సంతరించుకుంది. ఆనందాల హరివిల్లును తలపిస్తోంది. పర్వదిన పరవళ్లను ఇనుమడిస్తోంది. సంక్రాంతి సందడిని ద్విగుణీకృతం చేస్తోంది. ఇప్పటికే సిటీ పల్లె'టూరు'కు వెళ్లగా.. ఇక్కడున్నవాళ్లు ఉత్సవాలను ఉత్సాహంగా జరుపుకొనేందుకు సిద్ధమయ్యారు. ఆదివారం భోగి మంటలు వేసుకుని.. ఆ తర్వాత భోగి పండ్లతో స్నానాలు చేయనున్నారు. సోమవారం సంక్రాంతికి స్వాగతం పలకనున్నారు. ఇంటింటా పిండి వంటలు ఘుమఘుమలాడనున్నాయి. ముంగిళ్లన్నీ ముత్యాల ముగ్గులు, గొబ్బిళ్లతో కళకళలాడనున్నాయి. గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకోనున్నాయి. కొత్త అల్లుళ్లు అత్తారిళ్లలో సందడి చేయనున్నారు. ఈ క్రమంలో శనివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో సంక్రాంతి సంబురాలు ప్రారంభమయ్యాయి. హరిదాసులు, బుడబుక్కలు, జంగమదేవరలు, కొమ్మదాసరులు, సోదమ్మ, పిట్టల దొరలతో శిల్పారామం కళకళలాడింది. కొత్తందాన్ని సంతరించుకుంది. సందర్శకులు సందడి చేశారు. సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

పల్లెకు చలో

సాక్షి, సిటీబ్యూరో: నగరం పల్లె బాట పట్టింది. సంక్రాంతికి సొంతూరు వెళ్లింది. రెండు రోజులుగా బస్సులు, రైళ్లలో ప్రయాణికుల రద్దీ పోటెత్తింది. శనివారం సైతం బస్టేషన్లు, రైల్వేస్టేషన్లు ప్రయాణికులతో కిటకిటలాడాయి. ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినప్పటికీ రిజర్వేషన్ బోగీల్లో బెర్తులు లభించకపోవడంతో ప్రయాణికులు సాధారణ బోగీల్లో కిక్కిరిసి బయలుదేరారు. 75 మంది కూర్చొని వెళ్లేందుకు అనుకూలంగా ఉండే బోగీలు ప్రయాణికులతో నిండిపోయాయి. హైదరాబాద్ నుంచి విజయవాడ, విశాఖ, కాకినాడ, తిరుపతి, కర్నూలు, బెంగళూరు, చెన్నై, పట్నా తదితర ప్రాంతాలకు వెళ్లే రైళ్లన్నీ ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి.

సొంత వాహనాల్లోనూ..

మరోవైపు ఆర్టీసీ, ప్రైవేట్ బస్సుల్లోనూ నగరవాసులు పెద్ద ఎత్తున బయలుదేరారు. మహాత్మాగాంధీ, జూబ్లీ, దిల్‌సుఖ్‌నగర్ తదితర బస్‌స్టేషన్లు, కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు, అమీర్‌పేట్, లక్డీకాపూల్, కోఠి, ఎల్‌బీనగర్, హయత్‌నగర్, ఈసీఐఎల్, ఉప్పల్ కూడళ్లు ప్రయాణికులతో సందడిగా మారాయి. గత నాలుగైదు రోజులుగా సుమారు 25 లక్షల మందికి పైగా నగర వాసులు సొంత ఊళ్లకు వెళ్లినట్లు అంచనా. మరో రెండు రోజుల పాటు ప్రయాణికుల రద్దీ కొనసాగే అవకాశం ఉంది. తెలంగాణ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు బైక్‌లపై తరలివెళ్లారు. దీంతో బస్సులు, కార్లు వంటి వాటితో పాటు బైక్‌లు కూడా ఊళ్లకు పరుగులు తీశాయి. రద్దీ కారణంగా హన్మకొండ, విజయవాడ, కరీంనగర్ తదితర హైవేల టోల్‌గేట్‌ల వద్ద వాహనాలు గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వచ్చింది. ఔటర్‌పైన కూడా వాహనాల రద్దీ అనూహ్యంగా పెరిగింది.

భారీగా ప్రైవేట్ దోపిడీ..

సంక్రాంతి సందర్భంగా ఆర్టీసీ సుమారు 4,420 ప్రత్యేక బస్సులను నడిపేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. దక్షిణమధ్య రైల్వే రెగ్యులర్‌గా నడిచే 80 ఎక్స్‌ప్రెస్ రైళ్లు, మరో 100 ప్యాసింజర్ రైళ్లతో పాటు విశాఖ, కాకినాడ, తిరుపతి, నర్సాపూర్, తదితర ప్రాంతాలకు రద్దీకనుగుణంగా అదనపు రైళ్లను ఏర్పాటు చేసింది. అయినప్పటికీ ప్రైవేట్ బస్సులు, క్యాబ్‌లు వంటి వాహనాల దోపిడీ యథావిధిగా సాగింది. సాధారణ రోజుల్లో తీసుకొనే చార్జీలకు రెండింతలు వసూలు చేశారు. ఆర్టీసీ అదనంగా బస్సులను ఏర్పాటు చేసినప్పటికీ ఏపీలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే బస్సుల సంఖ్య తక్కువగానే ఉండడంతో నగరవాసులు ప్రైవేట్ బస్సులపై ఆధారపడాల్సి వచ్చింది. వైజాగ్, అమలాపురం, కాకినాడ వంటి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల్లో రూ.950 నుంచి రూ.2000 వరకు వసూలు చేసినట్లు ప్రయాణికులు విస్మయం వ్యక్తం చేశారు. ప్రయాణికుల డిమాండ్, రద్దీ మేరకు చార్జీలు పెరిగాయి. మరోవైపు ఒక ట్రావెల్స్ విధించే చార్జీలకు, మరో ట్రావెల్స్ విధించే చార్జీలకు పొంతన లేకుండాపోయింది. మినీబస్సులు, మ్యాక్సీక్యాబ్‌లు, కార్లు సైతం అదేబాటలో నడిచాయి.

మాదాపూర్‌లోని శిల్పారామంలో..













బంజారాహిల్స్‌లో పండగ సరుకుల కొనుగోళ్లు..

కైట్ ఫెస్టివల్‌లో పాల్గొన్న విదేశీయులు



కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌లో రుచులను ఆరగిస్తున్న మహిళలు



వాహన దొంగలు దొరికారు!

- ట్రాక్టర్ ట్రాలీ, బైక్ చోరుల ముఠా ఆటకట్టు
- 13 ట్రాలీలు, 23 ద్విచక్ర వాహనాలు స్వాధీనం
- రెండు వేర్వేరు కేసుల్లో ముగ్గురు నిందితుల అరెస్టు
- రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు వెల్లడి


స్వాధీనం చేసుకున్న వాహనాలను పరిశీలిస్తున్న రాచకొండ సీపీ సుధీర్ బాబు

సాక్షి, సిటీబ్యూరో: రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో వాహనాల చోరీకి పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా ఆటకట్టించారు పోలీసులు. రెండు వేర్వేరు కేసుల్లో ట్రాక్టర్ ట్రాలీలు, బైక్‌లను చోరీ చేస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి 13 ట్రాలీలు, 23 బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు శనివారం వివరాలు వెల్లడించారు.

- నల్లగొండ జిల్లా, మారేపల్లి గ్రామానికి చెందిన సంపంగి మహేశ్, ఉర్సు వెంకన్న బంధువులు. దినసరి కూలీలుగా పనిచేస్తున్న విలాసవంతమైన జీవితానికి అలవాటు పడ్డారు. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో దొంగతనాలు చేసి డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ట్రాక్టర్ ట్రాలీల చోరీలను చోరీ చేస్తున్నారు. నిర్మానుష్య ప్రాంతాల్లో ట్రాక్టర్ ట్రాలీలను టార్గెట్ చేసుకుని రాత్రి వేళల్లో ట్రాక్టర్‌ను తీసుకెళ్లి ట్రాలీకి హుక్కును తగిలించి అక్కడి నుంచి తరలించేవారు. అనంతరం వాటిని రీసేల్ విక్రేతలకు విక్రయించి సొమ్ము చేసుకునేవారు.
- గత డిసెంబర్ 30న మాడ్గుల్ గ్రామానికి చెందిన రైతు కొప్పుల చెన్నయ్య తన పొలంలో పని పూర్తయ్యాక ట్రాక్టర్ ట్రాలీని బావి దగ్గర పార్కింగ్ చేసి ఇంటికి వెళ్లిపోయాడు. ఉదయం పొలానికి వచ్చి చూసే సరికి ట్రాలీ కనిపించలేదు. దీంతో ఈనెల 6న మాడ్గుల పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న దర్యాప్తు చేపట్టిన పోలీసులు శనివారం మధ్యాహ్నం కొల్కులపల్లి గ్రామంలో ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించగా ట్రాక్టర్ ట్రాలీ దొంగతనాల విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో నిందితులు మహేశ్, వెంకన్నలను అరెస్టు చేశారు. ఇప్పటికే వీరిపై రాచకొండ కమిషనరేట్ పరిధిలో తొమ్మిది, నల్లగొండ జిల్లాలో రెండు, నాగర్ కర్నూల్ జిల్లాలో ఒక కేసు ఉన్నట్లు తెలిపారు. వారి నుంచి 12 ట్రాక్టర్ ట్రాలీలను స్వాధీనం చేసుకున్నారు.

కన్నేస్తే బైక్ మాయం..

ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తూ పట్టుబడి, పలుమార్లు జైలుకెళ్లినా బుద్ధిమారలేదు. బెయిల్ మీద బయటికొచ్చిన తర్వాత మరోసారి బైక్ చోరీ చేసి పారిపోతుండగా పోలీసులకు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన రాయుడు చైతన్య సాయికుమార్ సీతాఫల్ మండీలో ఉంటూ ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటున్నాడు. చెడు వ్యసనాలకు బానిసైన అతను పాలిటెక్నిక్ చదువుతూ మధ్యలో ఆపేశాడు. మెట్రో స్టేషన్‌లో పార్కింగ్ చేసి ఉన్న ద్విచక్ర వాహనాలను దొంగిలించి, వాటి నంబరు ప్లేట్‌లను మార్చి ఇతరులకు విక్రయించి, సొమ్ము చేసుకునేవాడు. ఈ క్రమంలో శనివారం నాగోల్ రోడ్‌లోని ఎస్‌వీఎం గ్రాండ్ హోటల్ వద్ద ఉప్పల్ పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా.. బైక్‌పై అటుగా వచ్చిన చైతన్య సాయి కుమార్‌ను అదుపులోకి తీసుకుని ఉప్పల్ ఠాణాకు తీసుకెళ్లి విచారించగా నేరం అంగీకరించాడు. ఇప్పటికే అతడిపై రాచకొండతో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో 23 కేసులు ఉన్నట్లు గుర్తించారు. నిందితుడి నుంచి 23 బైక్‌లతో పాటు ప్రింటర్, ల్యాప్‌టాప్, నకిలీ రిజిస్ట్రేషన్ కార్డులు, ఇతరత్రా వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.



విమానంలో పశ్చిమబెంగాల్ వాసి మృతి

శంషాబాద్: హైదరాబాద్‌లో చికిత్స పొందిన అనంతరం తిరుగు ప్రయాణమైన పశ్చిమ బెంగాల్ వాసి విమానంలో మృతిచెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. పశ్చిమబెంగాల్ రాష్ట్రం, పశ్చిమవర్ధమాన్ జిల్లా, సలాన్‌పూర్ గ్రామానికి చెందిన షేక్ నజ్రుల్ ఇస్లాం (68) కడుపులో ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతూ చికిత్స నిమిత్తం కుమారుడు షేక్ ముజాహిద్‌తో కలిసి ఇటీవల నగరంలోని ఏఐజీ ఆస్పత్రికి వచ్చాడు. చికిత్స అనంతరం శనివారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయం నుంచి దుర్గాపూర్‌కు వెళ్లే ఇండిగో విమానం ఎక్కారు. విమానం టేకాఫ్ అయ్యే సమయంలో ఉలుకుపలుకు లేకపోవడంతో అతడిని ఎయిర్‌పోర్టులోని అపోలో ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అతడు మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నగర రక్షణలో సాయుధ బలగాల పాత్ర కీలకం

నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి



చార్మినార్: రాజధాని రక్షణలో హైదరాబాద్ నగర సాయుధ బలగాల పాత్ర కీలకమని నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం ఆయన నగర సాయుధ దళ, శిక్షణ విభాగాలను సందర్శించారు. అనంతరం పేట్లబురుజు లోని పరేడ్ మైదానంలో వివిధ విభాగాలకు చెందిన పోలీస్ బలగాల సెరిమోనియల్ పరేడ్‌కు హాజరైన ఆయన అధికారులు, సిబ్బందిని ప్రశంసించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..1932లో అఫ్జన్ సిటీ పోలీస్ సాయుధ వ్యవస్థగా ప్రారంభమైన మహానగర సాయుధ దళాల వ్యవస్థలో ఎనోన మార్పులు జరిగాయని, నేడు నగరంలో శక్తివంతమైన పోలీస్ ఫోర్స్‌గా ఆవిర్భవించిందన్నారు. నగరాన్ని సందర్శించే ప్రముఖులతో పాటు, ముఖ్యమంత్రి, గవర్నర్ తదితరులతో పాటు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఉన్నతాధికారులకు భద్రత కల్పిస్తున్నారన్నారు. డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్, ట్రైనింగ్ సెంటర్స్ విభాగాలు అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నాయన్నారు. వారు నిరంతరం, నూతన సాంకేతికతను, శారీరక సామర్థ్యాన్ని పెంచుకుని నగరానికి మంచి పేరు తేవాలని కోరారు. వీఐపీల భద్రతలో అలసత్వానికి తావు లేకుండా విధులు నిర్వహించాలని, ముఖ్యమైన పండుగలు కార్యక్రమాల్లో ప్రజల భద్రత దృష్ట్యా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. మహిళా పోలీసులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హోమ్ గార్డ్ ఆఫీసర్స్ తదితరుల సమస్యలను సత్వరమే పరిష్కరించా లన్నారు. డ్రైవర్లు విధి నిర్వహణలో నూతన సాంకేతికతను వినియోగించాలని..వాహనాల మెయింటెనెన్స్ చార్ట్ ని తప్పకుండా పాటించాలన్నారు. ట్రైనింగ్ సెంటర్లలో త్వరలో కొత్తగా వచ్చే పోలీస్ అభ్యర్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో నగర జాయింట్ సీపీ వి.సత్య నారాయణ, డీసీపీ (అడ్మిన్) బాపు రావు, డీసీపీ (సి ఎస్ డబ్ల్యూ) అలెక్స్, అడిషనల్ డీసీపీలు ఎం. మాణిక్ రాజ్ , లక్ష్మి నారాయణ , భాస్కర్, కృష్ణా రెడ్డి, వినోద్ కుమార్, విజయ్ కుమార్, వెంకట్ రావు. ఏసీపీలు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి సేవలు చిరస్మరణీయం

- రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్
- రాక్ గార్డెన్‌లో ఘనంగా మర్రి చెన్నారెడ్డి జయంతి


మర్రి చెన్నారెడ్డి సమాధి వద్ద నివాళులర్పిస్తున్న గవర్నర్ తమిళిసై

కవాడిగూడ: డాక్టర్ మర్రి చెన్నారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ అన్నారు. ఆయన నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు. శనివారం ఇందిరాపార్కులోని రాక్‌గార్డెన్‌లో మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ డాక్టర్ మర్రి చెన్నారెడ్డి 105వ జయంతి వేడుకలను డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు మర్రి రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్రి శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి నాదేండ్ల భాస్కర్‌రావు, మాజీ గవర్నర్ రామ్మోహన్‌రావు, మాజీ స్పీకర్ సురేష్‌రెడ్డి, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రి ఎంపీ మైసూరా రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు, తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి తదితరులు చెన్నారెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ... రాజకీయ నేతలు, యువతకు ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి నాదేండ్ల భాస్కర్‌రావు మాట్లాడుతూ... మర్రి చెన్నారెడ్డి లలిత కళలను ఎంతో ఇష్టపడేవారని, రాక్ గార్డెన్‌ను కళాక్షేత్రంగా తీర్చిదిద్దాలని సూచించారు.

వేగాశ్రీ డైమండ్ షోరూంలో చోరీ

రూ. 30 లక్షల విలువైన ఆభరణాలు మాయం



వేగాశ్రీ గోల్డ్ డైమండ్ షాప్

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్‌లోని వేగాశ్రీ గోల్డ్ డైమండ్ జ్యువెలరీ షోరూంలో అర కిలో బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. ఈ మేరకు షోరూం మేనేజర్ శ్రీనివాస్ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. షోరూంలో ఇటీవల ఆడిట్ నిర్వహించగా 500 గ్రాములు బంగారు ఆభరణాలు మాయమైనట్లుగా గుర్తించామని ఫిర్యాదులో పేర్కొన్నారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులపై ఆయన అనుమానం వ్యక్తం చేశారు. వీటి విలువ రూ. 30 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన జూబ్లీహిల్స్ డీఐ వీరశేఖర్ సీసీ ఫుటేజీలు పరిశీలించారు.

ప్రాణం తీసిన పతంగుల సరదా

- వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి మృతి
- అత్తాపూర్‌లో విద్యుత్ షాక్‌తో బాలుడి మృతి
- నాగోల్‌లో భవనంపై నుంచి పడి మరో బాలుడి దుర్మరణం


తనిష్క్ (ఫైల్)

అత్తాపూర్,నాగోల్: పతంగుల సరదా ఇద్దరు బాలల ప్రాణం తీసింది. వేర్వేరు ప్రాంతాల్లో గాలిపటాలు ఎగురవేసే క్రమంలో జరిగిన ప్రమాదాల్లో ఇద్దరు బాలలు మృతి చెందారు..వివరాల్లోకి వెళితే..

అత్తాపూర్‌లో విద్యుత్ షాక్‌తో..

పతంగులు ఎగరవేస్తూ విద్యుత్ షాక్‌తో ఓ బాలుడు మృతి చెందిన సంఘటన అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై లింగం, కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మహారాష్ట్రకు చెందిన అభిషేక్ లక్ష్మీ వాణి అపార్ట్‌మెంట్‌లో కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. అతడి సోదరుడి కుమారుడు తనిష్క్ (14) అభిషేక్ ఇంట్లోనే ఉంటున్నాడు. సంక్రాంతి సెలవుల నేపథ్యంలో అపార్ట్‌మెంట్‌లో చిన్నారులతో కలిసి శనివారం పతంగులు ఎగరవేస్తున్న తనిష్క్ పతంగి తీసుకునే క్రమంలో ఇనుప చువ్వకు తగలడంతో విద్యుదాఘాతానికి గురయ్యాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతడిని అభిషేక్ భుజాన వేసుకుని ఆసుపత్రికి పరుగులు తీశాడు. పరీక్షించిన వైద్యులు అతను అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కుక్క మొరగడంతో.. భవనంపై నుండి కింద పడి..


శివకుమార్(ఫైల్)


శివకుమార్ మృతదేహం

నాగోలు: పతంగులు ఎగరేస్తూ ఓ చిన్నారి ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందిన సంఘటన నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. వివరిలిలా..ఒంగోలు జిల్లా, దర్శి బండి మెరిగిల గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు, మల్లేశ్వరి దంపతులు కొన్నేళ్ల క్రితం నగరానికి వలసవచ్చి నాగోలులో నివాసం ఉంటూ మేస్త్రీగా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరి కుమారుడు శివకుమార్(13) స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 8 వ తరగతి చదువుతున్నాడు. శనివారం ఉదయం అతను స్నేహితులతో కలిసి తాము కిరాయికి ఉంటున్న భవనంపై పతంగులు ఎగరేస్తున్నారు. భవనంపై గాలి రాకపోవడంతో సమీపంలోని మరో భవనంపైకి వెళ్లారు. అయితే సదరు ఇంటి యజమానికి చెందిన కుక్క శివకుమార్‌ను చూసి మొరగడంతో బయపడి భవనంపై నుంచి కిందకు దూకాడు. పక్కనే ఉన్న రేకులపై పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబసభ్యులు అతడిని నాగోలు చౌరస్తాలోని సుప్రజా హాస్పిటల్‌కు తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బీసీ బిల్లుపై 30 ఏళ్లుగా నిర్లక్ష్యం

రాజ్యసభ సభ్యుడు కృష్ణయ్య


మాట్లాడుతున్న కృష్ణయ్య

అంబర్‌పేట్ (హైదరాబాద్): పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ 30 ఏళ్లుగా ఢిల్లీలోని పార్లమెంటు వద్ద 102 సార్లు ధర్నాలు చేసినా, 66 దఫాలుగా ప్రధానమంత్రులను కలిసి విజ్ఞప్తులు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల అభ్యున్నతికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అనుసరిస్తున్న విధానాలు దేశానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. ఆయన శనివారం కాచిగూడలో విలేకరులతో మాట్లాడుతూ.. బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా వైఎస్ జగన్ అవకాశాలు కల్పిస్తున్నారని, ఆయనను అన్ని పార్టీలు అనుసరించాలని కోరారు. పార్లమెంటు ఎన్నికల్లోగా దేశంలో కులగణన చేపట్టాలని, బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెల 5, 6 తేదీల్లో పార్లమెంటు వద్ద వేలాదిమందితో ధర్నా నిర్వహిస్తామని కృష్ణయ్య వెల్లడించారు. సమావేశంలో బీసీ సంఘం నేతలు గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జల్సాల కోసమే చోరీలు

- వీఎన్‌రెడ్డినగర్ చోరీ కేసును చేధించిన పోలీసులు
- నిందితుడి అరెస్టు.. రూ.18.5 లక్షల సొత్తు రికవరీ

కుషాయిగూడ: కుషాయిగూడ, వీఎన్‌రెడ్డి నగర్‌లో జరిగిన భారీ చోరీ కేసును పోలీసులు రెండు రోజుల్లో చేధించారు. నిందితుడిని శనివారం అదుపులోకి తీసుకుని చోరీ సొత్తు రికవరీ చేశారు. డీఐ బి.సాయిప్రకాశ్‌గౌడ్ తెలిపిన వివరాలు.. కుషాయిగూడకు చెందిన కొంతం సాయికిరణ్‌రెడ్డి ఇంటర్ వరకు చదువుకున్నాడు. తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయడంతో జులాయిగా మారి వ్యసనాలకు బానిసై చోరీల బాట పట్టాడు. ఈ క్రమంలో నాచారం, కుషాయిగూడ, కీసర, మేడిపల్లి, మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఇప్పటికే అతనిపై 27 దొంగతనం కేసులు నమోదయ్యాయి. 2021లో నార్సింగి పోలీసులు అరెస్టు చేయగా రెండేళ్ల జైలు శిక్ష పడింది. అయితే, గత ఏడాది జూలైలో చర్లపల్లి జైల్ నుంచి విడుదలయ్యాడు. ఆపై చర్లపల్లిలోని సి-టీఫ్ పరిశ్రమలో కార్మికుడిగా పనిలో చేరాడు. వచ్చే డబ్బులు సరిపోకపోవడంతో తిరిగి దొంగతనాలు మొదలుపెట్టాడు. ఈ క్రమంలో గత గురువారం రాత్రి కుషాయిగూడ పరిధిలోని వీఎన్‌రెడ్డినగర్‌లో వ్యాపారి దినేశ్ ఇంట్లో చొరబడి 42 తులాల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇంట్లోకి చొరబడుతున్న సమయంలో సాయికిరణ్‌రెడ్డి కదలికలు సమీపంలో ఉన్న సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. లభించిన ఆధారాలతో పోలీసులు శనివారం సాయికిరణ్‌రెడ్డిని కుషాయిగూడలోని అతడి ఇంట్లోనే అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతని నేర చరిత్ర బయటపడింది. నిందితుడి నుంచి 30 తులాల బంగారు ఆభరణాలు, డ్యూక్ బైక్, రెడ్‌మీ స్మార్ట్ ఫోన్, నోకియా కీప్యాడ్ ఫోన్‌తో కలిపి సుమారు రూ.18.5 లక్షల విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని రిమాండ్ చేశారు. రాచకొండ సీసీ జి.సుధీర్‌బాబు, మల్కాజిగిరి డీసీపీ పీవీ పద్మజ, కుషాయిగూడ ఏసీపీ ఎస్.రవీందర్ పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టినట్లు డీఐ సాయిప్రకాశ్‌గౌడ్ తెలిపారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్



■ రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, డిప్లొమా, B.Tech, M.Tech, D-Pharma, B-Pharma, B.Sc (Agri), B.Sc (Nursing), B.Ed, MBA, MCA Eligible for all Govt Jobs & Further Studies. Ph: 8866977112,339 [HA-14061]



■ గుంటూరు చుట్టుపక్కల గోరంట్ల, లాం, నల్లపాడు, JKCరోడ్డు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, ఖాజా, కొప్పురావూరు,మంగళగిరి, తాడికొండ, రాజధానిలో అన్ని వెంచర్ ప్లాట్లు కొనబడును. 9948778955. [G-7970]

COMMERCIAL
■ Financial Dist 25,000 SFT Leased Space For Sale. 6% Return. A Grade Building. Fully Furnished. Must See! Loan Available. Value For Money. Call Ph: 9347576914. [HA-1097]

FLAT FOR SALE
■ Flat for sale 25 years old flat 1200sft with 40 square yards undivided share in Kalyan Nagar beside HDFC Bank near Vengalrao Nagar Flat 1B 202 Siva Residency. Contact No: 7099006011. [WB-44178]

■ 3 BHK Ready To Occupy Laxury Flats Near Habsiguda / Mallapur Last few Flats for Sale, Highrise Gated Community with Modern Amenities, must Visit Ph: 9492427519. [HA-1098]

■ OU Colony, Lanco Hills Road, Aditya Athena, Gated Community, N/F, 12th floor, 3BHK, 2,435 sft, Per sft 9,000 Ngble, Ready to Occupy, All Amenities, 2 Car Parking. Ph: 9848456899/ 9398810295. [HA-1082]

HOUSE FOR SALE
■ Gandhinagar Fully Furnished Triplex House and Single Bedroom Portion (Second Floor) in 223 Sq.yds (Total 5000 sft). PH: 9248011156. [HA-96192]

■ Shivanandapuri Colony, Nagaram, ECIL, G+1 2BHK, +2BHK W/F. 150yds, 2400 Sft, 1.20cr. N/S 175yds, 2800 Sft, 1.40cr. 100%V. Ready to Occ. PH: 9394837211, 9676621311. [HA-1838]

■ Hayathnagar, Koheda, 133 yds, 1070 sft New 2 BHK House For Sale Walkable to ORR. Loans Avail. Skanda Developers. PH: 9121404586. [HA-14060]

LAND FOR SALE
■ యాచారం మం॥ నందివనపర్తి గ్రా॥ రంగారెడ్డి జిల్లా, 60' మెయిన్ రోడ్, 9 ఎకరాలు 35 గుంటలు వ్యవసాయ భూమి అమ్మబడును. ఒక ఎకరం: 2cr. ఫోన్: 9346765104. [HA-2211]

■ Ibrahimpatnam, Karnamguda Village, Eliminedu Tata Airospace Road, 20 guntas (1/2 Acre) N/F, 60 Feet Road. Ph: 9848456899, 9848964499. [HA-989]

■ Land for sale Pocharam, Warangal Highway East Facing. 3rd Blt 1481sq.yds Suitable Commercial Residential @60K per yd LRS full Paid, Loan Facility available Ph: 9391005628. [H-801502]

PLOT FOR SALE
■ కొండె కోటీశ్వరులే 6 లక్షలకే 1210 గజాల 100 ఎర్రచందనం మొక్కల ప్లాటు ప్రకాశం జిల్లా కనిగిరి దగ్గర స్పాట్ రిజిస్ట్రేషన్ ఫ్రీ మేయింటెనెన్స్ ఫోన్: 9059862969. [H-801511]

■ బెంగుళూరు హైవే కొత్తూరు (నందిగామ) దగ్గర హైవేకి అతి సమీపంలో HMDA అప్రూవల్ గల రన్నింగ్ వెంచర్‌లో ప్లాట్స్ కలవు. సంప్ర॥ 7799893899. [G-3117]

■ 605 గు॥ ఫార్మ్ ల్యాండ్ 4 లక్షలు, శ్రీగంధం, మలబార్ మొక్కలతో 12 సం॥లలో కోటిపైగా ఆదాయం. Nimz ల్యాండ్ మార్క్ నారాయణఖేడ్, సంగారెడ్డి. 9849768476 [H-787704]

■ Plot For Sale Hydernagar As Rajunagar West Face 216 yards Contact No: 9885517755. [HA-96193]

■ LB Nagar, Chitra layout, HUDA, galed community, 620 Sq. yds plot, 80 ft Road, Clear property. 9885271600 / 9182559677 [H-788271]

■ Hyderabad- Bangalore Highway Kotthur Mandal, Pinjarla Road, Airport Drive, 226 yards. open Plot for Sale. Owner : 83319 79536. [NA-3915]

■ HMDA Layout 4 Open Plots 9,10,11 & 12 = 1099 Sq.yards at Kharmanghat, ZP Road, With 3 Side Roads For Sale. Ph: 9440788401, Only Genuine Buyers. [H-787863]

■ Shankarpally R1 Zone Semi Commercial 2600 Sq.yds per Sq.yard 60000 40 Feet Road. Ph: 9347768712, 8008007786. [HA-96010]

■ Yamnampet, Gatkesar, 431 sq. yard Plot, Behind Sreenidhi Institute of Sc & Tec. 18,000/- Sq. yard. Negotiable. Call: 9849100419, WhatsApp: 7660951982 [HA-13008]

VILLA PLOT FOR SALE
■ Sankranti Offer: Mumbai H/W Facing, DTCP&RERA Aprvd. Residential Villa Plots @ Sadashivpet Clear Title, Resale Assurance, Agents Welcome. PH: 8897494573. [HA-1070]

TO-LET
■ పంజాగుట్ట, అమీర్‌పేట్, కూకట్ పల్లి పరిసర ప్రాంతాల్లో 1,2,3 BHK & సింగిల్ రూం ఫ్యామిలీ, బిజినెస్ షేరింగ్ రూమ్స్ రెంటికి చూపించబడును. ఫోన్: 9032875856. [HA-14063]



■ కెనడా?? విజిట్ & బిజినెస్ వీసా 30 రోజులలో ప్రాసెస్ చేయబడును. ఫోన్: 9959605797. [WB-43543]

FOR SALE
■ న్యూ సెలూన్ & స్పా (D Belle Lounge) Fully Furnished TNGO's Cly, గచ్చిబౌలి. లీజ్ ట్రైపుల్ రన్ చేయటకు. సంప్ర: 8374511144, 8374611144. [HA-802]

■ తూముకుంటలో రోజుకు 22,000/- నుండి 25,000/- కౌంటర్ ఉన్న కర్రీ పాయింట్ అమ్మకమునకు ఉన్నది. ఫోన్: 8367626626. [H-793578]

BUSINESS SERVICE


■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739. [H-801561]

We Provide Loans on Your Property (1 Cr. & above)
Please Contact
Funds Gate @ # 607, PSR Prime Towers Rd., Gachibowli.
78425 91982

BUSINESS OFFER
■ లక్ష్మీ సీ ఫుడ్స్ హయత్‌నగర్ వారి వద్ద అపోలో బోన్‌లెస్, రవ్వ, బొచ్చ, రొయ్యలు, కొర్రమీను మరియు సముద్రపు చేపలు మంచి Qualityతో ఆర్డర్‌పై హోల్‌సేల్ రేట్లకే సప్లై చేయబడును. Ph: 9885409786/ 8807392629 [H-793447]

■ పెట్టుబడి పెట్టండి, అధిక లాభాలు పొందండి, మాది అతిపెద్ద రైస్, ఫుడ్, ఆయిల్, సూపర్ మార్కెట్ బిజినెస్, పార్ట్‌నర్స్ కావలెను. రోజు లారీ రైస్ అమ్మును, 33 వేలు లాభం, రిటైరైన వారు, ఫైనాన్స్ ఇన్వెస్ట్ వారు, కొత్తగా వ్యాపారం పెట్టే వారు, బిజినెస్‌లో ఆసక్తి గల వారు డైరెక్ట్: 8008251356. [HA-2678]

■ ప్రముఖ Crypto Currency లో Part Time లో Monthly 20k to 30k వరకు సంపాదించవచ్చు. ట్రైనింగ్ కోసం Just 99/- పేమెంట్ చెయ్యాలి. ఫోన్: 918074770275 / 917569724563. [H-788190]

■ 18-28 సం॥ల యువతి యువకులకు, 49 K స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంఛైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీ సర్వీసెస్ + ట్రైనింగ్ + డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd Ph: 9908743603 [HA-2583]

■ I Need Good Investors for my Well Running Dairy farm, Further Expansion Need Good Investors Interested. Call: 9866549820. [HA-31280]

■ With Without Income Proof Housing & Martgage and Single Document Loans can be process. Cont: 7207764933. [H-788128]

CHITS
■ కవీంద్ర, వామన చిట్ ఫండ్‌లో 1 లక్ష నుండి 25 లక్షల Vacant & ఫ్రెష్ చిట్స్ కలవు. ఫైనాన్స్ సౌకర్యం కలదు. Ph: 9492027245, 7660990612. [H-801463]

INSURANCE
■ కోటి రూ॥లు మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ॥ల తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూ॥లు చొప్పున పొదుపు చేయండి. పెన్షన్, పిల్లల మనీబ్యాక్ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర: 9246351657. WWW.LICSAMRAT.COM [HA-12595]

PERSONAL CARE


CHANGE OF NAME
■ I, Yenamagandla Pallavi W/o Gurunath R/o 4-2-230, Old Bhoiguda, Sec'bad. Changed my Surname & Name From J. CHAITNYA to YENAMAGANDLA PALLAVI for All Purpose. [HA-787906]

■ I, Zahada Begum (Old Name) R/o. H.No.6-4-92/1, Masjid Galli, Balanagar, Hyderabad - 500037, T.S., have changed my name as Zaheda Begum (New Name) for all records purpose. [HA-96197]

■ I, Jumila Begum (Old Name) R/o. H.No. 29-1430/1, Kakathiya Nagar, Neredmet, Medchal-Malkajgiri, Secunderabad-56, T.S., have changed my name as JAMILA BEGUM (New Name) for all records purpose. [HA-96197]

LOST
■ I, LADDIPALLY VASANTHA RANI W/o LADDIPALLY KRANTHI KUMAR H NO: 11-3-357/16/3/D/2 Shiva sai Residency Flat no.101 Zamistanpur Secunderabad I LOST MY ORIGINAL link document with sale Deed document No.1575/2003 dt 31/3/2023 while I was shifting our house in the Area Srinivas Nagar if Any find call 6303830511. [H-787955]

OLD AGE HOME
■ సురక్షణ ఓల్డేజ్ హోమ్ అన్ని వసతులతో సౌకర్యవంతమైన హోమ్, భోజనం, వసతి కలదు, రూమ్స్ సపరేట్ కలవు. ఫోన్: 8121413440. [H-788188]

■ వృద్ధులకు, బెడ్‌పేషెంట్స్‌కు, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య, భోజనం వసతి ఉప్పల్, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036. [H-788123]

SECOND SALE
■ Led TV Office Furniture Aluminum Partition Wanted Sale Boys & Girls, 2 BHK Flat Dilsukhnagar & 500 Square yard, Moinabad For Sale. PH: 9963873279. [H-787869]

TOURS & TRAVELS


■ S.V.S టూర్స్ & ట్రావెల్స్ వైష్ణోదేవి, నేపాల్, నర్మదాపుష్కర్, చార్‌ధామ్, అమర్‌నాథ్, తమిళనాడు, కర్నాటక ఈ యాత్రలకు వెళ్ళాలనుకునే వారు. సంప్ర: 9030123243 / 7386579123. [H-189639]

■ సాయి టూర్స్: Feb 22 కేరళ మున్నార్, గురువాయర్, త్రివేండ్రం Mar 2 రామేశ్వరం మధురై, MAR 12 రాజస్థాన్ టూర్. 9848664831 [HA-10845]

■ 16/3 శ్రీలంక యాత్ర 7 రో॥, 22/3 రామేశ్వరం యాత్ర 9 రో॥, 10/5 కాశీ, నేపాల్, ముక్తినాథ్ యాత్ర 13 రో॥, మే, జూన్‌లో చార్‌ధామ్, అమర్‌నాథ్ యాత్ర. జంగం శ్రావన్ స్వామి. 9704841370, 9491010560. [HA-12598]



■ ఇంట్లో ఉండి బెడ్ పేషెంట్‌లను చూసుకొనుటకు ఏ బాదరబందీ లేని 40 సంవత్సరాలు పైబడిన వారు వెంటనే కావలెను. మంచి జీతం+వసతి+భోజనం డైరెక్ట్ సంప్ర: 9440734701, 7702108471. [H-787905]

■ రామకృష్ణ గ్రూప్ (AP&న్యూఢిల్లీ నెం-1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్‌కై M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం 15-21 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452763 / 9281465281. [H-787772]

■ సురక్షణ ఓల్డేజ్ హోమ్‌లో పనిచేయుటకు వార్డ్ బాయ్స్, ఆయాలు, వంట మనిషి కావలెను. ఫోన్: 8121413440. [H-788189]

■ వంట, ఇంటి పనికి, పిల్లలను, వృద్ధులను, పేషెంట్స్‌ని చూసుకోవడానికి, కేర్‌టేకర్స్, ఆయాలను మీ ఇంటి వద్దకు పంపబడును. 20-40 సం॥ స్త్రీ/పు వర్కర్స్ కావలెను. (పేషెంట్స్‌ని మా హోమ్‌లో ఉంచుకొని సేవ చేయబడును. ఫోన్: 6309807798 / 9121099519. [H-801568]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగుళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-801569]

■ డైరెక్ట్ జాబ్ 18-50 సం॥ మహిళలు/పురుషులు పేషెంట్ కేర్, నర్సింగ్ కేర్ కొరకు వెంటనే కావలెను. జీతం 30,000/- వరకు. ఫ్రీ రూం+భోజనం ట్రైనింగ్. ఫోన్: 9966310431 / 8886733008. [HA-10844]

■ బాలాజీ గ్రూప్ (AP, న్యూఢిల్లీ నెం-1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల, పేషెంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను భో+వ+జీతం: 15-21 వేలు, ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9912611122 / 9618802390. [H-787770]

■ డైరెక్ట్ కంపెనీ 10th, Inter, టెలీకాలర్స్, అడ్మినిస్ట్రేటర్ For A Reputed Company Sal 12 to 20k+ ఇన్సెంటివ్స్. (ట్రైనింగ్ ఇవ్వబడును) దిల్‌సుఖ్ నగర్. ఫోన్: 9951942943. [HA-10843]

■ ప్రముఖ ISO Certified హౌస్ కీపింగ్ సంస్థలో పనిచేయుటకు అనుభవం గల GM-ఆపరేషన్స్, ఆపరేషన్స్ మేనేజర్స్, ట్రైనింగ్ మేనేజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఫోన్: 7671954016, 7671954014. [HA-13002]

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (tower-ac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, దోస్త్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1252218]

■ జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయి ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657. [HA-12594]

■ రామకృష్ణ గ్రూప్ (A.P&న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు వంట/ఇంటి పని, బేబీకేర్‌కైM/Fవర్కర్లు కా.భో+వ+జీతం 15-21 వేలు. ఏజెంట్లకు5వేలుకమీషన్.9052671122/9133271122. [H-787758]

■ మల్కాజిగిరిలో జ్యూట్ / కాన్వాస్ బ్యాగుల కోసం అనుభవజ్ఞులైన లేడీ టైలర్లు కావాలి. శిక్షణ+నెలనెలా జీతం. ఫోన్: 9063771065. [HA-96120]

■ Required Telangana District Wise Need Medical Representatives Having 5yrs Exp Dynamic Ready to do Accept Any Challenge Salary: 2 Lacks Per month + good Incen interview through Whatsapp Video Call: 9700277613. [HA-31292]

■ Wanted Male Academic Principals Vice Principals, and Female Telecallers Qualification Any Degree/B.Tech/PG, Age Limit Male 30 to 45, Female: 21 to 45years. Salary: 10,000/- to 40,000/-. Location: Dilshuknagar, Contact: 9246747481, 9100069434. [G-4972]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
సాక్షి క్లాసిఫైడ్స్
3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు), ప్రతి అదనపు లైనుకు రూ. 540/-
గమనిక : ఇకపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

జోన్ సెంటర్స్

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9010188892	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

కూరగాయల ధరలు

శ్రీనగర్‌కాలనీ: ఎర్రగడ్డ రైతుబజార్‌లో వివిధ కూరగాయల ధరలు ఈ విధంగా ఉన్నాయి. టమాట కిలో రూ. 17, నల్లవంకాయ 28, పొడుగు వంకాయ 28, బెండకాయ 40, పచ్చిమిర్చి 40, బజ్జీమిర్చి 55, క్యాప్సికమ్ 50, పచ్చికాకర 38, పందిరి బీర 35, క్యాబేజీ 16, క్యారెట్ 32, దొండ 23, గుండుబీన్స్ 40, గింజ చిక్కుడు 45, గోకరకాయ 45, కీర 15, దోసకాయ 28, బీట్‌రూట్ 19, ఉల్లిగడ్డ 23, ఆలుగడ్డ 19, చామగడ్డ 60, మొరంగడ్డ 25, కందగడ్డ 50, సొరకాయ 11, పొట్లకాయ 18, అరటికాయ 9, మునగకాయ 4–6, ముల్లంగి 4–6 ప్రకారం ధర పలుకుతున్నాయి. ఈ ధరలు ఆదివారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ



అయోధ్య అక్షింతలు పంపిణీ చేస్తున్న కాజా సూర్యనారాయణ

ఫిలింనగర్: అయోధ్యలో ఈ నెల 22వ తేదీన శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ఫిలింనగర్ దైవ సన్నిధానంలో అయోధ్య నుంచి వచ్చిన సుందర భవ్యమందిర చిత్రపటం, శ్రీరామ అక్షింతలను ఫిలింనగర్ దైవ సన్నిధానం పాలక మండలి కోశాధికారి కాజా సూర్యనారాయణ భక్తులకు పంపిణీ చేశారు. శనివారం వేడుకగా జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి శ్రీరాముడి అక్షింతలను భక్తిప్రపత్తులతో తీసుకున్నారు.

నిర్మాత వీబీ రాజేంద్రప్రసాద్‌కు నివాళి



నివాళులర్పిస్తున్న దైవసన్నిధానం పాలకమండలి సభ్యులు

ఫిలింనగర్: విశాఖ శ్రీశారదా పీఠ పాలిత ఫిలింనగర్ దైవ సన్నిధానం పాలకమండలి వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ నిర్మాత వీబీ రాజేంద్రప్రసాద్ శివైక్యం పొందిన దినోత్సవాన్ని శనివారం ఫిలింనగర్ దైవ సన్నిధానంలో నిర్వహించారు. పాలక మండలి సభ్యులు, అర్చకులు, సిబ్బంది రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో పరుచూరి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాల చుట్టూ కంచె నిర్మించాలి

బంజారాహిల్స్: ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా కంచె ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ ఖైరతాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడు దోరపల్లి రమేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఆధ్వర్యంలో పలువురు షేక్‌పేట మండల తహసీల్దార్ అనితారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. మండల పరిధిలో విలువైన ప్రభుత్వ భూములను రాజకీయ నాయకుల అండదండలతో యథేచ్ఛగా కబ్జాకు పాల్పడుతున్నారని ఆమె దృష్టికి తీసుకొచ్చారు. ఆస్పత్రులు, పాఠశాలలు, క్రీడా మైదానాలు ఏర్పాటుకు కేటాయిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. నియోజకవర్గ ఉపాధ్యక్షులు ప్రవీణ్‌కుమార్, బంజారాహిల్స్ ఉపాధ్యక్షులు విష్ణుమూర్తి, జానకీరామ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నూతన వస్త్రాల పంపిణీ



వస్త్రాలను అందజేస్తున్న వేణుగోపాలస్వామి

బంజారాహిల్స్: సంక్రాంతి పండగను పురస్కరించుకొని ప్రతి పేద కుటుంబం సంతోషంగా పండగను సంతోషంగా నిర్వహించుకోవాలనే ఉద్దేశంతో పారిశుద్ధ్య కార్మికులకు, నిరాశ్రయులకు, పేదలకు నూతన వస్త్రాలను పంపిణీ చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గ నేత, సీపీ వేణుగోపాలస్వామి అన్నారు. శనివారం బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కు వద్ద జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు ఆయన నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలో ఉన్న ప్రతి నియోజక వర్గంలో పేదలకు, జీహెచ్‌ఎంసీ కార్మికులకు నూతన వస్త్రాలు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేత మాధవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ



దుప్పట్లను పంపిణీ చేస్తున్న విజయ్‌కిరణ్

రహమత్‌నగర్: ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని పెంపొందించుకోవాలని బీఆర్‌ఎస్ పార్టీ డివిజన్ ప్రచార కార్యదర్శి ముమ్మిడివరపు విజయ్‌కిరణ్ అన్నారు. తన పుట్టిన రోజును పురస్కరించుకుని శుక్రవారం రాత్రి నగరంలో పలు ప్రాంతాల్లో పేదలకు ఆయన దుప్పట్లను పంపిణీ చేశారు. ఎర్రగడ్డ, యూసుఫ్‌గూడ, కూకట్‌పల్లి ప్రాంతాల్లో రహదారుల పక్కన నిద్రిస్తున్న పేదలకు దుప్పట్లను పంపిణీ చేశామని విజయకిరణ్ తెలిపారు. బీఆర్‌ఎస్ నేతలు తరుణ్, గద్వాల రఘు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసులపై దురుసు ప్రవర్తన: మార్బుల్ వ్యాపారి అరెస్టు



నిందితుడు వివేక్ కొటారి

బంజారాహిల్స్: బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన ప్రముఖ మార్బుల్ వ్యాపారి వివేక్ కొటారిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే..కమలాపురికాలనీలో మార్బుల్ వ్యాపారి వివేక్ కొటారి గత కొంతకాలంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తూ భారీ వాహనాలను అక్రమంగా పార్కింగ్ చేయిస్తూ న్యూసెన్స్‌కు పాల్పడుతున్నాడు. సమాచారం అందుకున్న బంజారాహిల్స్ ట్రాఫిక్ సీఐ హరి, ఎస్‌ఐ రాకేష్‌రెడ్డిలు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తుండగా వ్యాపారి వివేక్ కొటారి దురుసుగా ప్రవర్తిస్తూ ట్రాఫిక్ పోలీసులపై అసభ్యకరంగా ప్రవర్తించాడు. పోలీసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిపై ఐపీసీ 341, 186ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాకింగ్ చేస్తున్న మహిళపై గుర్తు తెలియని వ్యక్తి దాడి

రహమత్‌నగర్: వాకింగ్‌కు వెళ్లిన ఓ మహిళపై గుర్తు తెలియని వ్యక్తి దాడి చేసిన సంఘటన బోరబండ స్టేషన్ పరిధిలోని కళ్యాణ్‌నగర్ వెంచర్–4లో చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు... సారథినగర్‌కు చెందిన ఓ మహిళ(31)శుక్రవారం సాయంత్రం తన స్నేహితురాలితో కలిసి కళ్యాణ్‌నగర్ వెంచర్–4 పార్కు వద్ద వాకింగ్ చేస్తుంది. గుర్తు తెలియని వ్యక్తి స్కూటీ వాహనంపై వచ్చి మహిళ దాడిచేసి పారిపోయాడు. మహిళ ఫిర్యాదు మేరకు పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైభోగం.. గోదారంగనాథుల కల్యాణం

- నేత్రపర్వంగా సాగిన కల్యాణ సంబురం
- సంప్రదాయబద్ధంగా కల్యాణ క్రతువు నిర్వహణ
- పూజల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తజనం



శ్రీగోదా రంగనాథ స్వామి



కల్యాణ క్రతువును నిర్వహిస్తున్న అర్చకులు



బంజారాహిల్స్: బంజారాహిల్స్ రోడ్డు నెంబర్–14లోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రవణా నక్షత్ర యుక్త శ్రీనివాస కల్యాణం, శ్రీగోదా రంగనాథ స్వామి వార్ల కల్యాణం ఒక వేదికపై రెండు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా ఈ రెండు విశేష కల్యాణాలు అంగరంగ వైభవంగా జరిగాయి. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అర్చక స్వాములు ఈ కల్యాణ తంతును సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించేందుకు వెయ్యి మందికి పైగా భక్తులు హాజరై అటు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాస కల్యాణాన్ని, ఇటు గోదా రంగనాథస్వామి కల్యాణాన్ని తిలకించి పులకించి పోయారు. ఆలయ ప్రధాన అర్చకులు అద్దంకి శశికాంతాచార్యులు నేతృత్వంలో ఈ కల్యాణోత్సవాలు వైభవంగా నిర్వహించారు. సినీనటులు సాయిధరమ్‌తేజ్, సునీల్, నిర్మాత బెల్లంకొండ సురేష్ తదితరులు తమ కుటుంబసభ్యులతో కలిసి ఈ వేడుకలో పాల్గొన్నారు. భక్తులకు తదియారాధన నిర్వహించారు. వేడుకల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. మేళతాళాలు, విద్యుద్దీపాలు, పూల పరిమళాల మధ్య కల్యాణం జరిగిన తీరు భక్తులను పరవశింపజేసింది.

'బాయ్‌కాట్ మాల్దీవ్స్' అంటూ నిరసన

స్వాభిమాన్ భారత్ పేరుతో దేశీయ టూరిజంపై అవగాహన పెంచాలి



నిరసన చేస్తున్న ట్రావెల్ ఏజెన్సీ నిర్వాహకులు

హిమాయత్‌నగర్: ప్రధాని నరేంద్రమోడీపై మాల్దీవుల మంత్రుల అభ్యంతరకర వ్యాఖ్యల నేపథ్యంలో పలు ట్రావెల్ ఏజెన్సీలు మాల్దీవుల ప్యాకేజీలను రద్దు చేస్తూ బాయ్‌కాట్ మాల్దీవ్స్ అంటూ తమ నిరసన వ్యక్తం చేస్తున్నాయి. అందులో బాగంగా హిమాయత్‌నగర్‌లోని గగన్ విహారి టూర్స్ అండ్ ట్రావెల్స్ సంస్థ కార్యాలయంలో శనివారం 'బాయ్‌కాట్ మాల్దీవ్స్' పేరుతో తమ నిరసన వ్యక్తం చేసింది. అంతేకాక ఇప్పటికే మాల్దీవ్స్ పర్యాటక సంస్థలతో తాము రూపొందించుకున్న పలు ప్యాకేజీలను సైతం రద్దు చేసుకున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. మాల్దీవ్స్ డొమెస్టిక్ మేనేజ్మెంట్ కంపెనీలతో పాటు, అక్కడి ప్రముఖ 3 స్టార్, 5 స్టార్ హోటళ్లలోని తమ బుక్కింగ్స్ కాన్సిల్ చేసుకున్నట్లు సంస్థ ఫౌండర్ ఛైర్మన్ అజయ్ కుమార్ అన్నల్‌దాస్ తెలిపారు. విదేశీ విహారయాత్రలకు వెళ్ళాలనుకుంటున్న కస్టమర్లకు 'స్వాభిమాన్ భారత్' పేరిట మరింత డిస్కౌంట్‌తో లక్షద్వీప్ టూర్ ప్యాకేజీలను అందించనున్నట్లు ప్రకటించారు. తమలానే మరిన్ని ట్రావెల్ కంపెనీలు కూడా మాల్దీవ్స్ మంత్రులకు తగిన రీతిలో గుణపాఠం చెప్పాలని, అలానే తమ కస్టమర్లకు మన దేశీయ విహారయాత్రా ప్రదేశాలపైనా, అన్‌కవర్డ్ ఇండియన్‌టూరిస్ట్ ప్లేస్‌లపై తగిన అవగాహన కల్పిస్తూ, దేశ అభివద్ధిలో పాలుపంచుకోవాలని వారు కోరారు.

నేత్రపర్వంగా సంక్రాంతి ముగ్గులు





ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

బంజారాహిల్స్: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని నేటితరం విద్యార్థులకు భారతీయ సంస్కృతి సంప్రదాయాలను తెలియజేసేలా జూబ్లీహిల్స్‌లోని భారతీయ విద్యాభవన్ పబ్లిక్ స్కూల్ విద్యాశ్రమంలో చదువుతున్న విద్యార్థినులకు ముగ్గులు తీర్చిదిద్దే కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి ఇక్కడ చదువుతున్న విద్యార్థినులు కనువిందు చేసే రంగవల్లులు తీర్చిదిద్ది ముచ్చటపడ్డారు. పాఠశాల ఆవరణ ముత్యాల ముగ్గులతో సంక్రాంతిని కళ్లముందు నిలబెట్టింది. ఇటు విద్యార్థులు, అటు తల్లిదండ్రులు ముగ్గులు తీర్చిదిద్దడంలో పోటీపడ్డారు. పాఠశాల ప్రిన్సిపాల్ అరుణశ్రీ ఈ సందర్భంగా రంగురంగులు ముగ్గులు వేసి ఆకట్టుకున్న విద్యార్థినులను, తల్లులను, ఉపాధ్యాయులను అభినందించారు.

21న తిరుమలకు మహా పాదయాత్ర

- గడప గడపకూ 'గీత, గోవిందుడు, గోవు'
- లక్ష్య సాధన ఫౌండేషన్ ఛైర్మన్ ప్రజ్ఞా రాజు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

హిమాయత్‌నగర్: గడప గడపకూ 'గీత, గోవిందుడు, గోవు' అనే నినాదంతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి క్షేత్రం తిరుమలకు మహా పాదయాత్రను ప్రారంభించనున్నట్లు లక్ష్య సాధన ఫౌండేషన్ తెలిపింది. జనవరి 21న నగరంలోని కూకట్‌పల్లి నుంచి ఈ పాదయాత్రను ప్రారంభిస్తున్నామన్నారు. బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీమాన్ గట్టు అరుంధతి రంగాచార్యులతో కలిసి ఫౌండేషన్ ఛైర్మన్ ప్రజ్ఞారాజు పాదయాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 40 రోజుల పాటు, 40 గ్రామాలలో ప్రజలకు భగవద్గీతపై ఉన్న అపోహలను తొలగిస్తూ జ్ఞానాన్ని బోధించే గీత గొప్పదనాన్ని, హిందువులు పూజించే గోవు మహాత్యాన్ని తెలియజేస్తామన్నారు. ప్రతి ఊరిలో వెంకటేశ్వర స్వామి వారి కల్యాణం, ప్రసాద వితరణ కార్యక్రమాలు, యువత మత్తు పదార్థాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉంటాలని.. వాటి వల్ల ఉత్పన్నమయ్యే అనర్థాలపై అవగాహన కల్పిస్తూ, వారికి మానవత్వం, మానవ విలువలను తెలియజేస్తామన్నారు. ప్రతి ఊరిలో నక్షత్ర వనం పేరుతో అడవులను పెంచాలన్నారు. మహాపాదయాత్రలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో శ్రీమాన్ బైలూర్ యోగీష్ ప్రభు, కళ్యాణ్ స్వామి, అచ్యుతరావు, తిరుపతిగారి ప్రభాకర్ జీ, శిల్పారెడ్డి, తనుశ్రీ, బడే సాబ్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్ ఎఫ్.ఎం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ



విజేతకు బహుమతి అందజేస్తున్న శోభాశెట్టి, లక్ష్మీబాల్‌రెడ్డి

సనత్‌నగర్: రెడ్ ఎఫ్.ఎం సంస్థ ఆశీర్వాద్ మసాల ఆధ్వర్యంలో సనత్‌నగర్‌లోని స్పోర్ట్స్ గ్రౌండ్ శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు.స్థానిక కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి, బిగ్‌బాస్ సీజన్–7 పార్టిసిపెంట్ శోభాశెట్టి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ ఎఫ్.ఎం ఆర్జేలు రాజ్, చైత్రా, శివ్, సూర్య మ్యూజిక్ ఎఫ్.ఎం ఆర్జేలు ప్రతీక, రవళి, సంగీత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ కొలను బాల్‌రెడ్డి, పుష్పలత శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీసీలకు న్యాయం చేయాలి

లిబర్టీ: జనాభాలో సగభాగం ఉన్న బీసీల పట్ల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు డి.కుమారస్వామి ఆరోపించారు. ప్రచార ఆర్భాటాలు తప్ప బీసీలకు చేసింది ఏమి లేదని విమర్శించారు. శనివారం దళ్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీసీల సమస్యలు పరిష్కరించి ఆర్థిక, సామాజిక, విద్యా, వైద్య, ఉద్యోగ, సాంస్కృతిక సకల రంగాల్లో సమన్యాయం కల్పించాలనే ఆలోచన కేంద్రానికి ఏ మాత్రం లేదని ఆరోపించారు. చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను కేటాయించాలని కోరామే తప్ప తామేమీ గొంతెత్మ కోరికలు కోరడం లేదని ఆయన అన్నారు.

గవర్నర్‌కు సంక్రాంతి శుభాకాంక్షలు



పంజగుట్ట: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్య రాజన్‌ను రాజ్ భవన్‌లో టీటీడీ ఎల్‌ఏసీ మెంబర్ అనూప్ చక్రవర్తి దంపతులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీటీడీ కేలండర్, వెంకటేశ్వర స్వామి ఫొటో, జ్ఞాపికను తన సతీమణి రాధ, కుటుంబ సభ్యులతో కలిసి గవర్నర్‌కు అందజేశారు. టీటీడీ ఎల్‌ఏసీ మెంబర్‌గా అనూప్ చక్రవర్తి ఎన్నికైనందుకు, శ్రీమాన్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను తెలుసుకొన్న గవర్నర్ వారిని అభినందించారు.

వీరభద్రయ్య కుటుంబానికి 'మనం సైతం' చేయూత

రూ. 25 వేల సాయం అందించిన కాదంబరి కిరణ్



వీరభద్రయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న కాదంబరి కిరణ్

బంజారాహిల్స్: సినీనటుడు, మనంసైతం ఫౌండేషన్ నిర్వాహకులు కాదంబరి కిరణ్ మరోసారి దాతృత్వం చాటుకున్నారు. ప్రమాదానికి గురై ఆందోళనకరమైన పరిస్థితుల్లో హాస్పటల్‌లో చేరిన సినీ, టీవీ నటుడు డి.వీరభద్రయ్యకు రూ. 25 వేల చెక్కును ఆర్థిక సాయంగా అందించారు. వీరభద్రయ్యకు మెరుగైన వైద్యం, కనీస అవసరాలను తీర్చేలా ఈ సాయం చేశారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వీరభద్రయ్య కుటుంబానికి అండగా ఉంటానంటూ వారిలో ధైర్యం నింపారు. ఇలా నిరంతరం దాతృత్వం కొనసాగిస్తున్న ఆయన మానవత్వానికి పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.

కేంద్ర పథకాలు అర్హులందరికీ అందాలి

కేంద్ర మంత్రులు రాజ్‌కుమార్‌సింగ్, కిషన్‌రెడ్డి



కేలండర్ ఆవిష్కరిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

వెంగళరావునగర్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులందరికీ అందేలా బీజేపీ నాయకులు, కార్యకర్తలు చిత్తశుద్ధితో కృషి చేయాలని కేంద్ర మంత్రులు రాజ్‌కుమార్ సింగ్, జి.కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. యూసుఫ్‌గూడ డివిజన్ వెంకటగిరి చౌరస్తాలో శనివారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా అర్హులకు లోన్ మేళాను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన కేంద్ర మంత్రులు ఆర్‌కే సింగ్, కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరేవిధంగా చూడాలని, ఈ బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. ప్రతి నిరుపేదకు కనీస మౌళిక సదుపాయాలు కల్పించాలన్నదే ప్రధాని నరేంద్రమోడీ ఉద్దేశమని, ఈ క్రమంలోనే అనేక సంక్షేమ పథకాలు చేపట్టి అమలు చేస్తున్నారని తెలియజేశారు. ప్రధాని తీసుకుంటున్న ప్రతి నిర్ణయం భారతదేశ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. కిందిస్థాయి నుంచి అభివృద్ధి జరిగితేనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని, ఇందులో భాగంగానే ముద్ర లోన్లు, ఆయుష్మాన్ భవ, ప్రధాని ఆయుష్ తదితర పథకాలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. తీవ్రవాదాన్ని పూర్తిస్థాయిలో అణచివేసిన ఘనత ప్రధానికే దక్కుతుందని అన్నారు. తొలుత బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ప్రమాణం చేయించారు. అనంతరం పథకాలను తెలియజేసే కేలండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ పద్మ వీరపనేని, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతంరావు, డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్, పార్టీ రాష్ట్ర, నగర, నియోజకవర్గ సీనియర్ నాయకులు అట్లూరి రామకృష్ణ, గంగరాజు, జ్ఞానేశ్వర్, పులిరామ్, బడుగు సతీష్, కాత్రాజ్, అల్లం సంగీత, అనంతలక్ష్మి, సుప్రియ, కృష్ణవేణి, హరిణిలతోపాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేడ్కర్ భవన్‌ను పునర్నిర్మించండి



మల్లు భట్టివిక్రమార్కకు వినతిపత్రం సమర్పిస్తున్న మాల వెలుగు సంఘం సభ్యులు

బంజారాహిల్స్: లోయర్ ట్యాంక్‌బండ్‌లో శిథిలావస్థలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవన్‌ను తొందరగా పునఃనిర్మించాలని మాల వెలుగు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దండు లక్ష్మణ్ ఆధ్వర్యంలో సభ్యులు ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కను కలిసి వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్రంలో బియ్యం ధరలు ఆకాన్నంటుతున్నాయని, సామాన్య, మధ్యతరగతి ప్రజలు అన్నం తినే పరిస్థితులు లేకుండాపోతున్నాయని, బియ్యం మాఫీయాను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఫిలింనగర్ పద్మాలయ అంబేడ్కర్‌నగర్ బస్తీలో 18 బస్తీలకు సంబంధించి పేద విద్యార్థుల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు లోకేశ్వరరావు, మునేందర్, సాయిబాబు, రాములు, బన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న వెండి ఆభరణాల అప్పగింత



బాధిత మహిళకు వెండి పట్టీలు అందజేస్తున్న బంజారాహిల్స్ డీఐ జాకీర్ హుస్సేన్

బంజారాహిల్స్: విధులకు హాజరయ్యే హడావిడిలో ఓ మహిళ తన వెండి పట్టీలు పోగొట్టుకుని బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శనివారం ఉదయం కేసు నమోదు చేసుకున్న పోలీసులు బాధిత మహిళ వెండి పట్టీలు పోగొట్టుకున్న శ్రీనగర్ కాలనీ ప్రాంతంలో సీసీ పుటేజీలను పరిశీలించారు. ఆమె పనిచేస్తున్న బోటిక్ ముందే రూ. 20 వేల విలువ చేసే వెండి పట్టీలు కిందపడిపోగా ఆ కొద్దిసేపట్లోనే అటు నుంచి వెళ్తున్న స్కూటరిస్టు వాటిని గమనించి జేబులో వేసుకుని వెళ్లిపోతున్న దృశ్యాలు ఓ కెమెరాలో నమోదయ్యాయి. ఆ స్కూటర్ నెంబర్ ఆధారంగా పోలీసులు ఆ వ్యక్తిని పిలిపించగా తనది షౌకత్‌నగర్ బస్తీ అని, తన పేరు వెంకన్న అని వెల్లడించారు. తాను అటు నుంచి వెళ్తుండగా వెండి పట్టీలు కనిపించాయని, వాటిని తీసుకున్నట్లు పోలీసులకు తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకుని బాధిత మహిళ ముంతాజ్‌బేగంకు అప్పజెప్పారు. డీఎస్‌ఐ కరుణాకర్‌రెడ్డి, క్రైమ్ సిబ్బంది పోగొట్టుకున్న వెండి పట్టీలను వెతికి పట్టుకోవడంలో చూపిన ప్రతిభకు గాను వారిని డీఐ అభినందించారు. బంజారాహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో సంక్రాంతి సంబురాలు



సంక్రాంతి సంబరాల్లో జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ చిన్నారుల నృత్యాలు

ఫిలింనగర్: జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం సంక్రాంతి సంబురాలు అంబరాన్నంటాయి. మూడు రోజులు జరుపుకునే సంక్రాంతి పండుగ ప్రాశస్త్యాన్ని చిన్నారులకు వివరించారు. అందమైన రంగవల్లులు, గొబ్బెమ్మల ఆటాపాటా, హరిదాసులు, డూడూ బసవన్నల సందళ్ల నడుమ సంప్రదాయ పండుగను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు గొబ్బెమ్మల పాటకు చేసిన నృత్యం వీక్షకులను కట్టిపడేసింది. దీంతో పాటు స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని యువజనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్వమత సమ్మేళనంలో చికాగో నగరంలో స్వామి వివేకానంద ఇచ్చిన ఉపన్యాసాన్ని గుర్తుచేసుకుని కార్తీక్ అనే విద్యార్థి ఆ ప్రసంగాన్ని అందరికీ తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ ప్రిన్సిపాల్ వరలక్ష్మీ, ప్రిన్సిపాల్ కాంచనవల్లి తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల చెంతకు తప్పిపోయిన బాలుడు

- గంటల వ్యవధిలో అప్పగించిన బోరబండ పోలీసులు
- అభినందించిన ఇన్‌స్పెక్టర్ విజయ్



బాలుడిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న బోరబండ పోలీసులు

రహమత్‌నగర్: తప్పిపోయిన బాలుడిని కొన్ని గంటల్లోనే బోరబండ పోలీసులు తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. వివరాలివీ... బోరబండ బస్‌స్టాప్‌లో శనివారం ఓ బాలుడు ఏడుస్తూ కనిపించడంతో స్థానిక యువకులు ఆ బాలుడిని పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. సెక్టార్ ఎస్‌ఐలు సర్దార్ జమాల్, తూల్జరాంలు బాలుడి తల్లిదండ్రుల వివరాలను సేకరించారు. తన పేరు కిషన్ అని తమ తల్లిదండ్రులు జీడిమెట్లలో ఉంటారని చెప్పడంతో పోలీసు సిబ్బందితో బాలుడిని జీడిమెట్లకు పంపించి అడ్రస్‌ను సేకరించి ఎట్టకేలకు తల్లిదండ్రులకు అప్పజెప్పారు. తన కుమారుడిని ఇంటికి తీసుకొచ్చిన బోరబండ పోలీసులకు బాలుడి తల్లిదండ్రులు కన్నీటితో కతజ్ఞతలు తెలిపారు. తప్పిపోయిన గంటల వ్యవధిలోనే ఆ బాలుడిని తల్లిదండ్రులకు అప్పజెప్పిన సిబ్బందికి ఇన్‌స్పెక్టర్ విజయ్, డీఐ భూపాల్‌గౌడ్ అభినందించారు.

మాజీ భార్య ప్రియుడిపై పెట్రోల్‌తో దాడికి యత్నం

బోరబండ పీఎస్‌లో కేసు నమోదు

రహమత్‌నగర్: తన మాజీ భార్య వేరే వ్యక్తితో సహజీవనం కొనసాగిస్తుండటాన్ని తట్టుకోలేక ప్రియుడిపై పెట్రోల్‌పోసి హతమార్చాలని ప్రయత్నించాడు ఓ వ్యక్తి. అది కాస్తా విఫలం కావడంతో సదరు వ్యక్తి అక్కడి నుంచి ఫరారైన సంఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాలివీ... ఎర్రగడ్డ కళ్యాణ్‌నగర్ శ్రీసాయి నిలయంలో వినయ్‌కుమార్, భవ్యశ్రీలు ఆరునెలలుగా సహజ జీవనం కొనసాగిస్తున్నారు. వీరిద్దరూ వివాహితులు. గుంటూరుకు చెందిన భవ్యశ్రీ భర్తకు విడాకుల ఇచ్చి నగరానికి వచ్చి వినయ్ కుమార్‌తో సహజీవనం కొనసాగిస్తుంది. ఈ క్రమంలోనే భవ్యశ్రీ మాజీ భర్త రవితేజ వినమ్‌కుమార్ అంతమొందించాలనే ఉద్దేశంతో భవ్యశ్రీ నివాసముంటున్న కళ్యాణ్‌నగర్‌లోని శ్రీసాయి నిలయానికి ఈ నెల11న పెట్రోల్ వచ్చి అతనిపై దాడికి యత్నించాడు. ఇరుగు పొరుగు వారు అప్రత్తమై అరుపులు వేయడంతో రవితేజ అక్కడి నుంచి పారిపోయాడు. అదే రోజు వినయ్‌కుమార్ బోరబండ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడు రవితేజ కోసం గాలిస్తున్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220379
9640081203

అడ్డంగా దొరికిన 'రింగ్' మాస్టర్

ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ పేరిట చంద్రబాబు భూ దోపిడీ

- చంద్రబాబు, నారాయణ, లింగమనేని భూములను ఆనుకుని అలైన్‌మెంట్
- ముందుగా అనుకున్న అలైన్‌మెంట్‌కు కన్సల్టెన్సీ ద్వారా రాజముద్ర
- తద్వారా పచ్చ ముఠా భూముల విలువ అమాంతం పెంపు
- రూ.2 వేల కోట్లకుపైగా దోపిడీ
- పూర్తి ఆధారాలతో వెలికి తీసిన సీఐడీ



సాక్షి, అమరావతి: కట్టని రాజధాని.. నిర్మించని ఇన్నర్ రింగ్ రోడ్.. కావేవీ భూ దోపిడీకి అనర్హం అన్నట్టుగా టీడీపీ ప్రభుత్వ హయాంలో సీఎంగా చంద్రబాబు చెలరేగిపోయారు. రాజధాని అమరావతి ముసుగులో యథేచ్ఛగా భూ దందా సాగించారు. కాగితాల మీదే ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌లో ఇష్టానుసారం మార్పులు చేసి, వేల కోట్ల రూపాయలు కొల్లగొట్టడం తనకే సాధ్యమని నిరూపించారు. గత ప్రభుత్వంలో సీఆర్‌డీఏ చైర్మన్‌గా అప్పటి సీఎం చంద్రబాబు, వైఎస్ చైర్మన్‌గా అప్పటి మంత్రి పొంగూరు నారాయణ బరితెగించి పాల్పడ్డ అవినీతి విస్మయ పరుస్తోంది. అందు కోసం లింగమనేని రమేశ్‌తో క్విడ్ ప్రో కోకు పాల్పడిన ఈ కేసులో లోకేష్ కూడా ప్రధాన పాత్ర పోషించారు. చంద్రబాబు బినామీ, సన్నిహితుడు లింగమనేని భూముల మార్కెట్ విలువ రూ.177.50 కోట్ల నుంచి రూ.877.50 కోట్లకు.. రాజధాని నిర్మాణం అనంతరం ఏకంగా రూ.2,130 కోట్లకు చేరేలా ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్‌ను ఖరారు చేయడం భారీ దోపిడీకి నిదర్శనం. ఈ అవినీతి పాపంలో చంద్రబాబు దత్తపుత్రుడు పవన్ కల్యాణ్‌కు కూడా వాటా ఇవ్వడం కొసమెరుపు. ఈ కుంభకోణాన్ని సీఐడీ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) పూర్తి ఆధారాలతో సహా వెలికి తీసి కేసు నమోదు చేసింది.

అలైన్‌మెంట్ బాబుది.. ముద్ర కన్సల్టెన్సీది

అమరావతిలో ఇన్నర్ రింగ్ రోడ్ కోసం సీఆర్‌డీయే అధికారులు 94 కిలోమీటర్ల పొడవుతో అలైన్‌మెంట్ రూపొందించారు. ఆ ప్రకారం అమరావతిలోని చంద్రబాబు, లింగమనేని, నారాయణ కుటుంబాలకు చెందిన భూములకు 3 కి.మీ. దూరం నుంచి పెద్దపరిమి, నిడమర్రు, చిన వడ్లపూడి, పెద వడ్లపూడి మీదుగా ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మించాలి. దాంతో తమ భూముల విలువ పెరగదని గ్రహించిన చంద్రబాబు, నారాయణ.. సీఆర్‌డీయే అధికారులపై మండిపడ్డారు. వారిద్దరి ఆదేశాలతో సీఆర్‌డీయే అధికారులు ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌లో మార్పులు చేశారు. అలైన్‌మెంట్‌ను 3 కిలోమీటర్లు దక్షిణానికి జరిపి.. తాడికొండ, కంతేరు, కాజాలలోని చంద్రబాబు, లింగమనేని కుటుంబాలకు చెందిన 355 ఎకరాలు, హెరిటేజ్ ఫుడ్స్‌కు చెందిన 13 ఎకరాలను ఆనుకుని నిర్మించేలా ఖరారు చేశారు. ఆ విషయాన్ని గోప్యంగా ఉంచి చంద్రబాబు, నారాయణ తమ కుటుంబ సంస్థలు హెరిటేజ్, రామకృష్ణ హౌసింగ్ లిమిటెడ్‌లతోపాటు తమ బినామీ లింగమనేని రమేష్ సంస్థల పేరిట ఇన్నర్ రింగ్ రోడ్డుకు అటూ ఇటూ భారీగా భూములు కొన్నారు. అనంతరం సింగపూర్‌కు చెందిన సుర్బానా జ్యురాంగ్ కన్సల్టెన్సీని రంగంలోకి తెచ్చారు. అప్పటికే ఖరారు చేసిన ఇన్నర్ రింగ్ రోడ్ డిజైన్‌ను అమరావతి మాస్టర్ ప్లాన్‌లో చేర్చారు. అనంతరం ఎస్టీయూపీ అనే కన్సల్టెన్సీని నియమించారు. కానీ మాస్టర్ ప్లాన్‌లో పొందు పరిచిన అలైన్‌మెంట్‌కు అనుగుణంగానే ఉండాలని షరతు విధించారు. అంటే అప్పటికే సీఆర్‌డీయే అధికారుల ద్వారా తాము ఖరారు చేసిన అలైన్‌మెంట్‌నే ఎస్టీయూపీ కన్సల్టెన్సీ ద్వారా ఆమోదించేలా చేశారు.

రూ.177.50 కోట్ల నుంచి రూ.877.50 కోట్లు

ఎత్తుగడల వల్ల చంద్రబాబు, లింగమనేని రమేశ్ కుటుంబాలకు చెందిన భూముల విలువ భారీగా పెరిగింది. ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ఖరారుకు ముందు ఆ ప్రాంతంలో ఎకరా భూమి మార్కెట్ ధర ప్రకారం ఎకరా రూ.50 లక్షలు ఉండేది. ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ తర్వాత మార్కెట్ ధర ప్రకారం ఎకరా రూ.2.50 కోట్లు పలికింది. అంటే 355 ఎకరాల విలువ మార్కెట్ ధర ప్రకారం అమాంతం రూ.887.50 కోట్లకు పెరిగినట్టే. ఇక రాజధాని అమరావతి నిర్మాణం పూర్తయితే ఎకరా విలువ సీడ్ క్యాపిటల్ ప్రాంతంలో రూ.4 కోట్లకు చేరుతుందని సీఎం హోదాలో చంద్రబాబు ప్రకటించారు. ఇన్నర్ రింగ్ రోడ్డును ఆనుకుని ఉన్న భూముల విలువ ఎకరా రూ.6 కోట్లకు చేరుతుందని అంచనా వేశారు. అంటే అమరావతి నిర్మాణం పూర్తయితే ఆ 355 ఎకరాల విలువ ఏకంగా రూ.2,130 కోట్లకు చేరుతుందని అంచనా. మార్కెట్ ధర ప్రకారం హెరిటేజ్ ఫుడ్స్ 9 ఎకరాల విలువ రూ.4.50 కోట్ల నుంచి రూ.22.50 కోట్లకు పెరిగింది. రాజధాని నిర్మాణం పూర్తయితే అది రూ.54 కోట్లకు చేరుతుందని లెక్క తేలింది.

పవన్ కల్యాణ్‌కూ 2.40 ఎకరాల ప్యాకేజీ

జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కూడా ఈ ఇన్నర్ రింగ్ రోడ్డు అవినీతి పాపంలో పిడికెడు వాటా ఇచ్చారు. ఈ రోడ్డు అలైన్‌మెంట్‌కు సమీపంలోనే ఆయనకు 2.4 ఎకరాల భూమి ఉంది. లింగమనేని కుటుంబం నుంచి ఆ భూములను ప్రభుత్వ ధర ప్రకారం ఎకరా రూ.8 లక్షలు చొప్పున కొనుగోలు చేసినట్టు చూపించారు. ల్యాండ్ పూలింగ్ నుంచి మినహాయింపు కల్పించిన భూమినే పవన్ కల్యాణ్‌కు ఇవ్వడం గమనార్హం.

బాబు, నారాయణ ఆస్తుల అటాచ్‌మెంట్

క్విడ్ ప్రో కో కింద చంద్రబాబు పొందిన కరకట్ట నివాసాన్ని, నారాయణ కుటుంబ సభ్యులు సీడ్ క్యాపిటల్‌లో పొందిన 75,888 చదరపు గజాల ప్లాట్లు, కొలు మొత్తంగా పొందిన రూ.1.92 కోట్లను అటాచ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది.

ఐఆర్ఆర్ కేసులో నిందితులు

ఏ–1: చంద్రబాబు, ఏ–2: నారాయణ
ఏ–3: లింగమనేని రమేష్, ఏ–4: లింగమనేని వెంకట సూర్య రాజశేఖర్, ఏ–5: కేపీవీ అంజని కుమార్ (రామకృష్ణ హౌసింగ్ కార్పొరేషన్)
ఏ–6: హెరిటేజ్ ఫుడ్స్, ఏ–7: ఎల్ఈపీఎల్ ప్రాజెక్ట్స్, ఏ–14: లోకేశ్

కృష్ణా నదికి ఇవతలా అవినీతి మెలికలే

- సీఆర్‌డీఏ అధికారులు మొదట రూపొందించిన అలైన్‌మెంట్ ప్రకారం ఇన్నర్ రింగ్ రోడ్డును గుంటూరు జిల్లాలోని అమరావతి నుంచి కృష్ణా జిల్లాలోని నున్న మీదుగా నిర్మించాల్సి ఉంటుంది. అందుకోసం గుంటూరు జిల్లాలోని నూతక్కి – కృష్ణా జిల్లా పెద్దపులిపర్రు మధ్య కృష్ణా నదిపై వంతెన నిర్మించాలి. అక్కడి నుంచి తాడిగడప – ఎనికేపాడు మీదుగా నున్న వరకు ఇన్నర్ రింగ్ రోడ్డు కొనసాగుతుంది. అలా నిర్మిస్తే నారాయణ సంస్థల భవనాలను భూ సేకరణ కింద తొలగించాల్సి వస్తుంది.
- ఈ అలైన్‌మెంట్‌పై నారాయణ సీఆర్‌డీఏ అధికారులపై మండిపడ్డారు. ఆయన ఆదేశాలతో ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌ను 3 కి.మీ. తూర్పు దిశగా మార్చారు. ఆ ప్రకారం గుంటూరు జిల్లాలో రామచంద్రాపురం – కృష్ణా జిల్లా చోడవరం మధ్య వంతెన నిర్మిస్తారు. అక్కడి నుంచి పెనమలూరు మీదుగా నిడమానూరు నుంచి నున్న వరకు ఇన్నర్ రింగ్ రోడ్డును నిర్మిస్తారు. దాంతో నారాయణ కుటుంబానికి చెందిన 9 విద్యా సంస్థల భవనాలను ఆనుకుని ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్ మెంట్‌ను ఖరారు చేశారు.

'హెరిటేజ్ ఫుడ్స్'కు భూములు

- ఐఆర్ఆర్ అలైన్‌మెంట్‌ను మెలికలు తిప్పడం ద్వారా లింగమనేని కుటుంబానికి కల్పించిన ప్రయోజనానికి ప్రతిగా చంద్రబాబు హెరిటేజ్ ఫుడ్స్‌కు భూములు పొందారు. ఈ ప్రక్రియలో అప్పటి హెరిటేజ్‌ఫుడ్స్ డైరెక్టర్ హోదాలో లోకేశ్ కీలక భూమిక పోషించారు. ఐఆర్ఆర్ అలైన్‌మెంట్‌ను ఆనుకుని ఉన్న కంతేరు గ్రామంలో హెరిటేజ్ ఫుడ్స్‌కు 10.4 ఎకరాలు పొందారు.
- 2014 జూన్ నుంచి సెప్టెంబర్ మధ్య ఈ భూములను హెరిటేజ్ ఫుడ్స్ కొనుగోలు చేసినట్టు చూపించారు. అంతే కాకుండా లింగమనేని కుటుంబం నుంచి మరో 4.55 ఎకరాలు కొనుగోలు పేరిట హెరిటేజ్ ఫుడ్స్ దక్కించుకుంది. కానీ అప్పటికే ఈ కుంభకోణం గురించి బయటకు పొక్కడంతో ఆ సేల్ డీడ్‌ను రద్దు చేసుకున్నారు. ఐఆర్ఆర్ అలైన్‌మెంట్‌ను ఆనుకునే లింగమనేని కుటుంబానికి చెందిన 355 ఎకరాలతోపాటు హెరిటేజ్ ఫుడ్స్ భూములు ఉండటం గమనార్హం.
- క్విడ్ ప్రో కోలో భాగంగా లింగమనేని రమేశ్ కృష్ణా నది కరకట్ట మీద ఉన్న తమ బంగ్లాను చంద్రబాబుకు ఇచ్చారు. దీనిపై కేసు నమోదు కావడంతో ఈ వ్యవహారానికి మసి పూసేందుకు చేసిన యత్నాలు బెడిసికొట్టాయి. ఆ బంగ్లాను అద్దెకు ఇచ్చానని లింగమనేని రమేశ్ చెప్పారు. కానీ ఆయన అద్దె వసూలు చేసినట్టుగానీ చంద్రబాబు చెల్లించినట్టుగానీ ఆదాయ పన్ను వివరాల్లో లేవు.
- తర్వాత ఆ ఇంటిని ప్రభుత్వానికి ఉచితంగా ఇచ్చానని చెప్పారు. మరి అప్పటి చంద్రబాబు ప్రభుత్వం నుంచి హెచ్ఆర్‌ఏ ఎందుకు పొందారని ప్రశ్నించేసరికి జవాబే లేదు. దాంతో ఆ బంగ్లాను చంద్రబాబుకు వ్యక్తిగతంగా క్విడ్ ప్రో కో కింద ఇచ్చారన్నది స్పష్టమైంది.


సంక్రాంతి వేడుకలకు ముస్తాబవుతున్న తాడేపల్లిలోని సీఎం జగన్ నివాస ప్రాంగణం

సీఎం జగన్ ఇంట నేడు సంక్రాంతి సంబరాలు

సాక్షి, అమరావతి: ముత్యాల ముగ్గులు, మన సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంట నేడు సంక్రాంతి శోభ వెల్లివిరియనుంది. రైతులు, పల్లె ప్రజలతో కలిసి ఏటా సంక్రాంతి వేడుకలు నిర్వహించుకోవడం సీఎం జగన్‌కు ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది కూడా ఈనెల 14న (ఆదివారం) సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించనున్నారు. నవరత్నాలతో ముఖ్యమంత్రి ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలను అందించిన నేపథ్యంలో గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రాలు, మెడికల్ కాలేజీ, నాడు–నేడు స్కూల్, పాల కేంద్రం నమూనాలు, ఎండ్లబండ్లు, గ్రామీణ ఇళ్లతో పల్లె వాతావరణాన్ని ప్రతిబింబించేలా ఏర్పాట్లుచేశారు. హైదరాబాద్ నుంచి వచ్చిన కళాకారులు వీటిని అద్భుతంగా తీర్చిదిద్దారు. వందేళ్ల క్రితం తిరుమల ఏ విధంగా ఉండేదో అదే తరహాలో ఇక్కడ ప్రత్యేకంగా సెట్టింగ్ ఏర్పాటుచేశారు.

సీఎం జగన్ సంక్రాంతి శుభాకాంక్షలు



సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి అంటేనే అచ్చ తెలుగు పండుగని.. మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే రోజని ఆయనన్నారు. భోగి మంటలు.. రంగవల్లులు.. హరిదాసుల కీర్తనలు.. గంగిరెద్దుల ఆటలు, గాలి పటాల సందళ్లు, పైరుపచ్చల కళకళలు.. రైతు లోగిళ్లలో ధాన్యం రాశులు.. పిండి వంటల ఘుమఘుమలు.. బంధుమిత్రుల సందళ్లతో కనువిందు చేసే మనందరి పండుగ సంక్రాంతి అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

నిరుద్యోగులకు సంక్రాంతి కానుక

- పండుగ తరువాత మెగా డీఎస్సీ నోటిఫికేషన్
- విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడి

సాక్షి, విశాఖపట్నం/సాక్షి, అమరావతి: ఏపీలో టీచర్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ప్రభుత్వం సంక్రాంతి కానుక ప్రకటించింది. పండుగ తరువాత మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. విశాఖ ఎయిర్‌పోర్టులో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉద్యోగాల భర్తీ, విధి విధానాలు త్వరలో ప్రకటిస్తామన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఏ హామీలిచ్చారో వాటన్నింటినీ తూచా తప్పకుండా అమలుచేశారని ఆయన గుర్తుచేశారు. ప్రజాసంకల్ప యాత్రలో ప్రజల సమస్యలను అతి దగ్గరగా చూసి వాటిని వంద శాతం అమలుచేసి దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రికార్డు సృష్టించారన్నారు. మహానేత వైఎస్సార్ హయాంలో ఏపీ అభివృద్ధి బాటపడితే.. ఇప్పుడాయన తనయుడు జగన్ హయాంలో అంతకు రెట్టింపు అభివృద్ధి, సంక్షేమం ఏపీలో జరిగిందన్నారు.

మూడు నెలల క్రితమే వివరాల సేకరణ

మరోవైపు.. అన్ని జిల్లాల్లోను వివిధ మేనేజ్‌మెంట్లలో ఉన్న ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలను అందించాలని మూడునెలల క్రితమే డీఈఓలు, ఆర్జేడీలకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీచేసి, వివరాలు సేకరించింది. డైరెక్ట్ నియామకాలకు అనుగుణంగా పోస్టుల రోస్టర్ రిజిస్టర్లతో సహా సమగ్ర సమాచారాన్ని డీఎస్సీ నోటిఫికేషన్ సూచించిన ప్రొఫార్మాలో తీసుకున్నారు. అన్ని అంశాలను క్రోడీకరించి, ఖాళీల ఆధారంగా ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వనుంది.

16న శ్రీ సత్యసాయి జిల్లాలో ప్రధాని పర్యటన

సాక్షి, అమరావతి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 16వ తేదీన శ్రీ సత్యసాయి జిల్లా పాలసముద్రంలో పర్యటించనున్నారు. ఆరోజు మధ్యాహ్నం ప్రధాని పాలసముద్రంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్‌ను సందర్శిస్తారు. అనంతరం జరిగే సభలో పాల్గొంటారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి శనివారం అధికారులతో సమీక్షించారు. ప్రధాన మంత్రి పర్యటనలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు.

నగర వార్తలు

ప్రజలు కోరుకున్న ప్రభుత్వం వచ్చింది

– ప్రొఫెసర్ కోదండరాం

లక్డీకాపూల్ : ప్రజలు ఏ మార్పుకోసం పోరాటం చేశారో ఆ ప్రభుత్వం వచ్చిందని.. దాన్ని ప్రభుత్వం స్వీకరించడం వరం లాంటిదని టీజేఎస్ అధ్యక్షులు ప్రొ.కోదండరాం అన్నారు. శనివారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని ।పాత పెన్షన్ సాధన సమితి౹ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజూ అధికారుల వద్దకు వెళ్లడం కొత్తగా ఉందని.. వాస్తవానికి అధికారులను గౌరవించినట్ట వుతుందన్నారు. అందరం కలిసి 3, 4 డిమాండ్లను ముందుంచితే పరిష్కారం చేస్తారన్నారు. పాత పెన్షన్‌ను అమలు చేయాలని కోరుతూ ఓపీఎస్‌ను పునరుద్ధించాల్సిందేనన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లు రవి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సీపీఎస్ నుంచి ఓపీఎస్ తెస్తామని చెప్పామని.. దాన్ని మేనిఫెస్టోలో చెప్పామని గుర్తు చేశారు. సీపీఎస్ నుంచి ఓపీఎస్ విషయం సీఎం దృష్టికి తీసుకెళ్లి ప్రయత్నం చేస్తామన్నారు. దంపతులు ఇద్దరూ ఉపాధ్యాయులైతే సమీప గ్రామాల్లోనైనా ఉంచాలన్నారు. టీఆర్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్, సమితి కో ఆర్డినేటర్ బి.కృష్ణ మూర్తి, ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, డిగ్రీ లెక్చరర్ల సంఘం నేత కిషోర్ పాల్గొన్నారు.

టోస్ట్ మాస్టర్స్ క్లబ్ ఆధ్వర్యంలో 'లీడర్‌షిప్ కాంక్లేవ్'



సాక్షి, సిటీ బ్యూరో: ప్రస్తుత తరుణంలో ప్రపంచాన్ని కొత్త మలుపులు తిప్పుతున్న కృత్రిమ మేథ, రిస్క్ మేనేజ్‌మెంట్, జీవన ఉపాధి నైపుణ్యాలను యువతరం ఉద్యోగులు, ఎంటర్ ప్రెన్యూర్లు పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని 'లీడర్‌షిప్ కాంక్లేవ్'లో పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. టోస్ట్ మాస్టర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం మాదాపూర్ లోని కేరలోన్ గ్లోబల్ సొల్యూషన్స్ కార్యాలయంలో లీడర్‌షిప్ కాంక్లేవ్‌ను నిర్వహించారు. ఈ కాంక్లేవ్ లో కేరలోన్ గ్లోబల్ సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రసాద్, టోస్ట్‌మాస్టర్స్ రీజియన్ 13 అడ్వైజర్ నిలేష్ అగర్వాల్, టాటా ఏరో స్పేస్ అండ్ డిఫెన్స్‌కి చెందిన జియోగ్రఫీ హెడ్ కపిల్ మహాజన్, ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్ అండ్ కాగ్నిటివ్ ఇంజినీరింగ్ గ్లోబల్ హెడ్ ఆఫ్ ఏఐ సిటిఈ సూర్య ప్రభ వడ్లమని పాల్గొని చర్చించారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి

కేంద్ర మంత్రి రాజ్‌కుమార్‌సింగ్


స్టాళ్లను పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి



కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి రాజ్‌కుమార్‌సింగ్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందాల్సిన అవసరం ఉందని కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి రాజ్‌కుమార్‌సింగ్ అన్నారు. శనివారం బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య పార్కు వద్ద ఎస్‌బీఐ తదితర బ్యాంకుల ఆధ్వర్యంలో వికాసిత్ భారత్ సంకల్ప యాత్ర పేరిట అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి రాజ్‌కుమార్ సింగ్ మాట్లాడుతూ.. ముద్ర యోజన ద్వారా లబ్ధిదారులకు బ్యాంకులు రుణాలు ఇవ్వడం అభినందనీయమన్నారు. పేదలు అభివృద్ధి చెందడానికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందన్నారు. కొత్త వ్యాపారం చేసుకునే వారు స్టాండ్ అప్ ఇండియా ద్వారా బ్యాంకుల ద్వారా రుణం పొందవచ్చునని సూచించారు. ఎలాంటి సెక్యూరిటీ లేకుండా స్ట్రీట్ వెండర్స్‌కు కూడా రుణాలు ఇస్తున్నారని అంతేకాకుండా పేద వారికి 436 రూపాయలు సంవత్సరానికి కడితే రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ కూడా ఇస్తుందని తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ప్రతి ఒక్కరూ రూ.1.25 లక్షలు పొందవచ్చునని ఇప్పటికే 3 లక్షలకు పైగా లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు సంబంధించిన బ్రోచర్‌ను కేంద్ర మంత్రి రాజ్ కుమార్‌సింగ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ జనరల్ మెనేజర్ దెబాశిష్ మిత్ర, డిప్యూటీ జనరల్ మేనేజర్ మోహన్‌దాస్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ రమేష్‌రామ్, రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ కె.రవిచారి పాల్గొన్నారు.



నృత్యం.. అద్భుతం

మాదాపూర్: విద్యార్థులు ప్రదర్శించిన నాటక, నృత్య ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. మాదాపూర్‌లోని శిల్పకళావేదికలో అభ్యాస ఇంటిల్ రెసిడెన్షియల్ స్కూల్ 27వ హేమంత్ ఉత్సవ్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. 300 మంది విద్యార్థులతో మెగా ఒపెరా, భారతీయ డీఎస్‌ఏ కార్యక్రమాలను ప్రదర్శించి అలరించారు. అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపన నేపథ్యంలో భాగంగా భారతీయం డీఎస్‌ఏ ఒపెరా నిర్వహించారు. స్కూల్ సీఈఓ వానాయక కల్లెట్ల పాల్గొన్నారు.



సందర్శకులతో కిక్కిరిసిన ఎగ్జిబిషన్

అబిడ్స్: ఎగ్జిబిషన్‌లో సందర్శకులు పోటెత్తారు. అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనశాల (నుమాయిష్)కు పెద్ద ఎత్తున సందర్శకులు తరలివచ్చారు. శనివారం వీకెండ్, సెలవుదినం కావడంతో నగరంలోనే కాక పలు ప్రాంతాల నుంచి సందర్శకుల రాకతో ఎగ్జిబిషన్ స్టాల్స్, ఇతర ప్రాంతాలు కిటకిటలాడాయి. శనివారం ఒక్కరోజు దాదాపు 80 వేల మంది ఎగ్జిబిషన్‌ను సందర్శించినట్లు ఎగ్జిబిషన్ బుకింగ్ కన్వీనర్ టి.చంద్రశేఖర్ తెలిపారు. ఎగ్జిబిషన్ అజంతాగేట్, మాలకుంట, గాంధీభవన్ గేట్ల వద్ద రాత్రి వేళ విపరీతమైన రద్దీ ఏర్పడింది. ఎగ్జిబిషన్ ప్రధాన ముఖద్వారం అజంతా గేటు వద్ద ఎగ్జిబిషన్ సొసైటీ వాలంటీర్స్ సబ్‌కమిటీ కన్వీనర్ ఆర్.సుఖేష్‌రెడ్డి సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. ఎగ్జిబిషన్ పరిసర ప్రాంతాలన్ని సీసీ కెమెరాల ద్వారా బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ శంకర్ ఆధ్వర్యంలో నిఘా ఏర్పాట్లు పర్యావేక్షించారు. పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

పర్యాటకుల సందడి

చార్మినార్: ప్రస్తుతం సంక్రాంతి సెలవులు కావడంతో పాతబస్తీలోని పర్యాటక ప్రాంతాలన్నీ సందర్శకులతో కిటకిటలాడుతున్నాయి. శనివారం పాతబస్తీలో సందర్శకులు సందడి చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పాతబస్తీలోని పర్యాటక స్థలాలు సందర్శకులతో కళకళలాడాయి. తమ కుటుంబ సభ్యులతో కలిసి పాతబస్తీలోని చార్మినార్, సాలార్‌జంగ్ మ్యూజియం, చౌమహల్లా ప్యాలెస్, జూ పార్కు, నిజాం మ్యూజియం, మక్కా మసీదులను సందర్శించారు. సెల్ఫీలు దిగి సరదాగా గడిపారు.



ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్లు ఉపయోగించాలి

ఎంపీజే రౌండ్ టేబుల్ సమావేశంలో మేధావుల డిమాండ్.


సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్

చార్మినార్: ఈవీఎంల కన్నా బ్యాలెట్ పేపర్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని..రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్‌లు ఆశించిన ఫలితాలిస్తాయని జస్టిస్ చంద్రకుమార్ అభిప్రాయపడ్డారు. మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్(ఎంపీజే) ఆధ్వర్యంలో పాతబస్తీ పురానీహవేలీలోని కార్యాలయంలో 'బ్యాలెట్ పేపర్ తెండి–ఈవీఎంను తొలగించండి' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఎంపీజే జిల్లా స్థాయి నాయకులతో పాటు పలు సామాజిక సంస్థల ప్రతినిధులు,మేధావులు,అడ్వకేట్లు పాల్గొని రానున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరగడానికి బ్యాలెల్ పేపర్ తీసుకురావడం అవశ్యమని తమ అభిప్రాయాలను తెలియజేశారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ..ప్రపంచంలో అభివృద్ధి చేందిన దేశాలలో సైతం సార్వత్రిక ఎన్నికలకు బ్యాలెట్ పేపర్ ఉపయోగిస్తుండగా.. మన దేశంలో ఎందుకు ఉపయోగించ కూడదన్నారు. ఎంపీజే ప్రధాన కార్యదర్శి సలీముల్ హిందీ కన్వీనర్‌గా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది కరుణాకర్‌రెడ్డి,డాక్టర్ ఆతిఫ్ ఇస్మాయిల్,షానవాజ్ ఫాతిమ,రాజారావు తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఇంజినీర్స్ ప్రోగ్రామ్ ప్రారంభం


విమెన్స్ ఇంజనీర్స్ ప్రోగ్రామ్ 5వ ఎడిషన్‌లో చేరిన విద్యార్థినులు

- గూగుల్ సహకారంతో టాలెంట్‌స్ప్రింట్ ద్వారా దరఖాస్తుల ఆహ్వానం
- దరఖాస్తు చేసుకోవడానికి జనవరి 18 చివరి తేదీ

రాయదుర్గం: నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగే టాలెంట్ స్ప్రింట్ సంస్థ గూగుల్ సంస్థతో కలిసి వినూత్న కోర్సుకు శ్రీకారం చుట్టనున్నారు. 'మహిళా ఇంజనీర్స్ ప్రొగ్రామ్' పేరిట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందుకోసం ప్రస్తుతం అర్హులైన మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ చదివే మహిళా విద్యార్థుల నుంచి దరఖాస్తులను కోరుతున్నారు. 200 సీట్లను అందించేందుకు ఏర్పాటు చేశారు. ఈ ప్రోగ్రామ్‌లో చేరే విద్యార్థులకు వంద శాతం స్కాలర్ షిప్ ఉంటుంది. అదనంగా నగదు స్కాలర్‌షిప్ సదుపాయం కూడా ఉంటుంది. ఈ ప్రోగ్రామ్ కింద ఇంజనీరింగ్ చేస్తున్న వారికి ప్రోత్సహించాలని నిర్ణయించారు. ఈ ప్రోగ్రామ్‌కు ఎంపికైన విద్యార్థులు గూగుల్ ఇంజనీర్లతో మెంటర్‌షిప్ ప్రోగ్రామ్‌లు, నెట్‌వర్కింగ్ ఈవెంట్‌లకు యాక్సెస్ పొందుతారు. మహిళా ఇంజనీర్లు తమ భవిష్యత్తు సాంకేతిక ఉపాధి రంగాలకు బలమైన పునాదిని నిర్మించుకోవడానికి అవకాశం కలుగుతుందని గచ్చిబౌలిలోని టాలెంట్‌స్ప్రింట్ సంస్థ పేర్కొంది. ఈ సందర్భంగా గూగుల్ ఉపాధ్యక్షుడు, జీఎం శివవెకంటరామన్ మాట్లాడుతూ గతంలో కంటే ఇప్పుడు ప్రాతినిధ్య సాంకేతిక పర్యావరణ వ్యవస్థ ముఖ్యమైందన్నారు. ఈ కోర్సులలో చేరేందుకు దరఖాస్తు చేసుకోవడానికి జనవరి 18 చివరి తేదీ అని నిర్వాహకులు తెలిపారు.

మారణహోమాన్ని తక్షణమే ఆపాలి

కవాడిగూడ: గాజాలో పాలస్తీనీయన్లపై జరుగుతున్న మారణహోమం తక్షణమే ఆపాలని, షరతులు లేని కాల్పుల విరమణ జరగాలని కోరుతూ... పాలస్తీనా ప్రజలకు ప్రపంచ దేశాలన్నీ సంఘీభావం ప్రకటించాలని పలు వామపక్ష ప్రజాసంఘాలు, పౌరహక్కులు, ట్రాన్స్ జెండర్, మహిళ, మైనార్టీ, విద్యార్థి యువజన సంఘాలు విజ్ఞప్తి చేశాయి. గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఖండిస్తూ, శాశ్వత కాల్పుల విరమణకు పిలుపునిస్తూ పాలస్తీన ప్రజలతో అంతర్జాతీయ సంఘీభావ దినోత్సవం 'గ్లోబల్ డే ఆఫ్ యాక్షన్ ఫర్ గాజా'ను పురస్కరించుకొని శనివారం ట్యాంక్‌బండ్ లోని మగ్దూమ్ మోహినొద్దీన్ విగ్రహం వద్ద భారీ మానవహారం చేపట్టారు. ఇండియా, పాలస్తీనా జాతీయ పతకాలతో ఇజ్రాయిల్ మారణహోమం ఆపాలని గాజాలోని సామాన్య ప్రజలపై బాంబు దాడులు ఆపి, చిన్నారులను రక్షించాలని ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా పాలస్తీనకు సంఘీభావంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అఖిల భారత ప్రగతిశీల ఫోరం తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ వీఎస్ బోస్ మాట్లాడుతూ... ఇజ్రాయిల్ బాంబు దాడులతో సామాన్య పాలస్తీనీయన్లు చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ మానవహారం చేస్తున్న సమయంలో పోలీసులు అడ్డుకోవడంతో మగ్దుమ్ మోహిన్‌ఉద్దీన్ విగ్రహం వద్ద ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ సందర్భంగా పలువురు నిరసన కారులను పోలీసులు అరెస్టు చేశారు. మహిళా సమాఖ్య రాష్ట్ర నేత డి.కృష్ణకుమారి, వీక్షణం మాసపత్రిక ఎడిటర్ వేణుగోపాల్, పీవోడబ్ల్యూ జాతీయ నాయకురాలు సంధ్య పాల్గొన్నారు.



రన్నరప్‌గా బోపన్న జోడి

కొత్త ఏడాదిని టైటిల్‌తో ప్రారంభించాలనుకున్న భారత వెటరన్ టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్నకు నిరాశే ఎదురైంది. అడిలైడ్ ఇంటర్నేషనల్ ఏటీపీ -250 టోర్నీలో బోపన్న - మాథ్యూ ఎబ్డెన్ (ఆస్ట్రేలియా) జోడి రన్నరప్‌గా నిలిపెట్టుకుంది. శనివారం జరిగిన ఫైనల్లో మూడో సీడ్ రాజీవ్ రామ్ (అమెరికా) - జో సాలిస్‌బరీ ద్వయం 7-5, 5-7, 11-9తో రెండో సీడ్ బోపన్న - ఎబ్డెన్‌పై విజయం సాధించింది. బోపన్న జంట 12 ఏస్‌లు సంధించినా లాభం లేకపోయింది. తొలి సెట్‌లో ఒక దశలో 4-0తో ఆధిక్యంలో ఉండి కూడా బోపన్న టీమ్ దానిని చేజార్చుకుంది. రెండో సెట్‌లో స్కోరు 5-5తో సమంగా ఉన్న సమయంలో ప్రత్యర్థి గేమ్‌ను బ్రేక్ చేసి ముందంజ వేసిన రోహన్ - ఎబ్డెన్ ఆ తర్వాత సెట్‌ను గెలుచుకున్నారు. మూడో సెట్ టైబ్రేకర్‌తో చివరకు రాజీవ్ - సాలిస్‌బరీదే పైచేయి అయింది. ఒక గంటా 38 నిమిషాల పాటు సాగిన ఈ హోరాహోరీ పోరులో 5 డబుల్ ఫాల్ట్‌లు చేసి కూడా ఈ జంట గట్టెక్కింది.

ఆరు గేమ్ పాయింట్లు కాపాడుకొని...



- ఫైనల్లో సాత్విక్ - చిరాగ్ జోడి
- మలేసియా ఓపెన్ బ్యాడ్మింటన్

కౌలాలంపూర్: అంతర్జాతీయ బ్యాడ్మింటన్ వేదికపై మరో టైటిల్ సాధించేందుకు భారత ఆటగాళ్లు సాత్విక్ సాయిరాజ్ - చిరాగ్ శెట్టి అడుగు దూరంలో నిలిచారు. బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ -1000 టోర్నీ మలేసియా ఓపెన్‌లో ఈ జోడి ఫైనల్లోకి అడుగు పెట్టింది. ఆరు గేమ్ పాయింట్లు కాపాడుకోవడంతో పాటు ఆపై మరో రెండు పాయింట్లు గెలుచుకొని విజయాన్ని సొంతం చేసుకుంది. రెండో సీడ్ సాత్విక్ - చిరాగ్ 21-18, 22-20 స్కోరుతో ఆరో సీడ్, కొరియాకు చెందిన కాంగ్ మిన్ హ్యూక్ - సియో స్యూంగ్ జాను చిత్తు చేశారు. 47 నిమిషాల పాటు సాగిన మ్యాచ్ సాగింది.

తొలి గేమ్ ఆరంభంలో భారత ఆటగాళ్ల ఆధిక్యం సాగింది. చక్కటి ర్యాలీలతో వీరిద్దరు 9-5తో ముందంజ వేయగా వరుసగా నాలుగు పాయింట్లతో కొరియా ద్వయం స్కోరును సమం చేసింది. అయితే 11-9తో, ఆపై 13-12తో మన జట్టు ఆధిక్యం ప్రదర్శించింది. వరుస పాయింట్లతో 17-13 వరకు దూసుకెళ్లిన చిరాగ్ - సాత్విక్ దానిని కొనసాగించారు. రెండో గేమ్ మాత్రం హోరాహోరీగా సాగింది. అనంతరం 9-4తో...11-6తో ఆధిక్యం చూపించిన కొరియా ఆటగాళ్లు ఒక దశలో 17-11తో గేమ్‌పై పట్టు బిగించారు. ఈ సమయంలో భారత్ కోలుకునే ప్రయత్నం చేసినా 20-14తో గేమ్ గెలిచే స్థితికి కొరియా చేరింది. అయితే ఇక్కడే మ్యాచ్ మలుపు తిరిగింది. ఒకటి కాదు రెండు కాదు...వరుసగా ఎనిమిది పాయింట్లు సాధించిన సాత్విక్ - చిరాగ్ సంచలనం సృష్టించారు. నేడు జరిగే ఫైనల్లో చైనాకు చెందిన టాప్ సీడ్ జంట లియాంగ్ వి కెంగ్ - వాంగ్ చాంగ్‌తో సాత్విక్ - చిరాగ్ తలపడతారు. గతంలో ఈ రెండు జోడీల మధ్య 4 మ్యాచ్‌ల జరగ్గా...భారత ద్వయం 1 మ్యాచ్‌లో గెలిచి 3 మ్యాచ్‌లలో ఓడింది.


రోహిత్, దూబే

సిరీస్ గెలిచే లక్ష్యంతో...

- నేడు భారత్, అఫ్గనిస్తాన్ రెండో టి20
- బరిలోకి దిగనున్న విరాట్ కోహ్లి
- రా.7 గం.నుంచి స్పోర్ట్స్ 18, జియో సినిమాలో ప్రత్యక్ష ప్రసారం

ఇండోర్: బ్యాటింగ్‌కు బాగా అనుకూలమైన పిచ్, వేగవంతమైన అవుట్‌ఫీల్డ్, చిన్న బౌండరీలు...ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలో పరుగుల వరదకు రంగం సిద్ధమైంది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా నేడు ఇక్కడ జరిగే రెండో టి20 మ్యాచ్‌లో భారత్, అఫ్గనిస్తాన్ తలపడనున్నాయి. తొలి మ్యాచ్‌ను గెలిచి 1-0తో ముందంజలో ఉన్న భారత్ ఈ మ్యాచ్‌నూ సొంతం చేసుకొని సిరీస్‌ను తమ ఖాతాలో వేసుకోవాలని భావిస్తోంది.

భారత తుది జట్టులో స్వల్ప మార్పులు జరగనున్నాయి. గత మ్యాచ్ ఆడని విరాట్ కోహ్లి ఇప్పుడు బరిలోకి దిగుతున్నాడు. మరో 35 పరుగులు చేస్తే కోహ్లి టి20 క్రికెట్‌లో 12 వేల పరుగులు పూర్తి చేసుకున్న తొలి భారత ఆటగాడిగా నిలుస్తాడు. కోహ్లి రాకతో గిల్‌ను పక్కన పెట్టడం ఖాయం. అయితే ఓపెనర్ యశస్వి గాయంనుంచి కోలుకుంటే జట్టులోకి వస్తాడు. లేదంటే గిల్‌కు మరో అవకాశం దక్కుతుంది. బౌలింగ్‌లో కూడా లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్‌కు బదులుగా కుల్దీప్ యాదవ్ మ్యాచ్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాడు. పేస్ విభాగంలోనూ మార్పు అవసరం అనుకుంటే ముకేశ్‌ను పక్కన పెట్టి టీమ్ మేనేజ్‌మెంట్ అవేశ్‌కు చాన్స్ ఇవ్వవచ్చు. మరో వైపు అఫ్గనిస్తాన్ మరో సారి తమ స్పిన్‌నే బలంగా నమ్ముకుంటోంది. ముజీబ్, నబీలు కొనసాగనుండగా ముగ్గురు పేసర్లు ఫజల్, నవీన్, గుల్బదిన్‌లు భారత్ బలమైన బ్యాటింగ్ లైనప్‌ను ఎంత వరకు నిలువరిస్తారనేది చూడాలి. మిడిలార్డర్‌లో రహ్మత్ స్థానంలో దూకుడైన బ్యాటర్ అయిన హజ్రతుల్లా జట్టులోకి వస్తాడు. సంచలన ప్రదర్శనతో సిరీస్‌ను సమం చేయాలని అఫ్గన్ జట్టు భావిస్తోంది.

భారత్ పరాజయం



రాంచీ: మహిళల హాకీ ఒలింపిక్ క్వాలిఫయింగ్ టోర్నీని భారత జట్టు ఓటమితో మొదలు పెట్టింది. శనివారం జరిగిన తమ తొలి మ్యాచ్‌లో భారత్ 0-1 తేడాతో అమెరికా చేతిలో పరాజయంపాలైంది. అమెరికా తరఫున 16వ నిమిషంలో తామెర్ అబిగైల్ ఏకైక గోల్ నమోదు చేసింది. తొలి క్వార్టర్ హోరాహోరీ సాగి ఒక్క గోల్ కూడా నమోదు కాకపోగా, రెండో క్వార్టర్ ఆరంభంలోనే యూఎస్ ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత భారత మహిళలు ఎన్ని ప్రయత్నాలు చేసినా స్కోరును సమం చేయలేకపోయారు. దురదృష్టవశాత్తూ ఆరు పెనాల్టీ అవకాశాలు వచ్చినా... ఒక్కదానిని కూడా గోల్‌గా మలచలేక భారత్ వృథా చేసుకుంది. నేడు జరిగే తమ తర్వాతి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌తో భారత్ తలపడుతుంది.

జైపూర్ పాంథర్స్ గెలుపు

జైపూర్: సొంతగడ్డపై జైపూర్ పింక్ పాంథర్స్ వరుసగా రెండో విజయంతో సత్తా చాటింది. ప్రొ కబడ్డీ లీగ్‌లో భాగంగా శనివారం జరిగిన మ్యాచ్‌లో జైపూర్ 36-34 స్కోరుతో పుణేరీ పల్టన్‌ను ఓడించింది. జైపూర్ తరఫున కెప్టెన్ అర్జున్ దేశ్వాల్ 16 పాయింట్లతో చెలరేగాడు. పుణేరీ ఆటగాళ్లలో కెప్టెన్ అస్లామ్ ముస్తఫా 8 పాయింట్లతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

పాయింట్ల పట్టిక PKL

జట్టు	ఆ	గె	ఓ	టై	పా
పుణేరి పల్టన్	12	10	2	0	52
జైపూర్ పింక్ పాంథర్స్	12	8	2	2	48
దబంగ్ ఢిల్లీ	11	7	3	1	40
గుజరాత్ జెయింట్స్	12	7	5	0	39
యు ముంబా	11	6	4	1	35
హరియాణా స్టీలర్స్	11	6	4	1	34
బెంగళూరు బుల్స్	12	5	7	0	31
పట్నా పైరేట్స్	11	5	6	0	29
బెంగాల్ వారియర్స్	11	4	5	2	28
యూపీ యోధాస్	12	3	8	1	21
తమిళ్ తలైవాస్	11	3	8	0	19
తెలుగు టైటాన్స్	12	1	11	0	10

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు

ఆసీస్ చేతిలో భారత్ ఓటమి

ఆసియాన్ కప్ ఫుట్‌బాల్


ఇర్విన్

దోహా (ఖతర్): ఆసియాన్ కప్ ఫుట్‌బాల్ టోర్నీని భారత జట్టు పరాజయంతో ప్రారంభించింది. శనివారం జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 2-0 గోల్స్ తేడాతో భారత్‌ను ఓడించింది. ఆసీస్ తరఫున 50వ నిమిషంలో జాక్సన్ ఇర్విన్, 73వ నిమిషంలో జోర్డాన్ బాస్ గోల్స్ సాధించారు. ఆసీస్ ఆటను దూకుడుగా ప్రారంభించింది. ఆరంభంలోనే అజీజ్ బెహిచ్ కొట్టిన షాట్ గోల్ పోస్ట్‌కు దూరంగా వెళ్లిపోగా, గుడ్‌విన్ ఇచ్చిన ఫ్రీకిక్‌ను హెడర్‌తో గోల్ చేయడంలో డ్యూక్ విఫలమయ్యాడు. 16వ నిమిషంలో భారత్‌కు గోల్ చేసేందుకు మంచి అవకాశం లభించింది. నిఖిల్ పుజారి క్రాసింగ్ పాస్ అందించగా, కెప్టెన్ సునీల్ ఛెత్రి దానిని గోల్‌గా మలచడంలో విఫలమయ్యాడు. తొలి అర్ధ భాగంలో ఆసీస్‌ను నిలువరించడంలో భారత గోల్‌కీపర్ గుర్‌ప్రీత్ సింగ్ సఫలమయ్యాడు. తమకు లభించిన 11 కార్నర్ కిక్‌లలో ఆసీస్ సఫలం కాలేదు. అయితే రెండో అర్ధభాగం ప్రారంభమైన కొద్ది సేపటికే ఆస్ట్రేలియా పైచేయి సాధించింది. మార్టిన్ బాయెల్ కొట్టిన షాట్‌ను గుర్‌ప్రీత్ ఆపగలిగినా...అక్కడే ఉన్న ఇర్విన్ దానిని గోల్‌గా మలిచాడు. 69వ నిమిషంలో కూడా గోల్ చేసేందుకు చేరువైన భారత్ మళ్లీ విఫలమైంది. స్కోరు సమం చేసేందుకు ఎంత ప్రయత్నించినా లాభం లేకపోయింది. కొద్ది సేపటికే సుభాషిష్ బోస్‌ను తప్పించి ర్యాన్ మెక్‌గ్రీ బంతితో దూసుకెళ్లగా...పోస్ట్‌కు దగ్గరలోనే ఉన్న బాస్ దానిని అందుకొని సునాయాసంగా గోల్ సాధించాడు. తమ తర్వాతి మ్యాచ్‌లో గురువారం ఉజ్బెకిస్తాన్‌తో తలపడుతుంది.

హైదరాబాద్ ఘన విజయం

ఇన్నింగ్స్, 81 పరుగులతో మేఘాలయ చిత్తు


మిలింద్

షిల్లాంగ్: రంజీ ట్రోఫీ 'ప్లేట్' గ్రూప్‌లో హైదరాబాద్‌లో వరుసగా రెండో ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. గత మ్యాచ్‌లాగే ఈ సారి కూడా రెండు రోజుల్లోనే ముగిసిన పోరులో హైదరాబాద్ జట్టు ఇన్నింగ్స్, 81 పరుగుల తేడాతో మేఘాలయాను చిత్తు చేసింది. ఓవర్‌నైట్ స్కోరు 182/4తో శనివారం ఆట కొనసాగించిన హైదరాబాద్ తమ తొలి ఇన్నింగ్స్‌ను 7 వికెట్ల నష్టానికి 346 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. రోహిత్ రాయుడు (216 బంతుల్లో 124 నాటౌట్; 12 ఫోర్లు, 3 సిక్స్‌లు) సెంచరీ పూర్తి చేసుకోగా, దూకుడుగా ఆడిన సీవీ మిలింద్ (38 బంతుల్లో 50 నాటౌట్; 8 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీ సాధించాడు. హైదరాబాద్‌కు 235 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. అనంతరం మేఘాలయ తమ రెండో ఇన్నింగ్స్‌లో 36.1 ఓవర్లలో 154 పరుగులకే కుప్పకూలింది. జస్కిరత్ సింగ్ (53), కిషన్ లింగ్డో (47) రాణించారు. తనయ్ త్యాగరాజన్ 3 వికెట్లు పడగొట్టగా...రవితేజ, మిలింద్ చెరో 2 వికెట్లు తీశారు.

ఆంధ్ర 98/3

ముంబై: 'ఎలైట్' డివిజన్‌లో భాగంగా ముంబైతో జరుగుతున్న మ్యాచ్‌లో ఆంధ్ర తడబడింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆంధ్ర తమ తొలి ఇన్నింగ్స్‌లో 3 వికెట్లు కోల్పోయి 98 పరుగులు చేసింది. జ్ఞానేశ్వర్ (23), విహారి (6), షేక్ రషీద్ (3) వెనుదిరగ్గా...ప్రశాంత్ కుమార్ (59 నాటౌట్), రికీ భుయ్ (4 నాటౌట్) క్రీజ్‌లో ఉన్నారు. అంతకు ముందు 281/6తో ఆట కొనసాగించిన ముంబై తమ మొదటి ఇన్నింగ్స్‌లో 395 పరుగులకు ఆలౌటైంది. తనుష్ కొటియన్ (54), మోహిత్ అవస్థి (53) అర్ధ సెంచరీలు చేశారు. ఆంధ్ర బౌలర్లలో నితీశ్ కుమార్ రెడ్డి 5 వికెట్లు పడగొట్టగా...షోయబ్, లలిత్ చెరో 2 వికెట్లు తీశారు. ప్రస్తుతం ఆంధ్ర మరో 297 పరుగులు వెనుకబడి ఉంది.


ఒలింపిక్ బెర్త్ నంబర్ 17

- షూటర్ విజయ్‌వీర్‌కు రజతం
- ఆసియా ఒలింపిక్ క్వాలిఫయింగ్



జకార్తా: పారిస్ ఒలింపిక్స్ షూటింగ్ విభాగంలో భారత్‌నుంచి మరో బెర్త్ ఖాయమైంది. పురుషుల 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ ఈవెంట్‌లో విజయ్‌వీర్ సిద్ధూ ఈ కోటాను ఖాయం చేశాడు. దీంతో భారత్ నుంచి పాల్గొనే షూటర్ల సంఖ్య 17కు పెరిగింది. ఆసియా ఒలింపిక్ క్వాలిఫయర్స్ టోర్నీలో విజయ్‌వీర్ శనివారం రజత పతకం గెలుచుకున్నాడు. అయితే పతకం గెలుచుకోవడానికి ముందే అతనికి ఒలింపిక్ బెర్త్ ఖాయమైంది. క్వాలిఫయింగ్ దశలో 577 పాయింట్లు సాధించిన విజయ్‌వీర్ నాలుగో స్థానంలో నిలిచాడు. ఫైనల్‌కు చేరిన ఆరు గురిలో నలుగురికి ఒలింపిక్స్‌కు అర్హత సాధించే అవకాశం ఉండగా అతనికి ఈ చాన్స్ లభించింది. చండీగఢ్‌కు చెందిన 21 ఏళ్ల వీర్ గత ఏడాది హాంగ్జూ ఆసియా క్రీడల్లో కాంస్యం సాధించాడు. మరో వైపు మహిళల 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్స్ వ్యక్తిగత విభాగంలో భారత్‌కు 2 పతకాలు లభించాయి. ఈ ఈవెంట్‌లో సిఫ్ట్‌కౌర్ రజతం గెలుచుకోగా, ఆషి చౌక్సీకి కాంస్యం దక్కింది.

సినిమా



లోహ్రీ రోజు దానం చేయాలి - అమితాబ్ బచ్చన్

సంక్రాంతి పండగ సంబరాలు ఆరంభమయ్యాయి. కొందరు బాలీవుడ్ స్టార్స్ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.

''అందరికీ లోహ్రీ (భోగి పండగ) శుభాకాంక్షలు. లోహ్రీ అంటే నాకు చాలా విషయాలు గుర్తుకొస్తాయి. లోహ్రీ రోజు జానపద కళాకారులు 'లోహ్రీ దా టక్కా దే, రబ్ యానూ బచ్చా దే' అంటూ పాటలు పాడుకుంటూ ఇంటింటికీ వచ్చినప్పుడు వారికి దానం ఇవ్వడం ఆనవాయితీ. నా చిన్నప్పుడు మా అమ్మగారు ఇలా పండగ తాలూకు విషయాలు చెప్పేవారు'' అని సోషల్ మీడియా ద్వారా అమితాబ్ బచ్చన్ షేర్ చేశారు. ''లోహ్రీ తాలూకు వెచ్చదనాన్ని, పండగ సందర్భంగా మా అమ్మగారు చేసిన స్వీట్స్‌ని తలుచుకుంటున్నాను. ఇరుగు పొరుగుతో పంచుకున్న నవ్వులతో నా మనసు నిండిపోయేది. నేటి బిజీ జీవితంలో అప్పటి ఆనందకర సాధారణ రోజులను తలచుకుని, ఆనందిస్తున్నాను. అందరి జీవితాల్లో లోహ్రీ ఆనందం నింపాలని కోరుకుంటున్నా'' అని సన్నీ డియోల్ పేర్కొన్నారు. ఇంకా అక్షయ్ కుమార్, సంజయ్ దత్, విక్కీ కౌశల్, ఇషా డియోల్, నేహా ధూపియా వంటి తారలు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.


సన్నీ డియోల్


అల్లు అర్జున్

టార్గెట్ ఫిక్స్

టార్గెట్ ఫిక్స్ చేశాడు పుష్పరాజ్. హీరో అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్ కలయికలో రూపొందుతున్న తాజా చిత్రం 'పుష్ప'. ఈ సినిమా తొలి భాగం 'పుష్ప: రైజ్' ఘనవిజయం సాధించడంతో, మలి భాగం 'పుష్ప: ది రూల్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్‌తో బిజీగా ఉన్నారు అల్లు అర్జున్, సుకుమార్. యాభై శాతానికి పైగా సినిమా పూర్తయింది. బ్యాలెన్స్ షూటింగ్‌ను మే నెలాఖరుకల్లా పూర్తి చేసేలా టార్గెట్ ఫిక్స్ చేసుకుని, అందుకు అనుగుణంగా సుకుమార్ షూటింగ్ ప్లాన్ సిద్ధం చేశారని సమాచారం. వీలైనంత త్వరగా షూటింగ్ పూర్తి చేసి, ఈ సినిమా వీఎఫ్ఎక్స్, ఎడిటింగ్ వర్క్స్‌పై మరింత ఫోకస్ పెట్టాలని సుకుమార్ భావిస్తున్నారట. 'పుష్ప' సినిమాలో పుష్పరాజ్ పాత్రలో నటిస్తున్న అల్లు అర్జున్‌కు జోడీగా శ్రీవల్లి పాత్రలో రష్మికా మందన్నా నటిస్తున్నారు. ఫాహద్ ఫాజిల్, జగపతిబాబు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాకు దేవీశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఆగస్టు 15న విడుదల కానుంది.

బాగుండే ఏ సినిమానీ ఎవరూ ఆపలేరు - నిర్మాత 'దిల్' రాజు

''ఇండస్ట్రీలో ఎవరికి ఎవరూ శత్రువులు కాదు.. మిత్రులు కాదు. సినిమా అంటే వ్యాపారం. వ్యాపార కోణంలో కొన్ని సమీకరణాలు ఉంటాయి. ప్రతి సంక్రాంతికి మా మధ్య వార్స్ జరగడం సాధారణమే. అయితే బాగుండే ఏ సినిమానీ ఎవరూ ఆపలేరు'' అని నిర్మాత 'దిల్' రాజు అన్నారు. మహేశ్‌బాబు హీరోగా నటించిన చిత్రం 'గుంటూరు కారం'. శ్రీలీల హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాలో మీనాక్షీ చౌదరి, రమ్యకృష్ణ, ప్రకాశ్‌రాజ్, జయరాం కీలక పాత్రలు పోషించారు. సూర్యదేవర రాధాకృష్ణ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 12న విడుదలైంది. ఈ సందర్భంగా శనివారం జరిగిన ఈ సినిమా విలేకర్ల సమావేశంలో నిర్మాత, పంపిణీదారుడు 'దిల్' రాజు మాట్లాడుతూ– ''గుంటూరు కారం' నైట్ షోలకు కాస్త నెగటివ్ టాక్ వచ్చింది. కానీ షో బై షో పాజిటివ్‌గా మారుతోంది. సినిమాలో మహేశ్‌బాబుగారి క్యారెక్టరైజేషన్ బాగుంది. తల్లీకొడుకుల ఎమోషనల్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మూవీ 'గుంటూరు కారం'. నేను థియేటర్‌లో సినిమా చూశాను. ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తున్నారు. 'బాగోలేదంట' అనే టాక్ విని ప్రేక్షకులు ఆ సినిమాకు వెళ్లి, చూసిన తర్వాత అవి బ్లాక్‌బస్టర్స్ అయిన సినిమాలు కొన్ని ఉన్నాయి. ఓ సినిమాకు ఉన్న నెగటివ్ టాక్స్ కలెక్షన్స్ చూసిన తర్వాతే పోతాయి. ఫైనల్ నంబర్స్‌ని పండగ తర్వాత చెబుతాం'' అన్నారు. ''ఈ పండక్కి ఫ్యామిలీతో కలిసి థియేటర్స్‌లో 'గుంటూరు కారం' చూడండి. ప్రేక్షకులు ఎంటర్‌టైన్ అవుతారన్న గ్యారంటీ నాది'' అన్నారు సూర్యదేవర నాగవంశీ.


నాగవంశీ, 'దిల్' రాజు

ఆస్కార్ లైబ్రరీలో జోరమ్


'జోరమ్'లో మనోజ్ బాజ్‌పాయ్

హిందీ చిత్రం 'జోరమ్' చరిత్ర సృష్టించింది. ప్రతిష్ఠాత్మకమైన ఆస్కార్ లైబ్రరీలో ఈ సినిమాకు చోటు దక్కింది. దేవాశిష్ మఖిజా దర్శకత్వంలో మనోజ్ బాజ్‌పాయ్, మొహమ్మద్ జీషన్ అయ్యూబ్, తన్నిష్ఠ ఛటర్జీ ప్రధాన పాత్రధారులుగా ఈ సినిమా రూపొందింది. జీ స్టూడియోస్, మఖిజా ఫిలింస్ ఈ సినిమాను నిర్మించాయి. గత ఏడాది ఫిబ్రవరిలో జరిగిన రోటర్‌డామ్ ఇంటర్‌నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, జూన్‌లో సిడ్నీ ఫిల్మ్ ఫెస్టివల్, జూలైలో డర్బన్ ఫిల్మ్ ఫెస్టివల్, అక్టోబరులో 28వ బూసాన్ ఇంటర్‌నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, 59వ చికాగో ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ సినిమా ప్రదర్శితమైంది. థియేటర్స్‌లో గత ఏడాది డిసెంబరు 8న విడుదలైంది. ఈ సినిమాకు విమర్శకుల ప్రశంసలు దక్కినప్పటికీ బాక్సాఫీస్ వద్ద మాత్రం మెరుగైన ఫలితం దక్కలేదు. అయితే తాజాగా ఈ సినిమా వందేళ్ల చరిత్ర ఉన్న ఆస్కార్ లైబ్రరీలో చోటు దక్కించుకుంది. ఈ విషయాన్ని 'ఎక్స్'లో షేర్ చేశారు మనోజ్ బాజ్‌పాయ్. ''నా చిత్రానికి ఇలాంటి గౌరవం దక్కడం సంతోషంగా ఉంది. ఇది యూనిట్ సమష్టి విజయం. మనం ఎంత చేయగలమో మనకే తెలుసు'' అని పేర్కొన్నారు మనోజ్. ఇక ఈ చిత్రకథ విషయానికి వస్తే.. తన కుమార్తె ప్రాణాలను కాపాడటం కోసం ఓ తండ్రి చేసే పోరాటం నేపథ్యంలో సాగే సర్వైవల్ డ్రామాగా 'జోరమ్' తెరకెక్కింది. 2016లో 'తాండవ్' షార్ట్ ఫిల్మ్, 2020 జూన్‌లో 'భోంస్లే' (ఇండియా రిలీజ్) చిత్రాల తర్వాత హీరో మనోజ్ బాజ్‌పాయ్, దర్శకుడు దేవాశిష్ మఖిజా కాంబినేషన్‌లో రూపొందిన మూడో చిత్రం 'జోరమ్'.


ఆలియా భట్


జాన్వీ కపూర్

ఆలియా అవుట్.. జాన్వీ ఇన్?

హిందీలో 'దుల్హనియా' ఫ్రాంచైజీలో వచ్చిన 'హంప్టీ శర్మా కీ దుల్హనియా', 'బద్రీనాథ్ కీ దుల్హనియా' చిత్రాల్లో వరుణ్ ధావన్, ఆలియా భట్ హీరో హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రాలకు శశాంక్ కేతన్ దర్శకత్వం వహించారు. తాజాగా ఈ ఫ్రాంచైజీలో మూడో భాగానికి కేతన్ ప్రయత్నాలు మొదలు పెట్టారని బాలీవుడ్ సమాచారం. వరుణ్ ధావన్, ఆలియా భట్‌లను కూడా సంప్రదించారట. అయితే వరుణ్ ధావన్ సుముఖంగానే ఉన్నా, ఇప్పటికే అంగీకరించిన చిత్రాల కారణంగా ఆలియా మాత్రం ఈ సినిమాలో నటించలేకపోతున్నారట. ఈ నేపథ్యంలో ఈ చాన్స్ జాన్వీ కపూర్‌కు వెళ్లిందట. ఈ సినిమాకు జాన్వీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని, ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ ఊపందుకున్నాయని టాక్. వేసవిలో షూటింగ్ ఆరంభించాలనుకుంటున్నారని సమాచారం.

ఐదు రోజులు గాల్లోనే ఉన్నాను - తేజ సజ్జా

"ప్రతి యాక్టర్ కెరీర్‌లో ఓ బెంచ్ మార్క్ ఫిల్మ్ ఉంటుందంటుంటారు. నా కెరీర్‌లో 'హను–మాన్'ని నా బెంచ్ మార్క్ ఫిల్మ్‌గా ఫీలవుతున్నాను. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాను. క్లైమాక్స్‌లో ఓ సన్నివేశం కోసం రోప్ సాయంతో ఐదు రోజులు గాల్లోనే ఉన్నాను. రెండున్నరేళ్లు ఏ సినిమా ఒప్పుకోలేదు. యాక్టర్‌గా నా కెరీర్ పరంగా, నా వయసు పరంగా ఈ రెండున్నరేళ్ల కాలం చాలా కీలకమైనది. 'హను–మాన్' సక్సెస్ కావడం సంతోషంగా ఉంది" అని తేజ సజ్జా అన్నారు. తేజ సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందిన సినిమా 'హను–మాన్'. కె. నిరంజన్ రెడ్డి నిర్మించిన ఈ సినిమా ఈ నెల 12న విడుదలైంది. 'హను–మాన్'కి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోందని చెబుతూ, శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో తేజ సజ్జా పంచుకున్న విశేషాలు.

- తెలుగుతో పాటు హిందీ, కన్నడ వంటి భాషల్లో కూడా 'హను–మాన్' బాగా ఆడుతున్నందుకు సంతోషంగా ఉంది. గత ఏడాది నుంచి ఇప్పటివరకు ఏ తెలుగు సినిమాకీ రానంత స్పందన ఈ సినిమాకు హిందీలో వస్తోందని చెబుతున్నారు. మా సినిమాకు కాస్త సింపతీ వర్కౌట్ అయ్యిందని అనడం కరెక్ట్ కాదు. ఎందుకంటే మా సినిమా ట్రైలర్, టీజర్ చూసి హిందీ, కన్నడవారు మమ్మల్ని అడిగి సినిమా తీసుకున్నారు. ఏం జరిగినా అంతిమంగా సినిమానే మాట్లాడుతుంది. సినిమానే నిలబడుతుంది. నిర్మాత నిరంజన్‌రెడ్డిగారు, ప్రశాంత్‌వర్మ 'హను–మాన్' సినిమాను బాగా చేశారు.
- 'హను–మాన్' సినిమా సమయంలో నేను ఇతర సినిమాలు ఒప్పుకోకపోవడానికి కారణం ఆ సినిమాల ఇంపాక్ట్ 'హను–మాన్' పై పడకూడదని. ఈ సినిమా సక్సెస్ మా అందరిదీ. ఈ సినిమా యూనిట్ సభ్యులు వారి వారి డిపార్ట్‌మెంట్స్‌లోనే కాక, ఇతర క్రాఫ్ట్స్‌లో కూడా కలుగజేసుకుని బాధ్యతగా చేశారు. ఉదాహరణకు నా లుక్ లోని కొన్ని కాస్ట్యూమ్స్‌కు మా సినిమా ఆర్ట్ డైరెక్టర్ వర్క్ చేశారు. ఈ సినిమా విషయంలో మొదట్నుంచి ఏదో ఆధ్యాత్మిక శక్తి మమ్మల్ని ముందుకు నడిపించిందని నా నమ్మకం. 'హను–మాన్' సినిమాను మేం చేయలేదు. 'హను–మాన్' సినిమా మా చేత చేయబడింది. ఈ సినిమాకు లాంగ్ రన్ ఉంటుందని మేం అనుకుంటున్నాం.
- 'హను–మాన్' సినిమాలోని హనుమంతుని విగ్రహం సినిమాకు ఆకర్షణగా నిలిచింది. గ్రాఫిక్స్ అలా చేయడానికి ఆరు నెలల సమయం పట్టింది. క్లైమాక్స్ చిత్రీకరణకు 60 రోజులకు పైగా సమయం పట్టింది. 'హను–మాన్' ప్రాజెక్ట్ గురించి చిరంజీవిగారికి తెలుసు. ఈ సినిమాలోని హనుమంతుని పాత్ర గురించి ఆయనకు తెలుసు. మా ఇంటెన్షన్ హనుమంతుని పాత్రలో చిరంజీవిగారు అనే. ఆ సంగతి అలా ఉంచితే చిరంజీవిగారు ఇంకా 'హను–మాన్' సినిమా చూడలేదు. అయితే రిలీజైన రోజున శుభాకాంక్షలు చెబుతూ మెసేజ్ పంపారు.



వధువు కావలెను



2nd మ్యారేజ్ /CNB / 43y / 5'6"/ BA/Job/Salary: 50K/Hyd వరుడుకు అందమైన వధువు కావలెను. Ph: 9248011114 [H-801510]

మాల/29/5'9"/B.Tech(ECE) Group-1 Officer, Good Family background వరుడికి తగిన వధువు కావలెను. No brokers. 9493285326 [HA-14066]

కుల కట్నం ప్రసక్తి లేదు/SC మాల లేటు/46/5'1"/B.Tech/MBA/LLB/Ph.D/40K PM కొంచెం శారీరక వైకల్యం కాలు/హైదరాబాద్‌లో స్థిరపడిన వరునికి 1st/2nd వధువు కావలెను. డైరెక్ట్ ఫోన్. 7702438915 [HA-13010]

కుల కట్నం ప్రసక్తి లేని 37 సం॥ల వయస్సు గల వరుడుకు వధువు కావలెను. వధువుకు మొదటి/రెండవ, విడో పిల్లలు ఉన్న వారైనా సంప్రదించండి. డౌరి ప్రసక్తి లేదు. Ph: 6301055248, 7396730091 [HA-30962]

రెడ్డి/32Y/ 5.4/ Fair నెలకు 1.5 లక్షల జీతం, దుబాయ్‌లో జాబ్ చేసే వరుడికి తగిన వధువు కావలెను. డైరెక్ట్ సంప్ర: 98484 86244 [L-822308]

★

35 ఇయర్స్ అబ్బాయికి మంచి వధువు కావలెను. Contact :- 9886951378 [HA-8231]

గూగుల్‌లో పనిచేయుచున్న 27 ఏండ్ల ఫెయిర్, 5 ఫీట్ 8 అంగుళాల క్రైస్తవునికి భక్తి కలిగిన వధువు కావలెను. సంప్రదించండి. సెల్ : 8332921163 [HA-95934]

మాల/48/5'2"/1st మ్యారేజ్ (తెల్ల మచ్చల పూత)/ TS Govt/ 70K PM/సొంత ఇల్లు ఉన్న వరునికి ఇంటర్ చదివిన, మధ్యతరగతి వధువు కావలెను. నోబ్రోకర్స్ డైరెక్ట్. 9505094217, 9347086440 [H-788246]

మాల/కట్నం ప్రసక్తి లేదు/49/5'11st మ్యారేజ్/ ప్రైవేట్ టీచర్/1.10L PM/ సొంత ఇల్లు ఉన్న వరునికి డిగ్రీ/పీజీ చదివిన 45 సం॥ 1st మ్యారేజ్ వధువు కావలెను. నోబ్రోకర్స్ డైరెక్ట్. 9505094217, 9347086440 [H-788245]

రెడ్డి/లేట్ మ్యారేజ్/34y/నెలకు లక్ష రూపాయల ఆదాయం. Hydలో సొంత ఇల్లు/కోట్ల ప్రాపర్టీ గల హైదరాబాద్ వరుడికి ఓన్లీ తెలంగాణ వధువు కావలెను. డైవర్సీ/విడో OK కుల ప్రసక్తి లేదు. డైరెక్ట్. Ph: 7989079290 [H-801458]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి MBBS, MD, 29, 6' 1", PG Doctor, Rich Family, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి San Francisco, BE, MS, 28, 6' 1", SWE, 200 K, 80 Crores. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి California, BE, MS, 30, 5' 10", Qualcomm, 300 K, H1. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, USA, BS, 29, 6', Sr SWE, 200 K, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి MBBS, MD, 27, 5' 6", PG Doctor, Rich, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి California, BE, MS, 26, 5' 6", SWE, 200 K, H1, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, Citizen, BS, 28, 5' 4", Analyst, 30 Crores, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA (IIM), 28, 5' 7", 30 L P/A, Hyderabad, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



AVINASH REDDY MARRIAGES
అమెరికా (USA) వివాహ సంబంధాలకు సంప్రదించండి
D.V. Koti Reddy
690, Road No.3, Banjara Hills, (TV 9 : Opp Colony) Hyderabad
www.avinashreddy.com
98480 11818, 93933 11818

రెడ్డి BE, MS, 28, 5' 10", Cloud Engineer, 30 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE, MS, 30, 6', Software Developer, 140 K, H1. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి USA, BE, MS, 30, 5' 7", 120 K, H1, 25 Crores, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Residency Doctor, 32, 5' 10", USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE, MS, 28, 5' 8", Data Engineer, 100 K, H1, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Seattle, BE, MS, 26, 5' 7", SWE, 130 K, Rich, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, BE, 27, 5' 4", Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, Dallas, BE, MS, 32, 5' 5", SWE, 100 K, H1, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

గౌడ : 30 yrs. / 5'5", B.Tech., 25 Laksh P/A, సొంత ఇల్లు Hyd. తగిన వధువు కావలెను. సంప్ర. సెల్ : 97041 07429. [M-1167501]

వరుడు కావలెను



బ్రాహ్మణ/27y/5'4"/డిగ్రీ "35y/5'3"/ఇంటర్ " 21y/5'4"/B.Sc" వధువులకు వరులు కావలెను. పురోహితులకు Pvt & Govt జాబ్, బిజినెస్, కుటుంబం అనువైనవారికి (2nd మ్యా Also ok) : 7993666235 [HA-14066]

రెడ్డి/38y/B.Tech/MBA/SWE/ 3 లక్షల (PM) తెల్లని అందమైన వెల్ సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను (కులంతో వయస్సుతో, ఆస్తితో సంబంధం లేదు) 2 మ్యారేజ్ మని సపోర్ట్ చేయబడును. సంప్ర : 8341454870 [H-801510]

కుల పట్టింపు లేదు/22y&24y& 26y& 28y& 29y&31y&33y&34y&35y&37y&39y &40y&41y&43y &45y&47y&49y&51y&53y&54y&55y&57y&58y&59y"మా సేవ" (Since 1998) : PH/WA : 9291503949. [HA-14066]

2వ పెళ్లి/B.Tech/NIT/Govt. టాప్ అసిస్టెంట్/ఇన్‌కమ్‌టాక్స్ Dept/50000/-PM/5'5" ఎత్తు/30 సం॥ల వధువుకి వరుడు కావలెను. Ph: 9963757612 [HA-14066]

క్రిస్టియన్ మాల/ఏకైక కుమార్తె/B.Tech/ C.Govt. కస్టమ్స్ ఆఫీసర్/1 Lakh PM/ 5'5" ఎత్తు/26 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. 8897389696 [HA-14066]

ఆస్తి, కుల పట్టింపులేని వధువుకి వరుడు కావలెను/60y/5'4"/విడో/Govt.పెన్షనర్/50K/PM/ఆంధ్రాలో కొబ్బరితోట/పిల్లలు లేరు/2 సొంత ఇల్లులు. Ph: 9063539575 [H-801510]

(కుల పట్టింపు లేదు) రెడ్డి/30y/5'3" ఎత్తు పెద్ద ప్రాపర్టీ కలిగి తండ్రి లేని వధువుకు 1వ లేదా 2వ వరుడు కావలెను (ఆస్తి పట్టింపు లేదు) Photos Whatsapp Send me. Ph: 9885492498 [H-801510]

వేదికలు



గౌడ, ఈడిగ, శెట్టిబలిజ, యాత, శ్రీసాయి హ కస్తమర్లకు, శ్రేయోభిలాషులకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు. "మధుమిత్ర" మ్యారేజ్ బ్యూరో, DSNR, Hyd. వ్యవస్థాపకులు స్వర్గీయ S.నారాయణ గౌడ్, S.నాయుడు గౌడ్. Ph: 8790690309 [H-801510]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil, Ph: 7093969457/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14076]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14076]

Kamma, Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil, Ph: 7093969457/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14076]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14076]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profiles తో నమ్మకమైన సంస్థ. Nikhil, Ph: 7093969457/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14076]

పెళ్లి ప్రయత్నాలు చేస్తున్నారా! వ్యక్తిగతంగా పెళ్లి సంబంధాలు చూడాలా!! సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్,VIP అన్ని కులాలకు Fast Settelment పూర్ణ మ్యాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-1985]

వాసవి విజయవాడ వారి ఆధ్వర్యంలో 28-1-2024వ తేదీ ఉ॥ 9 గం॥లకు 64వ ఆర్యవైశ్య వధూవరుల ఉచిత వివాహ పరిచయం వేదిక మరియు మ 2॥లకు 19వ పునర్వివాహ పరిచయ వేదిక, విజయవాడ, K.B.N. కాలేజీలో జరుగును. ✆ 99895 00130 [B-1234]

15లో॥ అన్ని కులాల వారికి మీకు తగిన సంబంధాలు చూపించగల పెద్ద సంస్థ రోహిణి. www.rohinimarriagelines.com ✆ 94920 33897, 94904 16355, 94407 85888 [B-610]

★

Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE, Govt, Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatsapp) [HA-950]

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

సాక్షి పెళ్ళిచూపులు ప్రకటనల కొరకు
3+2 3 ప్రకటనలకు చెల్లించండి 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
AP+TS+Metros: 1800/- for 4 Lines (Chennai + Bengaluru + Delhi + Mumbai) 465/- Extra Line
Andhra Pradesh: 1350/- for 4 Lines (Incl. Hyd) 375/- Extra Line
Telangana (Incl. Hyd) 1100/- for 4 Lines 300/- Extra Line
* Color 25% Extra
హైదరాబాద్ : 99122 25453 వరంగల్ : 99516 02872
మెదక్ : 99122 25456 నల్గొండ : 95055 08382
నిజామాబాద్ : 99122 20764 మహబూబ్‌నగర్ : 99516 02829
కరీంనగర్ : 97059 33396 ఖమ్మం : 99516 02868
Cell : 9912225453, umail2sakshi.ads@sakshi.com

నేడు గోదాదేవి కల్యాణోత్సవం



గోదాదేవికి పూజలు చేస్తున్న ఆలయ ప్రధానార్చకులు

యాదగిరిగుట్ట: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో ఆదివారం గోదాదేవి కల్యాణం నిర్వహించనున్నారు. రాత్రి 7 గంటలకు ఆలయ ముఖ మండపంలో గోదాదేవి – శ్రీరంగనాథుల కల్యాణవేడుకను నిర్వహించి మరుసటి రోజు(సోమవారం) ఉదయం 11.30 గంటలకు ఒడిబియ్యం కార్యక్రమం చేపడతారు. కాగా, నీరాటోత్సవంలో భాగంగా గోదాదేవిని ప్రత్యేకంగా అలంకరించి ఆలయ తిరు, మాడవీధుల్లో శ్రీస్వామి వారి నిత్యకల్యాణసేవతో పల్లకీ సేవను ఊరేగించారు. అంతకుముందు ఆలయ మండపంలో గోదాదేవికి ప్రత్యేకపూజలు చేశారు.

యాదాద్రిలో భక్తుల సందడి



యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. జంట నగరాలతోపాటు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు యాదాద్రీశుడిని దర్శించుకొని సంక్రాంతి సెలవులకు తమ సొంత గ్రామాలకు వెళ్తున్నారు. అంతేకాకుండా చాలామంది ఐనవోలు, కొమురవెల్లి వంటి పుణ్యక్షేత్రాల నుంచి యాదాద్రి ఆలయానికి వస్తున్నారు. దీంతో ఆలయ పరిసరాలు, క్యూలైన్లు భక్తులతో నిండుగా కనిపిస్తున్నాయి. శనివారం సాయంత్రం తరువాత భక్తులు యాదాద్రి ఆలయానికి వస్తున్నారు. దీంతో ఆలయ మాడవీధుల్లో భక్తుల సందడి కన్పించింది. శ్రీస్వామి వారి ధర్మ దర్శనానికి 2 గంటలు, వీఐపీ దర్శనానికి గంట సమయం పట్టిందని భక్తులు తెలిపారు. ఇక శ్రీస్వామివారికి వివిధ పూజలతో నిత్య ఆదాయం రూ.38,76,091 వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

గండి చెరువులోకి గోదావరి జలాలు



గండి చెరువులోకి కాల్వలోని పైప్ ద్వారా వస్తున్న గోదావరి జలాలు

యాదగిరిగుట్ట: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయ పరిధిలోని గండి చెరువులోకి గోదావరి జలాలు చేరాయి. ప్రధానాలయ ఉద్ఘాటన సమయంలో మొదటి రోజు శ్రీస్వామివారిని అభిషేకించేందుకు గత ప్రభుత్వం గోదావరి జలాలను గండి చెరువులోకి 2022 మార్చి 22వ తేదీన ప్రత్యేక కాల్వ ద్వారా తీసుకువచ్చి నింపింది. ఈ చెరువులో స్వామివారి తెప్పోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాలని గత ప్రభుత్వం గోదావరి జలాలను తీసుకువచ్చింది. ఆ తర్వాత పనులు పూర్తిస్థాయిలో కాకపోవడంతో గండి చెరువులో స్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమాలు జరగడం లేదు. ఇదిలా ఉండగా.. ఇటీవల వర్షాలకు ఈ చెరువుకు గండి పడటంతో నీరు తగ్గిపోయింది. తాజాగా మరమ్మతులు చేయడంతో చెరువులో నీటిని నింపేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. అలాగే మార్చిలో జరగనున్న బ్రహ్మోత్సవాల సమయంలో తెప్పోత్సవాన్ని దృష్టిలో పెట్టుకుని కూడా నీటిని నింపుతున్నట్టు వారు వివరించారు. శనివారం ఉదయం మల్లన్న సాగర్‌లో నీటిని విడుదల చేయగా.. బస్వాపూర్ నృసింహ రిజర్వాయర్‌కు వెళ్లే కెనాల్ నుంచి యాదగిరిగుట్ట మండలం జంగంపల్లి వద్ద ప్రత్యేకంగా నిర్మించిన ఎడమ కాల్వ ద్వారా గండి చెరువులోకి గోదావరి జలాలు చేరుతున్నాయి. ఆదివారం ఉదయం వరకు గండి చెరువు పూర్తిగా నిండుతుందని అధికారవర్గాలు తెలిపాయి.

క్లుప్తంగా...

ఎస్సీ వర్గీకరణపై కేంద్రానికి లేఖ రాయాలి

- కాంగ్రెస్ పార్టీకి ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ వినతి
- 17న వర్గీకరణపై సుప్రీంలో విచారణ



బౌద్ధనగర్: ఎస్సీ వర్గీకరణ అంశంపై ఇప్పటికే కాంగ్రెస్ తప్ప అన్ని రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వానికి తమ అభిప్రాయాలను లేఖల ద్వారా చెప్పాయని, ఇక కాంగ్రెస్ పార్టీ కూడా వెంటనే వర్గీకరణపై కేంద్రానికి లేఖ రాయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కోరారు. శనివారం పార్సిగుట్టలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చేవెళ్ల డిక్లరేషన్‌లో వర్గీకరణకు మద్దతిచ్చిన కాంగ్రెస్ అధిష్టానం.. కేంద్రానికి ఈ నెల 16లోగా లేఖ రాయాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 17న సుప్రీం కోర్టులో జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ముందు ఎస్సీ వర్గీకరణపై హియరింగ్ ఉందన్నారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ముందు మూడు ప్రతిపాదనలు పెడుతున్నామన్నారు. ప్రభుత్వం తరఫున ఎస్సీ వర్గీకరణకు మద్దతిస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని, ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాదిని నియమించాలని, ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని కోరారు. కాగా, ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు వచ్చే వరకు రాష్ట్రంలో చేపట్టే ప్రభుత్వ ఉద్యోగాల ఎస్సీ కోటా నియామకాలను నిలుపుదల చేయాలని, లేకపోతే మాదిగలు నష్టపోతారని అన్నారు. శాసన మండలిలో ఖాళీ అయిన రెండు ఎమ్మెల్సీ పదవుల్లో కడియం శ్రీహరి స్థానంలో తిరిగి మాదిగలకే ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కోరారు.

సైఫ్ సస్పెన్షన్ రద్దు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు

హైకోర్టులో మళ్లీ పిటిషన్ దాఖలు చేశాం: ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్

ఎంజీఎం: కేఎంసీ మెడికో డాక్టర్ ప్రీతి మృతికి సంబంధించిన కేసులో నిందితుడిగా ఉన్న డాక్టర్ సైఫ్ సస్పెన్షన్‌ను కొనసాగిస్తూ యాంటీ ర్యాగింగ్ కమిటీ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు శనివారం రద్దు చేసింది. తన సస్పెన్షన్‌ను పునఃపరిశీలించాలని సైఫ్ హైకోర్టుకు వెళ్లగా.. కోర్టు ఆదేశాలతో తిరిగి విచారణ చేసిన యాంటీ ర్యాగింగ్ కమిటీ వారం క్రితం సైఫ్‌ను సంవత్సరం పాటు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులపై సైఫ్ మరోసారి హైకోర్టును ఆశ్రయించాడు. విచారణ జరిపిన కోర్టు సైఫ్ సస్పెన్షన్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో సైఫ్‌కు తిరిగి కళాశాలలో ప్రవేశానికి అనుమతినిచ్చినట్లు కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్ స్పష్టం చేశారు. అయితే హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేయాలని మరో పిటిషన్ దాఖలు చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.


బీసీల రిజర్వేషన్లను పెంచండి

- బీసీల జనగణన ప్రారంభించండి
- పెండింగ్ స్కాలర్‌షిప్‌లివ్వండి
- మంత్రి పొన్నంకు ఎంపీ ఆర్.కృష్ణయ్య వినతి



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని పంచాయతీరాజ్ సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య కోరారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం బీసీల పంచాయతీరాజ్ రిజర్వేషన్లను 22 శాతానికి తగ్గించి తమ సామాజిక వర్గాలకు తీరని అన్యాయం చేసిందని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఈ రిజర్వేషన్లను 44 శాతానికి పెంచాలని కోరారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ పదవులతో పాటు అన్ని మున్సిపాలిటీల్లో ఈ రిజర్వేషన్లు పెంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ సీఎం దృష్టికి తీసుకెళ్లి బీసీల రిజర్వేషన్లను పెంచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీసీ వర్గాలకు చెందిన విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు రూ.4వేల కోట్ల బకాయిలున్నాయని, వెంటనే వీటిని విడుదల చేయాలని కూడా కృష్ణయ్య మంత్రి పొన్నంకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో వెంటనే బీసీల జనగణన ప్రారంభించాలని కూడా ఆయన కోరారు. మంత్రి పొన్నంను కలిసిన వారిలో బీసీ సంక్షేమ సంఘం నేతలు గుజ్జ కృష్ణ తదితరులున్నారు.

కాంగ్రెస్‌లోకి ముఖేశ్ తనయుడు విక్రమ్‌గౌడ్?



మాజీ మంత్రి ముఖేశ్‌గౌడ్ తనయుడు మూల విక్రమ్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్టు సమాచారం. ఇటీవలే బీజేపీకి రాజీనామా చేసిన ఆయన శనివారం బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తన తండ్రి, మాజీ మంత్రి ముఖేశ్‌గౌడ్ విగ్రహాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు గాను అనుమతినివ్వాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన రాజకీయ చర్చల్లో కాంగ్రెస్ పార్టీలోకి రావాలని విక్రమ్‌ను మంత్రి పొన్నం కోరారని, ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారని తెలుస్తోంది. మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం తక్కుగూడలోని మాజీ మంత్రి దేవేందర్‌గౌడ్ నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. జీహెచ్ఎంసీ కార్పొరేటర్ విజయారెడ్డి పొన్నంను ఆయన నివాసంలో కలిశారు. సిద్దిపేటకు చెందిన పలువురు బీఆర్ఎస్ నేతలు మంత్రి పొన్నం సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

మా సమస్యలు పరిష్కరించండి

విలీన వీఆర్వోల విజ్ఞప్తి



సాక్షి, హైదరాబాద్: ఇతర శాఖల్లో జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లుగా నియమితులైన వీఆర్వోల సమస్యలను పరిష్కరించాలని విలీన వీఆర్వోల సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘ నేతలు భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) కార్యాలయంలో సీఎంఆర్వోపీడీ వి.లచ్చిరెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. రెవెన్యూ శాఖలో వీఆర్వోలుగా పనిచేస్తున్న తమను ఇతర ప్రభుత్వ శాఖల్లో విలీనం చేసిన తర్వాత పదోన్నతులు రావడం లేదని వివరించారు. స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయడం లేదని, కార్పొరేషన్లలో విధులు నిర్వహిస్తున్న వారికి సమయానికి వేతనాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ శాఖలో పనిచేసి సీనియారిటీ కోల్పోయిన విలీన వీఆర్వోలను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని కోరారు. భూ సమస్యల పరిష్కారానికి క్షేత్ర స్థాయిలో తమ సేవలు ఉపయోగించుకోవాలని సూచించారు. పీడీ లచ్చిరెడ్డిని కలిసిన వారిలో విలీన వీఆర్వోలు వింజమూరి ఈశ్వర్, ముత్యాలు, దయానంద్, శంకర్, సుదర్శన్, హనుమంత్, ప్రేమలత తదితరులున్నారు.

..ప్రయాణంపై 'డైనమిక్' పిడుగు

▶ మొదటి పేజీ తరువాయి

టికెట్ ధరలను క్రమంగా పెంచుతూ గరిష్టంగా 150 శాతంగా ఖరారు చేస్తోంది. ఇక ముందు వైపు ఉండే సీట్లలో ఒక ధర, వెనక సీట్లలో మరో ధర, కిటికీ వైపు సీటుకు ఓ ధర, పక్క సీటుకు మరో ధర, ఉదయం వేళ ఒక ధర, సాయంత్రం, రాత్రి వేళ వేరు ధరలు.. ఇలా ఎప్పటికప్పుడు సందర్భాన్ని బట్టి చార్జీలను సవరిస్తోంది. ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల్లో కూడా ఈ విధానం అనుసరిస్తున్నారు. డిమాండ్ లేని సాధారణ రోజుల్లో చార్జీలో సగం మాత్రమే వసూలు చేస్తుండటంతో ఆ బస్సులు నిండిపోయి ప్రయాణిస్తుంటాయి. అదే సమయంలో ఆర్టీసీ బస్సులు ఖాళీగా కన్పిస్తుంటాయి. ఇక డిమాండ్ ఎక్కువగా ఉన్న సమయంలో రెండు మూడు రెట్లకు టికెట్ ధర పెంచి ప్రైవేటు ట్రావెల్స్ వసూలు చేస్తుంటాయి. ఈ విధానం లాభసాటిగా ఉండటంతో తెలంగాణ ఆర్టీసీ కూడా దీన్ని అమల్లోకి తెచ్చింది.

ఆదుకున్న ఏపీఎస్ ఆర్టీసీ

సాధారణంగా సంక్రాంతి, దసరా, దీపావళి పండగ వేళల్లో హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరుగుతుంది. 15 లక్షల నుంచి 20 లక్షల మంది తరలి వెళ్తారు. దీంతో ఏపీకి టీఎస్ఆర్టీసీ అదనంగా బస్సులు నడుపుతుంది. అలా ఈ సంక్రాంతికి 1,550 బస్సులను ఏపీకి తిప్పాలని భావించింది. కానీ మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం అందుబాటులోకి రావటంతో రద్దీ విపరీతంగా పెరిగి బస్సులు సరిపోని పరిస్థితి నెలకొన్న విషయం తెలిసిందే. దీంతో నామమాత్రంగా 400 అదనపు బస్సులతో సరిపెట్టింది. ఇదే సమయంలో ఏపీఎస్ ఆర్టీసీ హైదరాబాద్ నుంచి ఏపీలోని వివిధ ప్రాంతాలకు 1,450 ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తెచ్చింది. అవి సరిపోక పోవడం ఎంజీబీఎస్, జేబీఎస్‌లకు ప్రయాణికులు పోటెత్తుతుండటంతో మూడు రోజుల క్రితం ప్రత్యేక బస్సుల సంఖ్య పెంచాల్సిందిగా ఏపీఎస్ ఆర్టీసీ ఉన్నతాధికారులను టీఎస్ఆర్టీసీ అధికారులు కోరారు. దీంతో గత మూడు రోజులుగా మరో 350 ప్రత్యేక బస్సులను ఏపీఎస్ ఆర్టీసీ రంగంలోకి దించింది.

ప్రైవేటు బస్సు చార్జీలూ భగ్గు

తెలంగాణ ఆర్టీసీ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు 4,420 ప్రత్యేక బస్సులను నడుపుతోంది. దక్షిణ మధ్య రైల్వే విశాఖ, కాకినాడ, తిరుపతి, నర్సాపూర్, తదితర ప్రాంతాలకు రద్దీకనుగుణంగా అదనపు రైళ్లను ఏర్పాటు చేసింది. ఇవి ఏ మూలకూ చాలటం లేదు. దీంతో ప్రయాణికులు ప్రైవేటు బస్సులను ఆశ్రయిస్తున్నారు. ట్రావెల్స్ నిర్వాహకులు పెరిగిన డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని చార్జీలను పెంచేశారు. వైజాగ్, అమలాపురం, కాకినాడ వంటి దూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల్లో రూ.950 నుంచి రూ.2000 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. విశాఖపట్నానికి నగరం నుంచి సాధారణ రోజుల్లో రూ.1300గా ఉండే స్లీపర్ బస్సు చార్జీ ఇప్పుడు రూ.4000 వరకు చేరుకుంది. రాజమండ్రికి రూ.3,800 వరకు, విజయవాడకు రూ.3 వేల వరకు వసూలు చేస్తున్నారు.


హైవేలో ప్రైవేట్ బస్సు దగ్ధం

ప్రమాదంలో ఒక మహిళ సజీవ దహనం

- మరో ఏడుగురు ప్రయాణికులకు గాయాలు
- హైదరాబాద్ నుంచి చిత్తూరుకు వెళ్తున్న బస్సు
- బీచుపల్లి పదో బెటాలియన్ సమీపంలో ఘటన



బీచుపల్లి వద్ద ప్రమాదంలో పూర్తిగా కాలిపోయిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు



మాలతి (ఫైల్)

అలంపూర్/ ఎర్రవల్లి చౌరస్తా: ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో నిప్పురవ్వలు చెలరేగి భారీ మంటలు వ్యాపించడంతో ఓ మహిళా ప్రయాణికురాలు సజీవ దహనమైంది. ఈ విషాదకర ఘటన జోగుళాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం బీచుపల్లి గ్రామ శివారు టెన్త్ బెటాలియన్ సమీపంలోని జాతీయ రహదారి–44పై శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. జగన్ అమెజాన్ ట్రావెల్స్‌కు చెందిన స్లీపర్ కోచ్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు హైదరాబాద్‌లోని మియాపూర్ నుంచి చిత్తూరుకు ఇద్దరు డ్రైవర్లతో సహా 37 మంది ప్రయాణికులతో శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో బయలుదేరింది. 2.30 గంటల సమయంలో బస్సు బీచుపల్లి టెన్త్ బెటాలియన్ వద్దకు చేరుకోగా.. బస్సు అదుపు తప్పి బోల్తాపడింది. అప్పటికే గాఢ నిద్రలోకి జారుకున్న ప్రయాణికులు ఈ ఘటనతో ఒక్కసారిగా మేల్కొని అద్దాలను పగలగొట్టి బయటికి వచ్చారు. ప్రమాద స్థలం పక్కనే ఉన్న స్థానికులు, బ్లూ కోల్ట్స్ సిబ్బంది బస్సు అద్దాలను పగలగొట్టి.. లోపల ఇరుక్కున్న ప్రయాణికులను బయటికి తీసుకొచ్చారు. అయితే మాలతి(40) అనే మహిళ చేయి ఇరుక్కోవడంతో స్థానికులు బయటికి తీసే ప్రయత్నం చేసినప్పటికీ షార్ట్‌సర్క్యూట్‌తో ఒక్కసారిగా మంటలు పెరగడం, ఏసీ ద్వారా మంటలు బస్సు మొత్తం వ్యాపించడంతో ఆమె బస్సులోనే సజీవ దహనమైంది. మాలతిని హైదరాబాద్‌లోని మెహిదీపట్నం వాసిగా గుర్తించారు. ప్రమాదంలో జ్యోతిషరెడ్డి, సూర్యతేజ, ఇమ్రాన్, అప్సర్‌తోపాటు మరో ముగ్గురికి గాయాలు కావడంతో అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా బస్సు పూర్తిగా కాలిపోయింది. కొంతమంది ప్రయాణికులకు చెందిన బ్యాగ్‌లు, బంగారు ఆభరణాలు ప్రమాదంలో దహనమయ్యాయి. డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా బస్సు నడపడం వల్లనే ప్రమాదం జరిగిందని ప్రయాణికులు చెబుతున్నారు.

స్థానికుల సాయం లేకుంటే...

''బస్సు ప్రమాద స్థలం పక్కనే హార్డ్ వేస్టర్ దుకాణం ఉండటం, వారి వద్ద రాడ్లు ఇతర సామగ్రి ఉండటంతో వాటి సహాయంతో అక్కడికి వచ్చిన పోలీస్ బ్లూకోల్ట్స్ సిబ్బంది ప్రయాణికులను బయటికి తీసుకువచ్చారు.. అందుకే పెను ప్రమాదం తప్పింది. లేకుంటే ఈ ప్రమాదంలో ప్రాణనష్టం ఎక్కువగా జరిగి ఉండేది''అని పోలీసులు చెబుతున్నారు. ప్రమాదంపై మాలతి సోదరుడు వాసుదేవ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఇటిక్యాల ఎస్ఐ అశోక్‌బాబు తెలిపారు.

పరిశీలించిన ప్రజాప్రతినిధులు

బస్సు ప్రమాద సమాచారం తెలుసుకున్న వెంటనే గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, విజయుడు, జెడ్పీ చైర్‌పర్సన్ సరిత సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మాలతి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు.

వరకట్న వేధింపులతో వివాహిత బలవన్మరణం

బంధువుల దాడిలో భర్త మృతి– నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో ఘటన



సింధు



నాగార్జున (ఫైల్)

అచ్చంపేట: వరకట్న వేధింపులతో మనస్తాపానికి గురైన ఓ వివాహిత బలవన్మరణానికి పాల్పడగా.. యువతి తరఫు బంధువులు ఆగ్రహంతో భర్త పై దాడి చేయడంతో మృతిచెందాడు. ఘటనకు సంబంధించి వివరాలు.. నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండలం చెన్నంపల్లికి చెందిన అతికారి సింధు (26), ఖమ్మం జిల్లాకు చెందిన నిమ్మతోట నాగార్జున (28) అచ్చంపేట ప్రగతి డిగ్రీ కళా శాలలో చదువుతున్న సమయంలో ప్రేమించుకున్నారు. పెద్దలను ఎదిరించి 2021 మార్చిలో హైదరాబాద్ ఆర్యసమాజ్‌లో ప్రేమ వివాహం చేసుకున్నారు. నాగార్జున అచ్చంపేటలోని తన బాబాయ్ డాక్టర్ కృష్ణకు చెందిన శ్రీరాం సత్రాం ఆస్పత్రి లో పనిచేస్తున్నాడు. కొంతకాలం వీరి వైవాహిక జీవితం సవ్యంగా సాగింది. ఆ తర్వాత ఆర్థిక ఇబ్బందులతో గొడవలు మొదలయ్యాయి. దీంతో కొద్ది రోజులుగా కట్నం తీసుకురావాలని సింధును నాగార్జున, అతని కుటుంబ సభ్యులు వేధిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి సింధు తమ ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం శ్రీరాంసత్రాం ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు నాగర్‌కర్నూల్‌కు, అక్కడి నుంచి మహబూబ్‌నగర్, చివరికి అంబులెన్స్‌లో హైదరాబాద్‌కు తరలించారు. అయితే అప్పటికే సింధు మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

మృతదేహం తీసుకువస్తుండగా..

కాగా, సింధు మృతదేహాన్ని భర్త నాగార్జున అచ్చంపేటకు తీసుకొస్తుండగా ఆమనగల్ సమీపంలో బంధువులు వాహనాన్ని అడ్డగించి నాగార్జునను మరో వాహనంలో తీసుకెళ్లి చితకబాది అచ్చంపేట తీసుకొచ్చారు. అప్పటికే పోలీసులకు విషయం తెలియడంతో సింధు బంధువుల వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. దాడిలో తీవ్రంగా గాయపడిన నాగార్జున మృతిచెందినట్లు పోలీసులు గుర్తించారు. సింధు, నాగార్జున మృతదేహాలు ఒకే దగ్గర ఉంటే అల్లర్లు జరిగే అవకాశం ఉందని గ్రహించిన పోలీసులు సింధు మృతదేహాన్ని అచ్చంపేట ఆస్పత్రికి, నాగార్జున మృతదేహాన్ని కల్వకుర్తి ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. కాగా తమ కూతురు మృతికి డాక్టర్ కృష్ణ, అతని భార్య, నాగార్జున తల్లి, చెల్లి కారణమని సింధు తల్లిదండ్రులు, బంధువులు ఆరోపించారు. నాగార్జున బాబాయ్ డాక్టర్ కృష్ణ వరకట్నం డబ్బులు తేవాలని.. లేకపోతే తన కోరిక తీర్చాలని సింధుని వేధించినట్లు పోలీసులకు శనివారం ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. సింధుది ఆత్మహత్య కాదని, హత్య చేసి ఆస్పత్రుల చుట్టూ తిప్పారని వారు ఆరోపించారు. ఈ ఘటనకు సంబంధించి ఇరువురి ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కల్వకుర్తి డీఎస్పీ పార్థసారథి, అచ్చంపేట సీఐ అనుదీప్, ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు.

క్లుప్తంగా...

యూనిసెఫ్ అంతర్జాతీయ కౌన్సిల్ సభ్యురాలిగా సుధారెడ్డి



సాక్షి, హైదరాబాద్: ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక సేవకురాలు సుధారెడ్డి యూనిసెఫ్ అంతర్జాతీయ కౌన్సిల్ సభ్యురాలిగా నియమితులయ్యారు. శనివారం యూనిసెఫ్ గుడ్‌విల్ అంబాసిడర్ డేవిడ్ బెక్‌హామ్‌తో ఏర్పాటు చేసిన సమావేశంలో వ్యూహాత్మక భాగస్వామ్యంపై సుధారెడ్డి సంతకం చేశారు. ఈ సందర్భంగా యునిసెఫ్ ఇండియా ప్రతినిధి సింథియా మెక్‌కాఫ్రీ మాట్లాడుతూ సుధారెడ్డి యూనిసెఫ్ దాతృత్వ భాగస్వామిగా చేరడం సంతోషకరమన్నారు. సుధారెడ్డి మాట్లాడుతూ యూనిసెఫ్ తనకు ప్రేరణను అందించడంతో పాటు అణగారిన వర్గాల పిల్లలకు తోడ్పాటును అందించడానికి మంచి వేదికగా మారిందన్నారు. కాగా, సుధారెడ్డి ఇప్పటికే గ్లోబల్ గిఫ్ట్ ఫౌండేషన్, బ్రెస్ట్ కేన్సర్ రీసెర్చ్ ఫౌండేషన్, ఫైట్ హంగర్ ఫౌండేషన్, యాక్షన్ ఎగైనెస్ట్ హంగర్ వంటి గ్లోబల్ ఫౌండేషన్‌లతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఉచిత ప్లాస్టిక్ సర్జరీ కోసం నేటి నుంచి పేర్ల నమోదు

అంబర్‌పేట్: గ్రహణం మొర్రి, కాలిన గాయాలు అవయవాల వంకరలను సరిచేయడం, జన్యుపరలోపంతో శరీరంపై విపరీత వెంట్రుకల పెరుగుదల నివారణకు ఉచిత ప్లాస్టిక్ సర్జరీ క్యాంపు నిర్వహించనున్నారు. ఈ నెల 22 నుంచి ఫిబ్రవరి 5వ తేదీ వరకు హైదరాబాద్ సీతారాంబాగ్‌లోని డాక్టర్ ఈశ్వర్ చందర్ చారిటబుల్ ట్రస్టు ఆసుపత్రిలో క్యాంపు ఏర్పాటు చేయనున్నారు. ఆసక్తి గలవారు నేటి(ఆదివారం) నుంచి పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు రాంకీ ఫౌండేషన్ చైర్మన్ ముప్వా రాంరెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు విద్యాభూషణ్, డాక్టర్ గులాబీ రాణి, పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ప్రతినిధి గద్దె భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అమెరికాకు చెందిన వైద్యుల బృందం ఈ క్యాంపులో సేవలందిస్తుందని తెలిపారు. పేర్ల నమోదు, మరిన్ని వివరాలకు 78160 79234/ 98482 41640 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

విమానం రద్దు.. ప్రయాణికుల ఆందోళన

శంషాబాద్ (హైదరాబాద్): శంషాబాద్ విమానాశ్రయం నుంచి వారణాసి వెళ్లాల్సిన విమానం రద్దు కావడంతో ప్రయాణికులు ఆందోళన చేపట్టారు. శనివారం మధ్యాహ్నం ఒంటిగంటకు బయల్దేరాల్సిన విమానం సాయంత్రం ఐదు గంటలైనా బయల్దేరకపోవడంతో.. కారణం చెప్పాలంటూ ప్రయాణికులు ఆందోళనకు దిగారు. ఎట్టకేలకు ఎయిర్‌లైన్స్ వర్గాలు స్పందిస్తూ.. వారణాసిలో ప్రతికూల వాతావరణం కారణంగా విమానం బయల్దేరలేదని ఓ ప్రకటనలో తెలిపాయి. ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించాయి.

పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలి: ఆర్‌ఎస్పీ



సాక్షి, హైదరాబాద్: రానున్న పార్లమెంట్ ఎన్నికలకు బీఎస్పీ శ్రేణులు సిద్ధం కావాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ కోరారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాలకు బుధవారం కొత్త ఇన్‌చార్జిలను నియమించారు.

పార్లమెంట్ ఇన్‌చార్జిలు వీరే: ఆదిలాబాద్ (ఎస్టీ) - సిడం గణపతి, పెద్దపల్లి (ఎస్సీ) - కాదాసి రవీందర్, కరీంనగర్ - దాసరి ఉష, నిజామాబాద్ - గైని గంగాధర్, మెదక్ - లింగంపల్లి యాదగిరి,జహీరాబాద్-జంగం గోపి, మల్కాజిగిరి - గుండెల ధర్మేందర్, సికింద్రాబాద్ - పిట్ల బాల్‌రాజ్, హైదరాబాద్ - చాట్ల చిరంజీవి, చేవెళ్ల - బర్క కృష్ణ యాదవ్, మహబూబ్‌నగర్ - బసిరెడ్డి సంతోష్ రెడ్డి, నాగర్‌కర్నూల్ (ఎస్సీ) - ఎం.సి.కేశవరావు, నల్లగొండ - బొడిగె మల్లేశ్ యాదవ్, భువనగిరి - కొండమడుగు రాజు, వరంగల్ (ఎస్సీ) - మంద శ్యామ్, మహబూబాబాద్ (ఎస్టీ) - డాక్టర్ వెంకటేష్ చౌహాన్, ఖమ్మం- ఎం.పుల్లయ్య.

రామగుండం రైల్వేయార్డులో ప్రమాదం

డెడ్‌ఎండ్‌ను ఢీకొట్టి ఆగిన యుటిలిటీ యంత్రం



రామగుండం: మొన్న నాంపల్లి రైల్వేస్టేషన్‌లో చార్మినార్ ఎక్స్‌ప్రెస్ డెడ్‌ఎండ్‌ను ఢీకొట్టిన ఘటన తరహాలోనే పెద్దపల్లి జిల్లా రామగుండం రైల్వేయార్డులోనూ శనివారం వేకువజామున ప్రమాదం చోటుచేసుకుంది. రైల్వే ట్రాక్ పునరుద్ధరణ యుటిలిటీ యంత్రం దూసుకొచ్చి మిషనరీ డెడ్‌ఎండ్‌ను ఢీకొట్టి ఆగిపోయింది. దానికి సమీపంలోనే హైవోల్టేజీ విద్యుత్ స్తంభం ఉంది. హైటెన్షన్ విద్యుత్ తీగ తెగిపడితే భారీ ప్రమాదం జరిగి ఉండేది. దీనికి సమీపంలోనే ఈద్గా, భూగర్భ రైల్వే వంతెనలున్నాయి. వీటి పరిసరాల్లో జనం లేకపోవడంతో ముప్పు తప్పింది.

హెల్త్‌కేర్ అక్రమాలపై 'ఏఐ'మంత్రం!

ఆరోగ్య సంరక్షణలో కృత్రిమమేధ వినియోగం పెరగాలి

- దేశంలో ఏటా రూ.800 కోట్ల మేర అక్రమాలు
- ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక



భారత్‌లో హెల్త్‌కేర్ (ఆరోగ్య సంరక్షణ)లో ఏటా జరుగుతున్న అవకతవకలు కనిష్టంగా రూ.800 కోట్లు. ఇది కేవలం బీమా కంపెనీలు, ట్రస్టులు, హైబ్రీడ్ విధానంలో ఆరోగ్య సేవలందిస్తున్న కంపెనీల్లో జరిగేది మాత్రమే. ఇక వ్యక్తిగతంగా సర్వీసులు పొందుతున్న వ్యక్తులకు సంబంధించిన కేటగిరీలో జరిగే అక్రమాలు ఇంతకు ఎన్నో రెట్లు ఉంటాయి.

-ఆరోగ్య సంరక్షణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ అమలు నివేదికలో డబ్ల్యూహెచ్‌ఓ

సాక్షి, హైదరాబాద్

అత్యవసర సేవల పరిధిలోకి వచ్చే హెల్త్‌కేర్ కేటగిరీలో అవకతవకలు జరుగుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) హెచ్చరించింది. వీటికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషీన్ లెర్నింగ్ (ఎంఎల్) పద్ధతుల వినియోగం ద్వారా చెక్ పెట్టొచ్చని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) సూచించింది. సాధారణంగా ఆస్పత్రుల్లో ఎమర్జెన్సీ సర్వీసెస్‌లో ఎక్కువగా అవకతవకలు జరుగుతున్నట్లు పేర్కొంది. ఆస్పత్రుల్లో అడ్మిట్ అయ్యాక అందించే చికిత్స, శస్త్రచికిత్సలో వివిధ రకాల పరికరాలు, మందులను వినియోగిస్తారు. ఈ ఖర్చంతా రోగి ఖాతాలో జమచేసి బిల్లులు వసూలు వేస్తారు. ఈ క్రమంలో అక్రమాలకు ఎక్కువ ఆస్కారం ఉంటుందని పలు సర్వేలు చెబుతున్నాయి. రోగి డిశ్చార్జ్ సమయంలో బిల్లును పూర్తిస్థాయిలో పరిశీలించే పరిస్థితి లేకుండా మొత్తం బిల్లు వసూలు చేస్తారు. అయితే బీమా కంపెనీలు, ట్రస్టుల ద్వారా అమలయ్యే హెల్త్ కేర్ కార్యక్రమాల్లో ఈ బిల్లును కూలంకశంగా పరిశీలించి అవసరమైన మేరకు బిల్లును కుదించడం జరుగుతుంది. చాలా సందర్భాల్లో అనవసర మందులు, వినియోగాన్ని గుర్తించి బిల్లు నుంచి తొలగించే సందర్భాలను ప్రస్తావిస్తూ డబ్ల్యూహెచ్‌ఓ తాజాగా నివేదిక విడుదల చేసింది. ఈ అవకతవక లకు చెక్ పెట్టేందుకు ఏఐ, ఎంఎల్‌ను అందుబాటులోకి తీసుకొస్తే పారదర్శకత పెరుగుతుందని తెలిపింది.

తెలంగాణ విధానం భేష్

ఏఐ, ఎంఎల్ వినియోగంలో తెలంగాణ ప్రభుత్వం ముందువరుసలో ఉన్నట్లు డబ్ల్యూహెచ్‌ఓ ప్రస్తావించింది. 'రాష్ట్రంలో అమలు చేస్తున్న సామాజిక భద్రత పింఛన్లు, లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియలో ఏఐ, ఎంఎల్‌ను విస్తృతంగా వినియోగిస్తోంది. పెన్షన్ల పథకంలో ఏఐ విధానంలో భాగంగా బయోమెట్రిక్ ద్వారా లబ్ధిదారు లైవ్ సర్టిఫికెట్లు తీసుకోవడం జరుగుతుంది. ఇంకా పలు పథకాల్లో ఆన్‌లైన్ పద్ధతిలో వెరిఫికేషన్ చేయడం ద్వారా పారదర్శకంగా ఎంపికప్రక్రియను నిర్వహిస్తోంది. ఇక్కడ 96 శాతం సక్సెస్ రేట్ ఉన్నట్లు డబ్ల్యూహెచ్‌ఓ వ్యాఖ్యానించింది. ప్రస్తుతం ఆయుష్మాన్ భారత్ పథకంలో కొంతవరకు ఏఐని తెచ్చారు. ఆరోగ్యశ్రీలో ఫొటో తీసుకుని డిశ్చార్జ్ చేస్తున్నారు. అయితే సర్జరీకి ముందే లబ్ధిదారు నిర్ధారణ చేయాలని డబ్ల్యూహెచ్‌ఓ సూచించింది.

'ఆయుష్మాన్'లో ప్రైవేటు ఆస్పత్రులు చేరట్లేదు



ఆయుష్మాన్ భారత్ పథకానికి కేటాయించిన నిధుల్లో 60 శాతం మాత్రమే ఖర్చవుతోందని పార్లమెంటరీ స్థాయీ సంఘం ఇటీవల ఒక నివేదిక ఇచ్చింది. అలాగే, దేశంలోని 30 శాతం మందికి ఏ రకమైన ఆరోగ్య సంరక్షణ లేదని తెలిపింది. ఈ పథకం అమల్లోకి వచ్చి ఐదేళ్లయినా సగానికిపైగా ప్రైవేటు ఆసుపత్రులు ఈ పథకంలో చేరలేదు. కృత్రిమ మేధను సమర్థవంతంగా వినియోగిస్తే ఈ పథకాన్ని ఎప్పటికప్పుడు సమీక్ష చేసి సాధ్యమైనంత ఎక్కువ మందికి సేవలు అందించే అవకాశం ఉంటుంది.

-డాక్టర్ కిరణ్ మాదల, ఐఎంఏ సైంటిఫిక్ కన్వీనర్

కంచ ఐలయ్య 'మా జాతి సూర్యుడు'



ప్రొఫెసర్ కంచ ఐలయ్య షెపర్డ్‌కు అవార్డు అందజేస్తున్న కర్ణాటక సీఎం సిద్ధరామయ్య

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

సాక్షి, హైదరాబాద్: కంచ ఐలయ్య షెపర్డ్ తమ జాతి సూర్యుడని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కొనియాడారు. కర్ణాటకలోని రాయచూర్ జిల్లా తింతని బ్రిడ్జ్ కనకపీఠంలో శనివారం సీఎం సిద్ధరామయ్య 'మా జాతి సూర్యుడు'అవార్డును ప్రొఫెసర్ కంచ ఐలయ్య షెపర్డ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సిద్ధరామయ్య మాట్లాడుతూ ఐలయ్య సమాజ శ్రేయస్సు కోసం ఎన్నో పుస్తకాలు రాసి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని, కులాధిపత్య అసమాన సమాజంలో ఆయన తరహా వ్యక్తుల అవసరం ఎంతో ఉందన్నారు. ఆయన బ్రాహ్మణాధిపత్యానికి వ్యతిరేకంగా నేటి పరిస్థితులకు అనుగుణంగా 'వై ఐయామ్ నాట్ ఏ హిందు', 'బఫెల్లో నేషనలిజం'.. తదితర రచనలు చేశారన్నారు. కులాధిపత్య భావజాలానికి వ్యతిరేకంగా, ఆధునిక శూద్ర సమాజ పురోగతికి, సమసమాజ స్థాపనకు ఆయన రచనలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లాలోని మారుమూల పల్లె పాపయ్యపేటలో, కురుమ కులంలో జన్మించిన ఐలయ్య షెపర్డ్ యావత్ భారతదేశం గర్వించే స్థాయికి ఎదగడం కురుమ కులానికే గర్వకారణమని ప్రశంసించారు. అందుకే ఆయనకు యావత్ కురుమ సమాజం తరపున 'మా జాతి సూర్యుడు' అవార్డును అందజేస్తున్నట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా ఐలయ్యకు కనక పీఠం పీఠాధిపతి శ్రీ సిద్ధ రామానంద మహాస్వామి తలపాగా తొడిగి రూ. 50 వేల నగదును బహూకరించారు. అనంతరం కంచ ఐలయ్య షెపర్డ్ మాట్లాడుతూ కర్ణాటక ప్రభుత్వం రాష్ట్రంలోని దళిత బహుజనుల పిల్లలందరికీ ఆంగ్ల మీడియం పాఠశాలలు ప్రారంభించాలని, అగ్రకులాల పిల్లల చదువులకు బహుజనుల పిల్లలు ఏ మాత్రం తీసిపోకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. జాతి సూర్యుడిగా అవార్డు అందజేసిన కనకపీఠానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి భగవంత్ ఖుబా, కర్ణాటక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి బైరతి సురేష్, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడు చలకాని వెంకట్ యాదవ్, ప్రొఫెసర్ నర్రి యాదయ్య, తెలంగాణ హైకోర్టు న్యాయవాదులు విప్లవ్, దాసరి శ్రీనివాస్, ఉస్మానియా విద్యార్థులు కొంగల పాండు, గురునాథ్, సురేందర్, దయ్యాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు క్రెడిట్ దక్కుతుందనే అక్కసు

- అందుకే 'ప్రాణహిత–చేవెళ్ల'ను గత ప్రభుత్వం పక్కన బెట్టింది
- మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ధ్వజం
- కాళేశ్వరం ఫైళ్లు మాయం కావద్దనే విజిలెన్స్ సోదాలు
- డిసెంబర్ నాటికి 5 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు



సమీక్షలో పాల్గొన్న మంత్రి ఉత్తమ్. చిత్రంలో రాహుల్ బొజ్జ, ఈఎన్‌సీ మురళీధర్ రావు తదితరులు

సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీకి క్రెడిట్ దక్కుతుందనే అక్కసుతోనే ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును గత ప్రభుత్వం పక్కన బెట్టిందని, ఈ విషయంలో తెలంగాణ సమాజం కేసీఆర్‌ను క్షమించదని నీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం జలసౌధలో సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యం వల్లే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కింద ఆయకట్టుకు సాగునీరు అందించలేక పోతున్నామన్నారు. శ్రీరాంసాగర్‌లోని నిల్వలు 9 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి కూడా సరిపోవని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో చోటుచేసుకున్న అక్రమాలకు సంబంధించిన ఫైళ్లను రక్షించడం కోసమే విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌తో సోదాలు చేయించామన్నారు. వేసవిలో రాష్ట్ర తాగునీటి అవసరాల కోసం ఆల్మట్టి నుంచి 10 టీఎంసీల నీళ్లు ఇవ్వాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో త్వరలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలుస్తామని తెలిపారు.

డిసెంబర్‌లోగా ఆ 18 ప్రాజెక్టులు పూర్తి

తక్కువ నిధులతో తక్కువ వ్యవధిలో సాగునీరు అందించే ప్రాజెక్టులపై దృష్టి సారించినట్టు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. 75 శాతం పూర్తైన 18 ప్రాజెక్టులను వచ్చే జూన్, డిసెంబర్‌లోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ ఏడాది చివరిలోగా 4.5 లక్షల నుంచి 5 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వం నీటిపారుదల ప్రాజెక్టులపై అడ్డదిడ్డంగా, వృథాగా నిధులు ఖర్చు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని ఆరోపించారు. రూ.10 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. నీటిపారుదల శాఖను పునర్వ్యవస్థీకరిస్తామని ప్రకటించారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు ప్రధాన మంత్రి కృషి సించాయ్ యోజన (పీఎంకేఎస్‌వై) కింద 60 శాతం నిధులు అందించడానికి కేంద్రం సమ్మతి తెలిపిందన్నారు. వారం రోజుల్లోగా ప్రతిపాదనలు సమర్పిస్తామని చెప్పారు.

చెరువులను సిద్ధం చేయాలి


వచ్చే ఐదేళ్లలో ఏ ప్రాజెక్టు కింద ఎంత కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించవచ్చు అనే అంశంపై నివేదిక సమర్పించాల్సిందిగా అధికారులను మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. మంథని నియోజకవర్గానికి నీరందించే పనులను సత్వరంగా పూర్తి చేయాలని కోరారు. వచ్చే వేసవికల్లా రాష్ట్రంలోని చెరువుల్లో యుద్ధ ప్రాతిపదికన పూడిక, పిచ్చి మొక్కల తొలగింపు పనులను చేపట్టాలని ఆదేశించారు. అన్ని చిన్న ఎత్తిపోతల పథకాలు పూర్తి స్థాయిలో పనిచేసే విధంగా మరమ్మతులు నిర్వహించాలన్నారు.

కోయినా నుంచి 100 టీఎంసీలు అడుగుతాం

మహారాష్ట్రలోని కోయినా ప్రాజెక్టులో జల విద్యుదుత్పత్తి చేసి 100 టీఎంసీల జలాలను అక్కడి ప్రభుత్వం సముద్రం పాలు చేస్తోందని, సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు ఆ 100 టీఎంసీల నీళ్లను తెలంగాణకు కేటాయించాల్సిందిగా కోరనున్నట్టు మంత్రి తెలిపారు. అందుకు ప్రతిఫలంగా ఆ నీళ్లతో జరగనున్న జలవిద్యుత్‌కు సంబంధించిన వ్యయాన్ని మహారాష్ట్రకు ఇస్తామంటూ ప్రతిపాదిస్తామన్నారు. సమీక్షలో నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్‌సీ సి.మురళీధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పాతపంటల జాతర

- నేటి నుంచి ఉత్సవాలు ప్రారంభం
- నెల రోజుల పాటు 23 గ్రామాల మీదుగా కొనసాగింపు



ప్రదర్శన కోసం ఉంచిన చిరు ధాన్యాలు

జహీరాబాద్: చిరు ధాన్యాల ప్రాధాన్యతను చాటిచెప్పే పాత పంటల జాతర నెల రోజుల పాటు పల్లె పల్లెలోనూ కొనసాగనుంది. సంక్రాంతి పర్వదినమైన ఈనెల 14న ఆదివారం అట్టహాసంగా ప్రారంభం కానుంది. నెల రోజుల పాటు 23 గ్రామాల మీదుగా చిరు ధాన్యాల ప్రాధాన్యతను చాటి చెబుతూ జాతర కొనసాగుతుంది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం పస్తాపూర్‌లోని డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ (డీడీఎస్) ఆధ్వర్యంలో 24వ పాత పంటల జాతర నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. మొగుడంపల్లి మండలం జాడీ మల్కాపూర్ గ్రామం నుంచి జాతర ప్రారంభమై ఫిబ్రవరి 12వ తేదీన ఝరాసంగం మండలం మాచ్‌నూర్ గ్రామంలో ముగియనుంది.

మిల్లెట్ మెన్ లేకుండా తొలి జాతర

మిల్లెట్ మెన్‌గా పేరుగాంచిన సంస్థ డైరెక్టర్ దివంగత పి.వి.సతీష్ లేకుండా మొదటి జాతర కొనసాగనుంది. సతీష్ ఇటీవల మరణించడంతో సంస్థ సభ్యులు జాతరను ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. జాతరలో భాగంగా గ్రామాల్లో రైతులు, మహిళా రైతులతో ఆయా శాఖల అధికారులు, వ్యవసాయ నిపుణులతో అవగాహన సమావేశాలు నిర్వహిస్తారు. జాతర ప్రారంభోత్సవ కార్యక్రమంలో సెంటర్ ఫర్ వరల్డ్ సాలిడారిటీ ఈడీ మనిమయ్ సిన్హా, సెంట్రల్ యూనివర్శిటీ కమ్యూనికేషన్ డీన్ వాసుకి బెలవాడి, సెంట్రల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ అపర్ణ రాయప్రోలు పాల్గొంటారని డీడీఎస్ సభ్యులు తెలిపారు.

471 మంది చిన్నారులకు విముక్తి

తప్పిపోయిన చిన్నారుల జాడ గుర్తించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 'ఆపరేషన్ స్మైల్'

సాక్షి, హైదరాబాద్: తప్పిపోయిన, బాలకార్మికులుగా మారిన చిన్నారుల జాడ కనిపెట్టేందు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్–10 స్పెషల్ డ్రైవ్ ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమం చేపట్టిన జనవరి 1 నుంచి శుక్రవారం వరకు మొత్తం 471 మంది చిన్నారులను ఆపరేషన్ స్మైల్ బృందాలు గుర్తించాయి. ఈ స్పెషల్ డ్రైవ్‌లో పోలీసులు, చైల్డ్ వెల్ఫేర్, చైల్డ్ ప్రొటెక్షన్, రెవెన్యూ, విద్య, వైద్యం, లేబర్, పరిశ్రమల శాఖల అధికారులతో కూడిన బృందాలు పాల్గొంటున్నాయి. ఇప్పటి వరకు నిర్వహించిన డ్రైవ్‌లో అత్యధికంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 116 మంది చిన్నారులను గుర్తించారు. వికారాబాద్‌లో 39 మంది, ఆదిలాబాద్‌లో 32, వరంగల్‌లో 37, రాచకొండలో 35,, ఆసిఫాబాద్‌లో 14, మహబూబ్‌నగర్‌లో 14, నల్లగొండలో 20 మంది, అలాగే నిజామాబాద్‌లో 12, మహబూబాబాద్‌లో 21, నారాయణపేట్‌లో 17, సూర్యాపేటలో 10, భూపాలపల్లిలో 14, నిర్మల్‌లో 9, వనపర్తిలో ఆరుగురు, కామారెడ్డిలో 14 మంది, మెదక్‌లో 12, ములుగులో నలుగురు, నాగర్‌కర్నూల్‌లో ముగ్గురు, ఖమ్మంలో 8 మంది, కరీంనగర్‌లో నలుగురు, సిద్దిపేటలో 10, జగిత్యాలలో 9, గద్వాల్‌లో 9, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలో ఇద్దరు చిన్నారుల జాడను గుర్తించారు. తప్పిపోయిన, భిక్షాటన చేస్తున్న, బాలకార్మికులుగా పనిచేస్తున్న పిల్లలను గుర్తిస్తే చైల్డ్ లైన్ 1098 టోల్‌ఫ్రీ నంబర్‌లో లేదా 8712656858 నంబర్‌లో ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు.

కల్వర్టు గుంతలో పడిన కారు

- తల్లీ, కొడుకు మృతి
- పండుగకు ఊరెళ్తూ మృత్యువాత
- ఆటో, బైక్‌ను ఢీకొని గుంతలో పడ్డ కారు
- ఆటో, బైక్ కూడా గుంతలోకే..
- ముగ్గురికి గాయాలు



అదుపుతప్పి నిర్మాణంలో ఉన్న కల్వర్టు గుంత నీళ్లలో పడిన కారు, ఆటో, బైక్.

శంషాబాద్ రూరల్: రహదారిపై అదుపు తప్పిన కారు నిర్మాణంలో ఉన్న కల్వర్టు గుంతలో పడింది. గుంతలోని నీళ్లలో మునిగి ఊపిరాడక తల్లీ, కొడుకు మృతి చెందిన దుర్ఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ఎస్.శ్రీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈసీఐఎల్‌లోని శ్రీరాంనగర్ కాలనీ వాసి మెరువ ఆదిశేషరెడ్డి(57) బాబా ఆటోమిక్ రీసెర్చ్ సెంటర్‌లో సైంటిఫిక్ ఆఫీసర్‌గా పని చేస్తున్నాడు. సంక్రాంతి సందర్భంగా సొంత ఊరైన ఏపీ నంద్యాల సమీపంలోని జిల్లెల గ్రామానికి తన తల్లి ఎం.రాములమ్మ(88)ను తీసుకుని ఈసీఐఎల్ నుంచి కారులో శనివారం బయలుదేరాడు. మార్గమధ్యలో మండలంలోని ఘాంసిమిగూడ శివారులో బెంగళూరు జాతీయ రహదారిపై కారు అదుపు తప్పి ముందు వెళ్తున్న ఆటో, బైక్‌ను ఢీకొడుతూ.. నిర్మాణంలో ఉన్న కల్వర్టు గుంతలో పడింది.

నీళ్లలో మునిగి మృత్యువాత..

కారు ఢీకొనడంతో బైక్‌తో పాటు ఆటో కూడా గుంత నీళ్లలో పడిపోయాయి. కారులో ఉన్న ఆదిశేషరెడ్డి, రాములమ్మ అందులోని నుంచి బయటకు రాలేకపోయారు. నీళ్లలో మునిగి ఊపిరాడక మృతి చెందారు. ఆటోలో ఉన్న ముగ్గురిలో డ్రైవర్ రాయన్నగూడ సిద్దయ్యకు గాయాలయ్యాయి. బైక్‌పై ప్రయాణిస్తున్న గొల్ల ఆంజనేయులు(25)కు కాలు విరగగా బాలికకు గాయాలయ్యాయి. వీరందరినీ స్థానికులు గుంతలో నుంచి బయటకు తీశారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఇద్దరి మృతదేహాలను బయటకు తీసి ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కారు అతి వేగమే ప్రమాదానికి కారణమై ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

రైళ్ల పునరుద్ధరణ



సాక్షి, హైదరాబాద్: కాజీపేట్–డోర్నకల్, విజయవాడ– డోర్నకల్ మధ్య రైళ్లను పునరుద్ధరించనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో సీహెచ్ రాకేశ్ తెలిపారు. కాజీపేట్–డోర్నకల్ మధ్య ఈ నెల 14 నుంచి, విజయవాడ–డోర్నకల్ మధ్య ఈ నెల 20 నుంచి రైళ్లు యాథావిధిగా రాకపోకలు సాగించనున్నాయి. రైల్వేలైన్ల నిర్వహణ దృష్ట్యా ఈ రెండు రైళ్లను ఈ నెల ఒకటో తేదీ నుంచి రద్దు చేసినట్లు పేర్కొన్నారు.

పర్యాటక అభివృద్ధికి కృషి

జిల్లా, మండలస్థాయిలోనూ ఉత్సవాలు నిర్వహిస్తాం: మంత్రి జూపల్లి

రవాణా సహకారం అందిస్తామన్న మంత్రి పొన్నం

- పరేడ్ గ్రౌండ్స్‌లో స్వీట్స్, కైట్స్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన మంత్రులు
- కైట్స్ ఫెస్టివల్‌కు 16 దేశాల నుంచి కళాకారులు
- 400 స్టాళ్లలో 1,200 రకాల స్వీట్లు

కంటోన్మెంట్ (హైదరాబాద్): ప్రపంచ స్థాయిలో రాష్ట్ర పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు అపార అవకాశాలు ఉన్నాయని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పేలా అన్ని పండుగలను వైభవంగా నిర్వహిస్తామని చెప్పారు. ఇందులో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో మూడు రోజుల పాటు నిర్వహించనున్న స్వీట్స్ అండ్ కైట్స్ ఫెస్టివల్‌ను శనివారం రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జూపల్లి మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ నేపథ్యంలో నగరంలో నిర్వహించే పతంగుల పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుందన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాల ప్రజలు నగరంలో నివసిస్తున్నారని, అందువల్ల ప్రభుత్వ ఆధ్వర్యంలో పతంగులు, మిఠాయిల ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.



ఫెస్టివల్‌ను ప్రారంభించి పతంగులు ఎగురవేస్తున్న మంత్రులు జూపల్లి, పొన్నం

16 దేశాల నుంచి 40 మందికి పైగా కళాకారులు కైట్స్ ఫెస్టివల్‌లో పాలుపంచుకుంటున్నారన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు 400కు పైగా స్టాళ్లలో సుమారు 1,200 రకాల స్వీట్లను తయారు చేసి విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి వేడుకల ద్వారా వివిధ ప్రాంతాల ప్రజల సంస్కృతి, సంప్రదాయాలతోపాటు వంటకాలనూ తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. వచ్చే ఏడాది నుంచి ఇలాంటి ఉత్సవాలను జిల్లా, మండలస్థాయిలోనూ నిర్వహిస్తామని ప్రకటించారు. ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, శ్రీలంక, వియత్నాం, నెదర్లాండ్స్, కొరియా తదితర దేశాల నుంచి పర్యాటకులు పాల్గొన్నారని తెలిపారు.

ముఖ్య ఆదాయ వనరుగా మారాలి: పొన్నం

రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, పర్యాటకం అభివృద్ధి ద్వారా రాష్ట్ర ఆదాయం కూడా పెరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఎక్సైజ్ ఇతర శాఖలకు పోటీగా పర్యాటకం ద్వారా ఆదాయం లభించే అవకాశం ఉందన్నారు. ఇందుకు రవాణా శాఖ నుంచి అవసరమైన సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యాటక శాఖ డైరెక్టర్ కె.నిఖిల, ఎండీ రమేష్ నాయుడు, సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం స్టేజీ సమీపంలో హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి పై కిలోమీటర్ల మేర బారులుదీరిన వాహనాలు



హైవేలకు సంక్రాంతి కళ

చౌటుప్పల్: సంక్రాంతి పండుగ నేపథ్యంలో హైదరాబాద్–విజయవాడ 65వ నంబర్ జాతీయ రహదారితో పాటు హైదరాబాద్–వరంగల్ 163 జాతీయ రహదారిపై శనివారం కూడా వాహనాల రద్దీ కొనసాగింది. తెల్లవారుజామునుంచి అర్ధరాత్రి వరకు వాహనాలు బారులుతీరుతూ వెళ్లాయి. యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌ప్లాజా వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా 12 టోల్‌బూత్‌లను తెరిచారు. శనివారం 80వేల పైచిలుకు వాహనాలు రాకపోకలు సాగించినట్లు టోల్‌ప్లాజా అధికారులు తెలిపారు. నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం కొర్లపహాడ్ టోల్‌ప్లాజా వద్ద ఉన్న 12 టోల్ కౌంటర్లకు 8 కౌంటర్లను విజయవాడ వైపు వెళ్లే వాహనాలకు కేటాయించారు. ఈ మార్గంలో శనివారం ఒక్కరోజే దాదాపు 40 వేల వాహనాలు వెళ్లినట్లు జీఎమ్మార్ అధికారులు వెల్లడించారు. యాదాద్రి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు టోల్‌ప్లాజా వద్ద హైదరాబాద్ నుంచి వరంగల్ వైపు వెళ్లే వాహనాలు బారులుతీరాయి. సుమారు 30వేలకు పైగా వాహనాలు ఈ టోల్ గుండా ప్రయాణించాయి.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.
Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.